ఈనాడు కృష్ణా

ఆదివారం 7 జనవరి 2018 | 20 పేజీలు

తిరువూరులో అనుమతి ఉన్న లేఅవుట్



ప్రణాళికాయుత అవినీతి!

- విచ్చలవిడిగా అక్రమ లేఅవుట్లు
- చూసీచూడనట్లు నటిస్తున్న ప్రణాళికా విభాగాలు
- రూ.కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి

వ్యవస్థల్లో ఒక్క విభాగంలో డొల్లతనం ఉన్నా ఆ ప్రభావం ప్రత్యక్షంగా ప్రభుత్వంపై.. పరోక్షంగా ప్రజలపై పడక తప్పదు. ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రణాళికా విభాగాల్లో చోటుచేసుకుంటున్న అవినీతి ఆయా సంస్థలకు దక్కాల్సిన ఆదాయాన్ని ప్రభావితం చేస్తుంది. అయిదారుగురు ఉద్యోగుల కక్కుర్తికి పెడన వంటి చిన్న పురపాలక సంఘానికి దక్కాల్సిన దాదాపు రూ.2 కోట్ల మేరకు ఆదాయానికి గండి పడిందంటే పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. దొరికితే దొంగ.. లేకుంటే దొరే అన్నట్టుగా తయారైన అక్రమ లేఅవుట్ల వ్యవహారం జిల్లాలో శ్రుతిమించుతున్నా పట్టించుకొనే దిక్కు లేకపోవడం చర్చనీయాంశం అవుతోంది.

కలెక్టరేట్, న్యూస్‌టుడే

జిల్లాలో దాదాపు రెండు దశాబ్దాల కాలం నుంచి స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంది. భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో నివాస అవసరాల కోసం కొందరు, లాభసాటి మదుపుగా భావించి మరికొందరు ప్లాట్ల కొనుగోలుపై ఆసక్తి చూపుతూ వస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడతో పాటు జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో కూడా స్థలాలకు డిమాండ్ పెరిగింది. ఫలితంగా దాదాపు అన్ని పట్టణాల్లో స్థిరాస్తి వ్యాపార సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఈ దశ వరకూ ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేకపోయినా అనుమతులు లేకుండా వేస్తున్న లేఅవుట్లే సమస్యాత్మకంగా మారాయి. కొద్ది సంవత్సరాల క్రితం వరకూ విజయవాడలో అనుమతి లేని వెంచర్ల ద్వారా ప్లాట్లు కొనుగోలు చేసిన పలువురు దారుణంగా మోసపోయిన ఉదంతాలు ఉన్నాయి. ఒకే ప్లాటును ఇద్దరు, ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేయడం, ప్లాట్ కొనుగోలు చేశాక దానికి ఎటువంటి అనుమతులు లేవని తెలిసి ఏంచేయాలో పాలుపోక ఆర్థికంగా నష్టపోయిన వారూ ఉన్నారు. ఇది ఒక ఎత్తయితే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందిన లేఅవుట్లు ఇబ్బందికరంగా తయారయ్యాయి. వాస్తవంగా వ్యవసాయ భూమిలో లేఅవుట్ వేయదలచుకుంటే ముందస్తుగా మార్పిడి (కన్వర్షన్) కోసం దరఖాస్తు చేసుకోవాలి. అందుకోసం నిర్ణీత మొత్తంలో ఫీజు చెల్లించాలి. లేఅవుట్ అభివృద్ధికి మరి కొంత శాతం చెల్లించాలి. భవిష్యత్తు అవసరాలు అంటే పార్కు, సామాజిక భవనం, తదితరాల కోసం లేఅవుట్ స్థలంలో రిజర్వ్‌గా 10 శాతం పురపాలక సంఘానికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఇవి కాకుండా (మిగతా 2లో)



పెడనలో లేఅవుట్లపై ఫిర్యాదులు రావటంతో గత కమిషనర్ గోపాలరావును హెచ్చరిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ (దాచిన చిత్రం)

జన్మభూమిలో ప్రథమం

నిర్వహణలో జిల్లాకు మొదటి ర్యాంకు

టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం



కలెక్టరేట్, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి ర్యాంకు లభించినట్టు కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. కలెక్టరేట్ బంగ్లా నుంచి శనివారం అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. జన్మభూమికి సంబంధించిన తొమ్మిది అంశాల్లో జిల్లా నాలుగు (మిగతా 2లో)



యువకెరటాలు

మచిలీపట్నంలో శనివారం యువకెరటాలు కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న శాసనసభ సభాపతి కోడెల శివప్రసాదరావు, మంత్రులు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర. చిత్రంలో మంత్రి దేవినేని ఉమా, ఎంపీ కొనకళ్ల నారాయణ తదితరులు.. 3లో

ఈనాడు క్లాసిఫైడ్స్
12, 13, 14 &16,17 & 19 పేజీలలో

ఆక్రమిత స్థలాల్లో ఇళ్ల పట్టాలు 3లో

తొలి వైద్యం.. ప్రాణాలు పదిలం! మధ్య పేజీల్లో

కొల్లేరుకేదీ పండగ కళ! 20లో

ఆద్యంతం ఉల్లాసభరితం

రెండోరోజు కొనసాగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు

శ్రీకాకుళం క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో రెండో రోజు కింజరాపు ఎర్రన్నాయుడు స్మారక రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు రెండోరోజు శనివారం ఉత్సాహంగా సాగాయి. వివిధ విభాగాల్లో జరిగిన పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులంతా పాల్గొని తమ ప్రతిభని చాటారు. పోటీలలో భాగంగా హైజంప్, లాంగ్ జంప్, డిస్కస్ త్రో, హర్డిల్స్, 5కిలో మీటర్ల నడకతో పాటు వేర్వేరు విభాగాల్లో పరుగుపందెం నిర్వహించారు. 35 నుంచి 90 సంవత్సరాలపైబడిన వారు కూడా పోటీలలో తలపడి సత్తా చాటారు. డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్ కుమార్ నేతృత్వాన ఉదయం ఆరున్నర గంటలకే పోటీలు ప్రారంభమై సాయంత్రం దాకా సాగాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, క్యాంప్ ఫెయిర్ క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం నింపాయి. రెండోరోజు పోటీలను ప్రారంభించిన సందర్భంగా వే ఫౌండేషన్ సీఈఓ గంటా స్వామి మాట్లాడుతూ సిక్కోలులో రాష్ట్ర స్థాయి పోటీలను దివంగత నేత ఎర్రన్న స్ఫూర్తితో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సాయంత్రం హెచ్‌పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ ప్రసాద్ శర్మ పోటీలను వీక్షించి, విజేతలను అభినందించారు. జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ సంఘం, అధ్యక్ష, కార్యనిర్వాహక కార్యదర్శులు చల్లా శ్రీనివాస్, చల్లా జగదీశ్, అథ్లెటిక్స్ సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ ఖాసీంఖాన్, రాష్ట్ర కార్యదర్శి రాం ప్రసాద్, పీడీ నిర్మలా కృష్ణ, ఆర్.సి. రెడ్డి, పీఈటీలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారుడు ఖాసీంఖాన్‌ను సన్మానించారు.

విజేతలు వీరే..(మొదటి మూడు స్థానాల్లో నిలిచినవారు)

800 మీటర్ల పరుగు పందెంలో .. : **35 ఏళ్లు పైబడిన వారి విభాగం:** కేవీ నాగులు (కృష్ణా), కె.శ్యామలరావు (శ్రీకాకుళం), కె.వంశోధర్ (విశాఖ)

45 ఏళ్లు పైబడిన వారి విభాగం: సీహెచ్.అప్పలసూరి (కృష్ణా), కె.జగన్నాథరావు (విజయనగరం), ఆర్‌ఎస్‌వీ ప్రసాద్ (విశాఖ)

55 ఏళ్లు పైబడిన వారి విభాగం: డి.డి.రఘు (పశ్చిమ గోదావరి), ఆర్.ఎస్.ఆర్. కృష్ణయ్య (కృష్ణ), పి.సత్యనారాయణ (కర్నూలు)

80 ఏళ్లు పైబడిన వారి విభాగం: సిహెచ్.రామస్వామి (కృష్ణా), ఎల్.చంద్రశేఖర్ రెడ్డి (నెల్లూరు), టి.రెడ్డయ్య (పశ్చిమ గోదావరి)

జన్మభూమిలో ప్రథమం

(మొదటి పేజీ తరువాయి)

ర్యాంకులు సాధించిందన్నారు. ఆరోగ్యం- ఆనందం, జన్మభూమి - మా ఊరు అంశాల్లో మొదటి ర్యాంకులు, విద్యావికాసంలో రెండో ర్యాంకు, సాధికార మిత్రలో 7వ ర్యాంకు దక్కాయన్నారు. మొత్తమ్మీద అన్ని అంశాల పరంగా మొదటి ర్యాంకులో నిలిచినట్టు తెలిపారు. ర్యాంకుల సాధనలో ప్రతిభ చూపిన జిల్లా వైద్య శాఖాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ, కృత్తివెన్ను మండలం గరిసిపూడి గ్రామ ప్రత్యేక అధికారికి పురస్కారాలు ఇవ్వనున్నట్టు చెప్పారు. జన్మభూమి కార్యక్రమాల్లో అందే అర్జీలను అప్‌లోడ్ చేసే విషయంలో చోటుచేసుకుంటున్న జాప్యంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ 57వేల దరఖాస్తులు అందాయని, రియల్‌టైం గవర్నెన్స్ వెబ్‌సైట్‌లో కేవలం 16 వేలు మాత్రమే అప్‌లోడ్ చేయడాన్ని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారన్నారు. విజయవాడ కార్పొరేషన్‌కు సంబంధించి 7 వేల దరఖాస్తులు అప్‌లోడ్ చేయాల్సి ఉందని చెబుతూ వేగం పెంచాలని స్పష్టం చేశారు. దరఖాస్తులు అప్‌లోడ్ చేసేందుకు మొబైల్ యాప్‌లు బాగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ విషయంపై తాను గంటగంటకూ సమీక్ష నిర్వహిస్తానంటూ హెచ్చరించారు. ఆర్థికేతర అంశాలకు సంబంధించిన 4,200 అర్జీలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. జన్మభూమి యాక్టివిటీ ఏ, బి ప్రొఫార్మాలను గ్రామసభ పూర్తియిన వెంటనే రియల్‌టైం గవర్నెన్స్‌లో అప్‌లోడ్ చేయాలని, అవసరాన్ని బట్టి కంప్యూటర్ నిపుణుల సేవలు వినియోగించుకోవాలన్నారు. సరిగా అప్‌లోడ్ చేయని వారికి షోకాజ్ నోటీసులు ఇస్తామని చెప్పారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ హాజరైన కలెక్టర్ మత్స్య రంగంలో అత్యధిక తలసరి ఆదాయం లభిస్తోందని, జిల్లాలో 360 ఎకరాల్లో చంద్రన్న ఆక్వా రైతు క్షేత్రాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు.

పురుగు మందుల దుకాణాల్లో విజిలెన్స్ సోదాలు

చంద్రగూడెం(మైలవరం), న్యూస్‌టుడే: మండలంలోని చంద్రగూడెంలో గల ఎరువులు, పురుగుల మందుల దుకాణాలపై శనివారం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్న ఎరువులు, పురుగు మందులు, బయో ఉత్పత్తులను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ డీఎస్పీ విజయపాల్, ఏడీఏ శ్రీనివాసరావు తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రగూడెంలోని సాయిలక్ష్మి ట్రేడర్స్, శ్రీలక్ష్మి ట్రేడర్స్ దుకాణాల్లో కొన్ని సంస్థల పురుగు మందులను పీసీలు లేకుండానే విక్రయిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఆ రెండు దుకాణాల్లో కలిపి రూ.1.40 లక్షల విలువైన పురుగు మందులను సీజ్ చేసి, క్రిమినల్ కేసులు పెడుతున్నట్లు వెల్లడించారు. అదే గ్రామంలోని అనంతలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, వెంకటేశ్వర ట్రేడర్స్‌కు ఎరువులు విక్రయించే అనుమతులు లేకపోయినా విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. వారి నుంచి రూ.95 వేల విలువైన ఎరువులను సీజ్ చేశామని పేర్కొన్నారు. ఆయా దుకాణాలపై 6ఎ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు దుకాణాల్లోనూ బయో ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. నలుగురి వద్ద గల రూ.11 లక్షల విలువైన 10 రకాల బయో ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఆయా ఉత్పత్తుల నమూనాలను సేకరించి పరీక్షలకు పంపుతున్నట్లు చెప్పారు. పరీక్షల్లో తేడాలొస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ప్రణాళికాయుత అవినీతి!

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రహదారులు, డ్రెయినేజీ, తదితరాల కోసం నిబంధనల మేరకు స్థలం కేటాయించాలి. ఇవన్నీ చేయాలంటే ప్రాంతాన్ని బట్టి, భూముల ధరకనుగుణంగా ఎకరాకు కనీసం రూ.10 లక్షలకు తగ్గకుండా వెచ్చించాల్సి ఉంటుంది. భూముల మార్కెట్ ధర భారీగా ఉన్న ప్రాంతాల్లో అయితే స్థానిక సంస్థలకు రిజర్వ్‌గా ఇచ్చే స్థలం విలువ, తదితరాలు లెక్కవేసుకుంటే రూ. కోట్లలో ఉండవచ్చు. ఈ ఖర్చులు తగ్గించుకునే క్రమంలో పలువురు స్థిరాస్తి వ్యాపారులు ప్రణాళికా విభాగంలోని వారిని ఆశ్రయిస్తుంటారు. అక్రమాదాయానికి కక్కుర్తి పడే అధికారులు, పట్టణ ప్రణాళికా విభాగ సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చేసి చేతులు దులుపుకొంటున్నారు. ఇలా జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన లేఅవట్లు లెక్కకు మించి ఉన్నా వెలుగుకు నోచుకోవడం లేదు. పెడన పురపాలక సంఘం తరహాలో ఎవరైనా జరిగిన అక్రమాలను గుర్తించి ఫిర్యాదు చేస్తే తప్ప చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. ఒకవేళ అక్రమ లేఅవుట్‌లో స్థలం కొనుగోలు చేసినవారు తాము మోసపోయామని గుర్తించినా.. దాన్ని ఏదో రకంగా వదిలించుకోవచ్చన్న ఆశతో అక్రమాన్ని బహిర్గతం చేయకుండా దాచిపెడుతున్నారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన రియల్ వ్యాపారం ఇటీవల కాలంలో పెద్ద పంచాయతీలకు కూడా విస్తరించింది. చల్లపల్లి, కొడాలి, పామర్రు, కూచిపూడి, పట్టణ శివారు ప్రాంత పంచాయతీల్లో లేఅవుట్లు వెలుస్తున్నాయి. పంచాయతీల్లో కూడా లేఅవుట్ వేయాలంటే నిబంధనలు పాటించాల్సిందే. అక్కడ కూడా నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి అక్రమ అనుమతులు ఇస్తున్న ఆరోపణలున్నాయి.



నిబంధనల మేరకు 14 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలు వసూలు చేస్తూ అనుమతులు ఇస్తున్న లేఅవుట్ ఇది

జిల్లా కేంద్రంలో పరిస్థితి అయోమయం

మచిలీపట్నం పేరుకు జిల్లా కేంద్రం అయినా ఒకప్పుడు స్థిరాస్తి వ్యాపారం ఆనవాళ్లు అంతగా ఉండేవి కావు. పోర్టు ప్రకటన వెలువడ్డాక ఒక్కసారిగా రియల్ వ్యాపారం విజృంభించింది. చిన్నా పెద్దా కలుపుకొని దాదాపు 50కు పైగా ప్రాంతాల్లో లేఅవుట్లు వేశారు. వీటిల్లో అతి కొద్ది మంది పెద్ద వెంచర్లు వేసిన వారు మాత్రం ఏదో రూపంలో అనుమతులు దక్కించుకున్నారు. రెండు, మూడు ఎకరాల్లో వేసిన వెంచర్లకు మాత్రం అనుమతులు లేవు. పోతేపల్లి, నవీన్ మిట్టల్ కాలనీ, రాడార్‌కేంద్రం, కరగ్రహారం, తదితర ప్రాంతాల్లో కొన్ని వెంచర్లలో ప్లాట్‌లను అమ్మేశారు. పట్టణ పరిధిలో వేసిన నాలుగైదు వెంచర్లు మినహా మిగిలినవన్నీ పోర్టు, అనుబంధ పరిశ్రమల కోసం ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాంతాల్లో ఉన్నాయి. దీంతో రియల్టర్లతో పాటు ప్లాట్లు కొనుగోలు చేసిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పోర్టు ప్రతిపాదిత భూములు ఏ ప్రాంతంలోకి వస్తాయన్న విషయం తెలియక ముందే లేఅవుట్లు వేసినా పట్టణ ప్రణాళికా విభాగం మాత్రం కళ్లు మూసుకున్నట్టు వ్యవహరించిందన్న అభియోగాలున్నాయి. ఇటీవల బైపాస్ రోడ్‌లో నూతనంగా వేసిన లేఅవుట్ నిబంధనలకు అనుగుణంగా లేదన్న కారణంతో అనుమతి ఇవ్వలేదు. పెడన పురపాలక సంఘ పరిధిలో నిబంధనలు పాటించని లేఅవుట్లు ఇంకా 30 వరకూ ఉన్నట్టు తెలుస్తోంది. గడచిన కొన్నేళ్లుగా ఏ ఒక్క దానికి అనుమతి ఇవ్వలేదు. గుడివాడ పురపాలక సంఘం పరిధిలో అక్రమ వెంచర్లు దాదాపు 50 పైగా ఉన్నట్టు గుర్తించారు. 2001 నుంచి లేఅవుట్‌లకు అనుమతులు ఇవ్వలేదని ఒకరిద్దరు కౌన్సిలర్లే పేర్కొంటున్నారు. గతంలో ఓ అక్రమ లేఅవుట్‌పై ఫిర్యాదు అందుకున్న కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినా పట్టణ ప్రణాళికా విభాగ అధికారులు కేవలం రోడ్లు తొలగించడం వంటి కంటితుడుపు చర్యలతో సరిపెట్టేశారన్న ఆరోపణలున్నాయి. కాసుల కక్కుర్తితో వ్యవహరిస్తున్న సిబ్బంది కారణంగా ప్రభుత్వాదాయానికి గండిపడటమే కాకుండా అక్రమ లేఅవుట్లతో తలెత్తే భవిష్యత్తు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారులతో పాటు స్థానిక సంస్థల పాలకవర్గాలు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

పదికి రెండింటికే అనుమతులు

తిరువూరు: తిరువూరు పట్టణంలో మొత్తం 10 లేవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మేజర్ పంచాయతీగా ఉన్న తిరువూరును 2011లో నగర పంచాయతీగా వర్గోన్నతి కల్పించారు. అప్పటికే ఉన్న లేఅవుట్లలో పురపాలిక నిబంధనల ప్రకారం దారా పూర్ణయ్య టౌన్ షిప్‌లోని రెండింటికి మాత్రమే అనుమతులు ఉన్నాయి. భవన నిర్మాణాలకు సంబంధించి ఈ రెండు లేఅవుట్లలోని స్థలాలకు మాత్రమే అనుమతులు ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నా వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. సాయిరాఘవ ఎస్టేట్‌లో మేజర్ పంచాయతీగా ఉన్న సమయంలో జరిగిన 25 నుంచి 45 శాతం అభివృద్ధిని ప్రామాణికంగా తీసుకుంటూ 14 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలు వసూలు చేస్తూ అనుమతులు ఇస్తున్నారు. అనుమతి లేని లేఅవుట్లలో భవన నిర్మాణాలకు అనుమతులు నిలిపివేసినట్లు అధికారులు చెబుతున్నా ఇటీవల కాలంలో నిర్మించిన భవనాలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికీ కొన్ని లేఅవుట్లలో అనుమతి లేకుండానే నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తుండగా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. చివరకు ఎన్ఎస్‌పీ, నాలుగో తరగతి, పోలీస్ సొసైటీల లేఅవుట్లలో ప్రారంభంలో అనుమతులు ఇచ్చిన అధికారులు ఇప్పుడు నిలిపివేశారు. తిరువూరు నగర పంచాయతీ పరిధిలో అనధికార లేఅవుట్లలో భవన నిర్మాణాలకు అనుమతులు నిలిపివేశామని కమిషనర్ జి.రఘుకుమార్ తెలిపారు. గతంలో ఇచ్చిన అనుమతులపై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. అనధికార లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేయటం వల్ల భవన నిర్మాణాలకు అవకాశం లేకపోగా, బ్యాంకుల నుంచి రుణాలు పొందటానికి వీలుండదు.

పెడనలో జూనియర్ అసిస్టెంట్ విశ్వరూపం

పెడన, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని ప్రణాళిక విభాగంలో నెలకొన్న అవినీతి తవ్వేకొద్దీ బయటపడుతోంది. ఇందులో సస్పెండైన జూనియర్ అసిస్టెంట్ ఎం.వినోద్‌కుమార్ పాత్ర పూర్తిగా ఉన్నట్లు పురపాలిక వర్గాల సమాచారం. 2009లో సదరు జూనియర్ అసిస్టెంట్ పెడనకు బదిలీపై రాగా 2012 నుంచి పెడనలో లేఅవుట్ల సంస్కృతి ప్రారంభమైంది. స్థిరాస్తి వ్యాపారులు పురపాలికకు అనుమతులకోసం వచ్చినా అక్కడ ఉద్యోగులు ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ క్రమంలో పట్టణ ప్రణాళిక విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసే వినోద్‌కుమార్ ఆ విభాగాన్ని తన ఆధీనంలోకి తీసుకొని అవినీతికి తెరలేపి రియల్టర్లకు అనధికార అనుమతులను జారీచేశారు. ఇదేమిటని కమిషనర్లు లేదా ప్రణాళిక విభాగంలో ఉద్యోగులు అడిగితే ఏసీబీకి పట్టిస్తానని భయభ్రాంతులకు గురిచేశారు. ఈ క్రమంలో రాంబాబు అనే పట్టణ ప్రణాళిక విభాగం అధికారిని అతనికి తెలియకుండా దస్త్రాల్లో నగదు ఉంచి ఏసీబీకి ట్రాప్ చేయించారు. ఇలా వివిధ సర్వే నంబర్లలో స్థిరాస్తి వ్యాపారులు దాదాపు 12 వరకు లేఅవుట్లను అనుమతులు లేకుండా వేసి ప్లాట్లను విక్రయించారు. కొనుగోలు చేసిన యజమానులు ఆ లేవుట్లలో నివాసాలను కూడా నిర్మించారు. పురపాలిక 2012-15 మధ్య దాదాపు రూ.2 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. అనధికారికంగా నిర్మించిన నివాసాలకు పన్నుల రూపంలో ఆదాయం కూడా కోల్పోయింది. ఇలా ఏడాదికి రూ.2.50 కోట్ల ఆదాయానికి చేరుకోవాల్సిన పెడన పురపాలక సంఘం అవినీతి చర్యల కారణంగా ఇప్పటికీ రూ.1.25 కోట్లకు చేరుకోలేదు. సదరు జూనియర్ అసిస్టెంట్ భవనాలకు అనధికారికంగా అనుమతులను జారీ చేశారన్న అభియోగాలు కూడా ఉన్నాయి. గతేడాది ఇక్కడినుంచి ముమ్మిడివరం బదిలీపై వెళ్లిన సదరు ఉద్యోగి దాదాపు ఎనిమిదేళ్ల పాటు అవినీతి పర్వాన్ని సాగించారు. అతని అవినీతి కారణంగానే కొంతమంది యజమానులు నిబంధనలకు విరుద్ధంగా రహదార్లను ఆక్రమించి భవనాలను నిర్మించారన్న అభియోగాలు ఉన్నాయి.

అడ్వాన్సుల రూపంలో దోపిడీ : 2014లో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతాయి. సదరు జూనియర్ అసిస్టెంట్ అడ్వాన్సుల పేరిట రూ.13.50 లక్షలు ఖర్చుచేసినా ఇప్పటివరకు ఈ ఖర్చులకు సంబంధించి లెక్కలు చూపించలేదు. ఆడిట్ అభ్యంతరాలు వచ్చాయి. జూనియర్ అసిస్టెంట్ బదిలీపై వెళ్లటంతో ఇటీవల మున్సిపాలిటీకి బదిలీపై వచ్చిన సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రాజశేఖర్ నోటీసులు జారీచేయించారు. తాను లెక్కలు చెప్పాల్సిన అవసరం లేదని, ఏమైనా అవసరమైతే దస్త్రాలను తన వద్దకు పంపించాలని బదులిచ్చారు. రూ.రెండు వేలలోపు ఖర్చులకు టెండర్లు పిలవాల్సిన అవసరం లేదన్న నిబంధనలను ఆసరాగా తీసుకొని కంప్యూటర్ మరమ్మతులు, స్టేషనరీ, సామగ్రి పేరిట లెక్కలేనన్ని వోచర్లను సృష్టించారు. ఇలా ఏవిధంగా చూసినా రూ.కోట్లు పక్కదారి పట్టాయి. ఫలితంగా మున్సిపాలిటీ ఆర్థికంగా చితికిపోయింది. ఐదు నెలలకు ఒకసారి కూడా పొరుగు సేవల ఉద్యోగులకు వేతనాలను చెల్లించే పరిస్థితి కనిపించడం లేదు.

సెలవుపై వెళ్లిన జేఏవో : మున్సిపాలిటీ ఆర్థిక శాఖను పర్యవేక్షించే జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రాజశేఖర్ నెలక్రితం సెలవుపై వెళ్లారు. గతేడాది సాధారణ బదిలీల్లో గుడివాడ నుంచి ఇక్కడికి వచ్చిన ఆయన ఇక్కడ ఫైళ్ల పరిస్థితి చూసి ఇక్కడ కొనసాగితే ఇరుక్కుపోవాల్సి వస్తుందన్న భయంతో నెలక్రితం దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోయారు. పెడనలో కొనసాగితే ఎప్పటికైనా ఇలాంటి వేట్లు తప్పవని ఆయన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం.

'దళితులపై దాడులు నిరోధించడంలో ప్రభుత్వాలు విఫలం'

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇటీవల కాలంలో దళితులపై దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దళితులపై దాడులు నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లు పేర్కొన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా రుద్రవరంలో దళితులపై అమానుషంగా ప్రవర్తించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠను అడ్డుకోవడం సరికాదన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఛైర్మన్ కారెం శివాజీకి అద్దె ఇల్లు దొరకలేదనే వార్తలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. దళితులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి నాయకులు కె.సుబ్బారావు, బుట్టి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ వేదిక యువకెరటాలు

ప్రారంభోత్సవంలో స్పీకర్ కోడెల, పలువురు మంత్రులు

యువతకు ప్రేరణ కల్పించేలా పలువురి ప్రసంగాలు

కోనేరుసెంటరు, పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: యువతలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉద్దేశించిన యువకెరటాల కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. మచిలీపట్నం హిందూ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాన్ని శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి ఎనలేని సంపదగా ఉన్న యువతకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందంటూ విద్యార్థులపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. యువతను సరైన మార్గంలో నడిపిస్తే దేశంలో అనూహ్య అభివృద్ధి సాధిస్తామన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు విద్యాబోధనతో పాటు విలువలను బోధించాల్సిన బాధ్యత గురువులపై ఉందని కోడెల అన్నారు. కేవలం విద్యపైనే కాకుండా విద్యార్థుల్లో మరుగునపడి ఉన్న నైపుణ్యాలను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. కొన్ని దేశాల్లో పాఠశాల స్థాయి నుంచే అంతర్జాతీయ స్థాయికి ఎదిగే క్రీడాకారులు రూపుదిద్దుకోవడాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జాతీయ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బందరు పోర్టు, అనుబంధ పరిశ్రమలు ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతో దోహదపడనున్నాయన్నారు. మరో ముఖ్యఅతిథి ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని 35 శాతం యువతను సరైన విధంగా నడిపిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని అన్నారు. యువతను సంఘటితపరచడంతో పాటు వారిలో నైపుణ్యాలను వెలికితీసేందుకు దోహదపడే యువకెరటాలు లాంటి కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇటువంటివి ప్రభుత్వపరంగా నిర్వహించేలా ఆలోచన చేస్తామని చెప్పారు. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న మచిలీపట్నాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పోర్టుకు శంకుస్థాపన చేస్తామని, తద్వారా యువతకు మెరుగైన భవిత ఉంటుందని చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ భావిభారత పౌరులైన విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలను వెలికితీసేలా నిర్వహిస్తున్న యువకెరటాల వంటివి స్ఫూర్తిదాయకమన్నారు. యువ సాధికారత కోసం గతంలోనే తెదేపా ప్రభుత్వం బీజాలు వేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ నాలుగేళ్లుగా వివేకానందుని స్ఫూర్తితో యువకెరటాలు నిర్వహిస్తున్న మంత్రి రవీంద్రను అభినందించారు. కలెక్టర్ బి. లక్ష్మీకాంతం యువతను ప్రేరేపించేలా ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభోపన్యాసం చేస్తూ మచిలీపట్నం చారిత్రక ప్రాశస్త్యాన్ని వివరించారు. శాసన మండలి సభ్యుడు బచ్చుల అర్జునుడు, మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు, మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్, శాసనసభ మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్, ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణప్రసాద్, పార్టీ వైస్‌ఛైర్మన్ కాశీవిశ్వనాథం, కొనకళ్ల జగన్నాథరావు, ఇలియాస్ పాషా, తలారి సోమశేఖరరావు, కుంచె దుర్గాప్రసాద్, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. లంకిశెట్టి హరిబాబు, జెమినీ ఆనంద్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించగా సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

ఆక్రమిత స్థలాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ: జడ్పీ అధ్యక్షురాలు



దుందిరాలపాడు జన్మభూమి సభలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ అనూరాధ

దుందిరాలపాడు, తునికిపాడు, రాజవరం(గంపలగూడెం), న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాలకు వచ్చినపుడు సమస్యలు వివరించి పరిష్కరించుకోవడంలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ సూచించారు. సభలను గందరగోళంగా నిర్వహిస్తే అధికారులు వివరించే ప్రభుత్వ పథకాలు అర్థంకాక ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. మండలంలోని దుందిరాలపాడులో సర్పంచి ఎం.సునీత అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. సభలో తాగునీరు అందడంలేదని ప్రజలు మూకుమ్మడిగా ఫిర్యాదులు చేయడంతో పంచాయతీ కార్యదర్శి శివనాగమణిపై అనూరాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతమంది తాగునీటికి అల్లాడుతుంటే ఏం చేస్తున్నారంటూ మందలించారు. గ్రామంలో ప్రయివేటు కుళాయి కనెక్షన్ దారులు పైప్‌లైన్‌కు విద్యుత్తు మోటార్లు ఏర్పాటు చేసిన సిమెంట్ వరలతో నిర్మించిన బావుల్లోకి అక్రమంగా తాగునీరు తరలిస్తున్నారని, అందుకే నీటి సమస్య ఉత్పన్నమైందని కార్యదర్శి వివరణిచ్చారు. మోటార్లు తొలగిస్తుంటే ఘర్షణలకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వేదికపై ఉన్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు స్పందించి, అక్రమంగా మోటార్లుంటే వెంటనే తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు బృందంగా గ్రామంలో పర్యటించి నీటి సమస్య పరిష్కరించాలన్నారు. నాలుగేళ్ల క్రితం రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వకుండా వీఆర్వో ఇబ్బంది పెడుతున్నారని, సొమ్ములు ఆశిస్తున్నారని ఎం.రామారావు అనే రైతు సభలో ఫిర్యాదు చేశారు. దీనిపైనా స్వామిదాసు స్పందిస్తూ వెంటనే రైతు సమస్య పరిష్కరించకపోతే కలెక్టర్‌కు చెప్పి సస్పెండ్ చేయిస్తానని వీఆర్వో వెంకటేశ్వరరావును హెచ్చరించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పంచాయతీల్లోని ఆక్రమిత స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి పట్టాలు ఇస్తామని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. జడ్పీటీసీ సభ్యుడు డి.వెంకటకృష్ణారావు, ఎంపీటీసీ జి.బాబురావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సీహెచ్.రాజేశ్వరరావు, ఎన్నెస్పీ పీసీ అధ్యక్షులు వై.పుల్లయ్యచౌదరి, డీసీ అధ్యక్షులు డి.సీతారామ్‌ప్రసాద్, తెదేపా జిల్లా కార్యదర్శి వై.నాగమల్లేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.ప్రభాకరరావు, తహసీల్దారు షాకీరున్నీసాబేగం, ఎం.రామకృష్ణ, టి.అజయ్‌కుమార్, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు. తునికిపాడులో నిర్వహించిన సభలో సర్పంచి సీహెచ్.కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు కె.రత్నకుమారి, తెదేపా నాయకులు ఎన్.రమేష్‌బాబు, వి.వెంకటేశ్వర్లు, ఎ.అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎస్సీ బీసీ కాలనీలో తాగునీటి సమస్యపై ఫిర్యాదు చేశారు. రాజవరం సభలో సర్పంచి ఎం.జ్ఞానమ్మ, పీఏసీఎస్ అధ్యక్షులు బి.వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

సమగ్ర సమాచారంతో హాజరుకావాలి

చింతలపాడు (తిరువూరు): జన్మభూమి- మాఊరు గ్రామసభలకు అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి, రెవెన్యూ విభాగం సహాయ కార్యదర్శి శారద సూచించారు. మండలంలోని చింతలపాడులో శనివారం జరిగిన గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. శాఖలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్న సమయంలో నాలుగు విడతల జన్మభూమిలో వచ్చిన అర్జీలు, వాటిని పరిష్కరించిన వివరాలను వెల్లడించాలని సూచించగా అధికారులు మౌనం దాల్చటంపై అసహనం వ్యక్తం చేశారు. ఇకపై జరిగే గ్రామసభల్లో గ్రామాల వారీగా వివరాలను వెల్లడించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి మాట్లాడారు. అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, సర్పంచి రాధా, పీఏసీఎస్ అధ్యక్షుడు కారుమంచి సుబ్బారావు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి పాల్గొన్నారు.



చింతలపాడులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న శారద

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. బి. రోహిత, గుర్రంగూడ, హైదరాబాద్; 2. డి. రామదుర్గ, గుంటూరు; 3. పి.ఎన్.వి.లక్ష్మి, రాజమహేంద్రవరం; 4. లక్ష్మి, ఒంగోలు; 5. ఎన్. భూలక్ష్మి, కొండ్రుపాడు, ఖమ్మం; 6. ఎం. లక్ష్మి, అనంతపురం; 7. ఆర్. ప్రవీణ, చిన్నవాల్తేరు, వైజాగ్; 8. వి. సునీత, విజయవాడ; 9. కె. అరుణ, నెల్లూరు; 10. ఎన్.రోజా, చినగంట్యాడ, గాజువాక. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

మీసేవ కేంద్రాల నిర్వహణకు 154 మంది ఎంపిక: జేసీ

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నూతనంగా మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే నిమిత్తం ఇటీవల నిర్వహించిన నైపుణ్య పరీక్షలో అర్హులైన 154 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా సంయుక్త కలెక్టరు విజయకృష్ణన్ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలు తమ వెబ్‌సైట్‌లో ఉంచామని, మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే నిమిత్తం ఎంపికైన అభ్యర్థులు కృష్ణా సమన్వయకర్త, శ్రీవెన్ ఇన్ఫో చరవాణి నంబరు: 8978900232లో సంప్రదించాలని సూచించారు.



టాస్ వేస్తున్న కామినేని ఆస్పత్రి సీఓఓ శ్రీనివాస్

ఉత్కంఠ పోరు!

నారాయణ విద్యా సంస్థల సహకారంతో కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్ -2017 మ్యాచ్‌లు చివరి దశకు చేరుకున్నాయి. క్రీడాకారులు నువ్వా? నేనా? అన్నరీతిలో తలపడుతున్నారు. శనివారం సీనియర్స్ విభాగంలో జరిగిన సెమీస్ మ్యాచ్‌లు రసవత్తరంగా సాగాయి. ఆంధ్రా లయోల, పీబీ సిద్ధార్థ జట్లు విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టాయి. పీబీ సిద్ధార్థ, ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌కి కామినేని హాస్పిటల్స్ సీఓఓ శ్రీనివాస్ టాస్ వేశారు. అనంతరం ఆయన ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, కానూరు

సీనియర్స్ విభాగంలో ఫైనల్స్‌కి చేరిన ఆంధ్రా లయోల, పీబీ సిద్ధార్థ జట్లు

ఉత్సాహభరితంగా స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు

నేడు తుది సమరం

నేడు ఫైనల్స్

ఆదివారం వీఆర్ సిద్ధార్థ మైదానంలో జూనియర్స్, సీనియర్స్ జట్ల నడుమ ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. జూనియర్స్‌లో కేబీఎన్, రాజీవ్‌గాంధీ ట్రిపుల్‌ఐటీ జట్లు, సీనియర్స్ విభాగంలో పీబీ సిద్ధార్థ, లయోల జట్లు తలపడనున్నాయి. ఇందులో విజేతలు కృష్ణా జిల్లా స్ప్రైట్ ఈసీసీ కప్-2017 ఛాంపియన్స్‌గా అవతరిస్తాయి. అనంతరం రీజనల్స్ మ్యాన్‌లకు అర్హత సాధిస్తారు.

సత్తాచాటిన పీబీ సిద్ధార్థ



సురేష్



విజయానందంలో పీబీ సిదార్థ జట్టు

సీనియర్స్ విభాగంలో జరిగిన మొదటి సెమీ ఫైనల్‌లో పీబీ సిద్ధార్థ జట్టు.. ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై 11 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. టాస్ గెలిచి పీబీ సిద్ధార్థ జట్టు మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. ఆ జట్టులో సురేష్ 11 బంతుల్లో ఒక సిక్సర్, రెండు ఫోర్లతో 21, ఉమా 13 బంతుల్లో రెండు ఫోర్లతో 17, అజయ్ 13 బంతుల్లో రెండు ఫోర్లతో 15 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించారు. ధనేకుల బౌలర్లలో రఘు రెండు, వంశీ, అజయ్‌లు చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ధనేకుల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేసి పరాజయం పాలైంది. ఈ జట్టులో మణికంఠ ఒక్కడే కొంతసేపు పోరాడి 14 బంతుల్లో ఒక ఫోర్‌తో 17 పరుగులు చేశాడు. పీబీ బౌలర్లలో ఏసుబాబు, మురళీ, హరినాథ్ ఒక్కో వికెట్ తీశారు. సురేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.

హోరాహోరీ పోరులో ఆంధ్రా లయోల విజయం



షాన్‌వాజ్



గెలుపొందిన ఆంధ్రా లయోల జట్టు

సీనియర్స్ విభాగంలో జరిగిన రెండో సెమీ ఫైనల్స్‌లో ఆంధ్రా లయోల డిగ్రీ కళాశాల జట్టు.. కేబీఎన్ డిగ్రీ కళాశాల జట్టుపై 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ చివరి వరకు నువ్వా? నేనా? అన్నట్టుగా సాగింది. టాస్ గెలిచి లయోల జట్టు మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసింది. ఆ జట్టులో షాన్‌వాజ్ 11 బంతుల్లో ఒక ఫోర్‌తో 13, ఆక్మల్ 9 బంతుల్లో 12 పరుగులు చేశారు. కేబీఎన్ బౌలర్లు సూర్యకుమార్ 3 వికెట్లు తీయగా.. మధుకల్యాణ్, త్రిశేఖర్‌రెడ్డిలు చెరో వికెట్ తీశారు. అనంతరం బరిలో దిగిన కేబీఎన్ జట్టు ధాటిగా బ్యాటింగ్ ప్రారంభించంది. ఆ జట్టులో సూర్యకుమార్ 27 బంతుల్లో 31 పరుగులు(2 ఫోర్లు, 1 సిక్సర్)తో చెలరేగిపోయాడు. మరో బ్యాట్స్‌మెన్ 15 బంతుల్లో 13 పరుగులు చేశాడు. చివరి ఓవర్‌లో 6 బంతులకు 10 పరుగులు చేయాల్సి ఉండగా ఆ జట్టు కేవలం 6 పరుగులు చేసింది. దీంతో కేబీఎన్ నాలుగు పరుగుల తేడాతో పరాజయం పాలైయింది. ఆ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసింది. లయోల బౌలర్లు షాన్‌వాజ్ 2 వికెట్లు, స్వర్ణ 1 వికెట్ తీశారు. షాన్‌వాజ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.

ఎన్‌సీసీ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్



క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న విద్యాసాగర్, ఉద్యోగులు

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌సీసీ అధికారుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని ఎన్జీఓ హోమ్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో 2018 క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా ఎన్‌సీసీ అధికారులకు గౌరవవేతనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని త్వరలోనే వేతనాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. రానున్న రోజుల్లో ఎన్‌సీసీ విభాగాలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎన్‌సీసీ కార్యాలయాల్లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు నూతన నియామకాలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌సీసీ అధికారుల బదిలీల విషయంలో విశేష కృషి చేసి విజయం సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.కొండలరావు, ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రనాథ్, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనగేష్, బి.శ్రీనివాసరావు,. ఎస్.కె.మన్‌హర్, సహాయ కార్యదర్శి పి.సురేష్‌నాయక్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విదేశాలకు తపాలా పార్శిల్ సేవలు



బ్యానర్ విడుదల చేస్తున్న సంతోష్‌నేతా

కాళేశ్వరరావు మార్కెట్, న్యూస్‌టుడే: తపాలా శాఖ సేవలు విస్తృత పరిచేందుకు, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు విదేశాలకు పార్శిల్ సేవలు ప్రారంభించినట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ విజయవాడ డివిజన్ కె. సంతోష్‌నేతా తెలిపారు. శనివారం విజయవాడ పాతబస్తీలోని తపాలా ప్రధాన కార్యాలయంలో ఆయన ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్/ పార్శిల్ సర్వీస్ (ఐటీపీఎస్) పోస్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా గత ఏడాది అక్టోబర్ 9న కేంద్ర మంత్రి మనోజ్ సిన్హా ఐటీపీఎస్ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సేవలు ఆస్ట్రేలియా, కంబోడియా, హాంకాంగ్, ఇండోనేషియా జపాన్, మలేషియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, సౌత్ కొరియా, థాయిలాండ్, వియత్నాం దేశాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 100 గ్రాముల నుంచి 2 కేజీల వరకు పార్శిళ్లు పంపవచ్చని తెలిపారు. మొబైల్ ట్రాకింగ్ ద్వారా పార్శిల్ వివరాలు తెలుసుకోవచ్చన్నారు. సేవా లోపం జరిగితే నష్ట పరిహారం అందించే అవకాశం ఉందన్నారు. ఛార్జీల వివరాలు... ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకు 100 గ్రాములకు రూ.330, ఆపైన ప్రతి 100 గ్రాములకు రూ.45 చొప్పున వసూలు చేస్తారు. మిగతా 10 దేశాలకు 100 గ్రాములకు రూ.310, ఆపైన 100 గ్రాములకు రూ.25 చొప్పున రుసుం చెల్లించాలని తెలిపారు. ఎక్కువ మొత్తంలో పార్శిళ్లు పంపించాలంటే రాయితీ సౌకర్యం కూడా ఉందని, అటువంటి వారు చంద్రమౌళీపురంలోని ఇంటర్నేషనల్ బుకింగ్ కౌంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని 11 పోస్టాఫీస్‌ల్లో, 5 వాణిజ్య కేంద్రాల్లో ప్రచార బ్యానర్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ పోస్ట్‌మాస్టర్ కె. కనకరత్నారావు, డిప్యూటీ పోస్ట్‌మాస్టర్ చంద్రశేఖర్, బి. శ్రీనివాసరావు, జి. రాఘవయ్య పాల్గొన్నారు.

అంతర్ వర్సిటీ జూడో పోటీలకు కృష్ణా వర్సిటీ జట్టు



అంతర్ వర్సిటీ జూడో పోటీలకు ఎంపికైన జుడోకాలతో వర్సిటీ జట్టు ఎంపిక కమిటీ ఛైర్మన్ డాక్టర్ నారాయణరావు, తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల జూడో పోటీల్లో పాల్గొనే జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు శనివారం వెల్లడించారు. జట్టు సభ్యులు శనివారం నగరం నుంచి పయనమయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన జట్టు సభ్యులను, కోచ్ కమ్ మేనేజర్ ఎస్.రవీంద్రను వర్సిటీ జట్టు ఎంపిక కమిటీ ఛైర్మన్, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణరావు, వ్యాయామవిద్య అధ్యాపకులు డాక్టర్ ఎం.సాంబశివరావు, డి.హేమచంద్రరావు, పలు కళాశాలల వ్యాయామ విద్యా సంచాలకులు అభినందించారు.

జట్టు సభ్యులు: సీహెచ్‌జగదీష్ దేవ్‌కుమార్, ఒ.వంశీ సాగర్ (సాయి కృష్ణ డిగ్రీ కళాశాల, అడవినెక్కలం), టి.మధుసూదనరావు (ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజయవాడ).

పుస్తకం.. విజ్ఞాన సర్వస్వం!



పుస్తకం.. తలదించి ననుచూడు తలెత్తుకునేలా చేస్తా...
ఇంకా 5 రోజులు

విజయవాడలో సందడిగా పుస్తక ప్రదర్శన ● ఆరు రోజులు ముగిసిన మహోత్సవం

ఈనాడు, అమరావతి

విజయవాడ పుస్తక మహోత్సవం శనివారంతో ఆరో రోజు ముగిసింది. నిత్యం మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 9 వరకూ పుస్తక మహోత్సవం కొనసాగుతోంది. పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని అబ్దుల్ కలాం ప్రతిభా వేదికపై సాయంత్రం 6 గంటల నుంచి 6.30వరకూ పుస్తకావిష్కరణలు, తర్వాత రాత్రి 8.30 వరకూ పలు సామాజిక అంశాలపై సదస్సులు జరుగుతున్నాయి. సి.వి.సాహిత్య వేదికపై మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 8.30 వరకూ పలు సాహిత్య కార్యక్రమాలు జరుగుతున్నాయి. నిత్యం సాయంత్రం వేళ పుస్తకప్రియులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ ఏడాది వీబీఎఫ్ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పిల్లల పుస్తక ప్రపంచం ఆకట్టుకుంటోంది. కథలు, కవితలు, బొమ్మల పుస్తకాలను పిల్లలు వచ్చి చదువుకునేలా వందల సంఖ్యలో అందుబాటులో ఉంచారు. ఈనెల 1 నుంచి 11 వరకూ జరుగుతున్న పుస్తక మహోత్సవంలో ఇప్పటికే ఆరు రోజులు పూర్తయ్యాయి. నేటితో కలిపి మరో ఐదు రోజులే మిగిలి ఉన్నాయి.



పుస్తకమహోత్సవంలో నేడు

- స్వరాజ్యమైదానంలో జరుగుతున్న 29వ విజయవాడ పుస్తకమహోత్సవంలో
- మధ్యాహ్నం గం.3ల నుంచి 'నవల - విమర్శ' అంశంపై ప్రసంగ సదస్సు
- సాయంత్రం గం.6లకు దేవీప్రసాద్ ఛటోపాధ్యాయ శతజయంతి సభ.
- రాత్రి గం.7లకు ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురణల ఆవిష్కరణ
- రాత్రి గం.8లకు కేంద్రీయ హిందీ సమితి సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రచురణల ఆవిష్కరణ
- అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అంశంపై ప్రముఖుల ప్రసంగాలు

పుస్తకం వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది

\- చాగంటి కోటేశ్వరరావు


ప్రవచనాల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న హైకోర్టు జడ్జి విజయలక్ష్మి, చాగంటి కోటేశ్వరరావు, మండలి బుద్ధప్రసాద్, విజయకుమార్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పుస్తకం మనిషికి ఉత్తమ సంస్కారాన్ని అందించి, అతడి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందని, అందుకే పుస్తకాన్ని ప్రతి మనిషి తమ జీవితంలో భాగం చేసుకోవాలని విఖ్యాత ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తకమహోత్సవ ప్రాంగణంలోని సి.వి.సాహిత్యవేదికపై శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమెస్కో పబ్లిషర్స్ ప్రచురించిన పలు పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది. చాగంటి కోటేశ్వరరావు రుక్మిణీ కల్యాణం, పంచనదుల ప్రాశస్త్యం, మహేశ్వరవైభవం, శ్రీ అరుణాచల వైభవం, శ్రీ రామాయణం - ధర్మం, శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం అంశాలపై చేసిన ప్రవచనాలను ఎమెస్కో సంస్థ పుస్తకాలుగా ప్రచురించింది. వీటిని శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం, చాగంటి ప్రవచనం చేస్తూ విద్య మనిషికి కొత్త రూపాన్ని ఇస్తుందన్నారు. బాగా చదువుకున్న వ్యక్తికి అప్రయత్నంగా నమస్కారం చేస్తామని, ఇది కేవలం పుస్తక పఠనం ద్వారా అందిన గౌరవం మాత్రమేనన్నారు. భౌతిక అందం నాశనమైపోతుంది గానీ, విద్యా ద్వారా వచ్చిన అలౌకిక ఆనందం శాశ్వతంగా ఉంటుందన్నారు. పుస్తక పఠనంతో మంచి ఆలోచనలు కలిగి, తద్వారా మంచి ప్రవర్తనకు మార్గం ఏర్పడుతుందన్నారు. పుస్తక పఠనం వల్ల ఉద్వేగాలు అదుపులో ఉంటాయన్నారు. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చాగంటి ప్రవచనాల ద్వారా వేల సంఖ్యలో ప్రజలు తమ వ్యక్తిత్వాలను తీర్చిదిద్దుకున్నారని కొనియాడారు. ఎన్నో కుటుంబాలు చాగంటిని గురువుగా, దైవంగా భావిస్తాయన్నారు. హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ చాగంటి ప్రవచనాలు సమాజంలో ధార్మిక ఉద్యమం తీసుకువచ్చాయన్నారు. ఎమెస్కో అధినేత దూపాటి విజయ్‌కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం


విరిగి కారుపై పడిన విద్యుత్తు స్తంభం

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక రాజుపేటలో అతివేగంతో వస్తున్న కారు అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఖమ్మం వైపు నుంచి వస్తున్న కారు టైరు పంక్చర్ కావటంతో అదుపు తప్పి పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. స్తంభం పూర్తిగా విరిగిపోయి కారు మధ్యలో పడటంతో తీగలు నేలవాలాయి. అప్రమత్తమైన స్థానికులు కారులో ఉన్నవారిని జాగ్రత్తగా బయటకు తీసి, అటువైపు ఎవరూ రాకుండా హెచ్చరికలు చేశారు. కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యుత్తు సరఫరా ఉండటంతో సమాచారం అందుకున్న డిస్కం అధికారులు సరఫరా నిలిపివేశారు. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్తు సరఫరాకు అవరోధంగా మారింది. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి మధ్యాహ్నం ఒంటి గంటకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు.

శ్రమకు తగిన వేతనం ఇవ్వండి

పెనుగొలనులో మహిళల ధర్నా


మద్యం పరిశ్రమ వద్ద ధర్నా చేస్తున్న మహిళలు

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: శ్రమ తగిన వేతనం ఇవ్వాలని కోరుతూ మండలంలోని పెనుగొలను పరిధిలోని ఓ మద్యం తయారీ పరిశ్రమ వద్ద మహిళలు శనివారం మండుటెండలో ధర్నా చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆందోళన సాగింది. ఆరు నెలల క్రితం ఇక్కడ పరిశ్రమ ప్రారంభించినపుడు తమకు రోజుకు రూ.275 వేతనం ఇస్తామని నియమించారని, రూ.190 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. అధికారులు జోక్యం చేసుకుని చట్టప్రకారం రోజుకు రూ.350 వేతనం ఇప్పించాలని కోరారు. అప్పట్లో చింతలనర్వ పరిసర గ్రామాలకు చెందిన వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి పరిశ్రమ ప్రారంభించారని, ఇపుడు తాము వేతనాలు పెంచాలని కోరితే వేరే ప్రాంతాల నుంచి కూలీల నుంచి తీసుకొస్తామని బెదిరిస్తున్నారంటూ సదరు మహిళా కార్మికులు ఆగ్రహించారు. మరుగుదొడ్లకు వెళ్లకుండా నిర్వాహకులు నీరు నిలిపివేశారని ఆవేదన చెందారు. సోమవారం నుంచి ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. మహాలక్ష్మి, కుమారి, అరుణ తదితరుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా మద్దతుగా సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎ.వెంకటేశ్వరరావు, జె.వెంకటేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో ఒక్కింటికి రూపాయల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 86 రిటైల్ ధర - 108, చికెన్ విత్ స్కిన్ - 157, చికెన్ స్కిన్‌లెస్ - 178
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 88, 95, 105 చికెన్ విత్ స్కిన్- 170, చికెన్ స్కిన్‌లెస్- 180

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.96 పై॥ నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్- ప్రాజెక్ట్ **రేవతి-** మళ్లీరావా **మినీరేవతి-** జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్ **శ్రీవినాయక్-** 2 కంట్రీస్ **సిరి కృష్ణ-** ఒక్క క్షణం **సిరివెంకట్-** ఎమ్‌సీఏ **వెంకటేశ్వర-** జ్యామంజి **రాంశాంతి-** జవాన్ **రామరాజు-** హలో **బృందావన్-** సప్తగిరి ఎల్‌ఎల్‌బి

నేడు మజ్దూర్ మోర్చా జిల్లా సమావేశం

భాస్కరపురం,న్యూస్‌టుడే: భాజపా మజ్దూర్‌మోర్చా జిల్లా సమావేశాన్ని ఆదివారం పట్టణంలోని భాజపా కార్యాలయంలో నిర్వహించనున్నారు. మజ్దూర్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లిపూడి రాజశేఖర్ అధ్యక్షతన కార్యక్రమం ఉంటుందని నాయకులు శేషసాయి, అనిల్ తదితరులు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రంలో అగ్రగామిగా జిల్లా

జన్మభూమి సభలో మంత్రి యనమల

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివిధ రంగాల్లో జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోందని ఆర్థిక మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మచిలీపట్నం 19వ వార్డులో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలిచేలా కృషి చేస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతంతో పాటు అధికార యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మచిలీపట్నం ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా మచిలీపట్నం పట్టణాభివృద్ధి సంస్థ(ముడ)ను ఏర్పాటు చేశామన్నారు. జన్మభూమి కార్యక్రమానికి మహిళలు ఎక్కువ శాతం హాజరు కావడాన్ని ప్రస్తావిస్తూ రాజకీయాల్లో మహిళలకు తొలిసారి రిజర్వేషన్లను కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, తొలిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసినది చంద్రబాబే అన్న విషయాలను గుర్తుచేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేస్తున్నామని, త్వరలో రైతు, డ్వాక్రా రుణమాఫీలకు సంబంధించి రూ.4వేల కోట్లను విడుదల చేయనున్నట్టు తెలిపారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జన్మభూమి సందర్భంగా పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మంజూరు చేస్తున్నారన్నారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం కోసం ఎక్కువ మంది ఎదురు చూస్తున్నారని, గృహ నిర్మాణాల విషయంలో గ్రామీణ ప్రాంతాల వారితో పోలిస్తే పట్టణ ప్రాంతవాసులు తగురీతిన సద్వినియోగం చేసుకోకపోవడం సరికాదన్నారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో రూ.1,560 కోట్లతో మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి చక్కని వేదిక అన్నారు. పోర్టు ద్వారానే అభివృద్ధి సాధ్యమని... భూములిస్తేనే పోర్టు సాకారం అవుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు ఎన్ని కోట్లు ఖర్చు చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, స్థానిక కౌన్సిలర్ కొంద్రు బేబిసరోజిని, కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ విజయకృష్ణన్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు చెక్కులను పంపిణీ చేసిన మంత్రులు... ఐసీడీఎస్ సీడీపీవో జయలక్ష్మి ఆధ్వర్యాన నిర్వహించిన గర్భిణుల సీమంతం కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు.



మాట్లాడుతున్న మంత్రి యనమల, వేదికపై మంత్రులు దేవినేని, కొల్లు, తదితరులు



కార్యక్రమానికి హాజరైన ప్రజలు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

గొడుగుపేట,న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరులో భాగంగా శనివారం పట్టణంలోని మున్సిపల్ పార్కులో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎం.సాయిదుర్గ బృందంచే దేవరపెట్టి-ఇంద్రజాల ప్రదర్శన, డా.చిత్తా రవిబాలకృష్ణచే శివధనుర్భంగం, సీతాకల్యాణం, కూచిపూడి నృత్యం సభికులను ఆకట్టుకుంటుంది.



రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారుల ప్రదర్శన

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎస్.ఎన్.గొల్లపాలెం(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను పరిష్కరించి వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే తెదేపా ప్రధాన ధ్యేయమని ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. జన్మభూమి-మాఊరులో భాగంగా శనివారం సీతారామపురం, ఎస్.ఎన్.గొల్లపాలెం, సుల్తానగరం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. సీతారామపురంలో జరిగిన సభలో ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఊరూవాడా అభివృద్ధి చేయడమే తెలుగుదేశం పార్టీ అంతిమ లక్ష్యమన్నారు. జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణప్రసాద్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసి పెదపట్నం, మంగినపూడి, చిన్నాపురం, తాళ్లపాలెం, గుండుపాలెం తదితర గ్రామాలను అభివృద్ధి చేసి, మౌలిక వసతుల కొరతను అధిగమించామని పేర్కొన్నారు. ఎస్.ఎన్.గొల్లపాలెంలో నిర్వహించిన సభలో ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించగా వాటికి పరిష్కార మార్గాన్ని చూపించారు. ఆయా గ్రామాల సర్పంచులు బెజవాడ లక్ష్మి, మట్టా మోహన్ నాంచారయ్య, మట్టా వెంకటదాసు, ఎంపీటీసీ సభ్యుడు కొల్లూరి సురేష్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, నోడల్ అధికారి, ఎంపీడీవో సూర్యనారాయణ, ఏఆర్ఐ అనూరాధ పాల్గొన్నారు.



సీతారామపురంలో విద్యార్థికి రేషన్‌కార్డును అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు తదితరులు

శాకాహారం మానవ మనుగడకు సోపానం



పాఠశాలలో ఏర్పాటు చేసిన కూరగాయల అలంకరణ

మాచవరం,(భాస్కరపురం), న్యూస్‌టుడే: శాకాహారం మానవ మనుగడకు సోపానం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని మాచవరంలో గల భవిష్య పాఠశాలలో శనివారం వెజిటబుల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పౌష్టికాహారం కూరగాయలలో ఎక్కువగా లభిస్తుందని తెలిపారు. కరస్పాండెంట్ మిరియాల రమేష్ మాట్లాడుతూ కూరగాయలలో అనేక రకాల పోషక విలువలు ఉంటాయని, వాటిని నిత్యం ఆహారంలో ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కూరగాయలను వివిధ రకాలుగా అలంకరించుకుని వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. గాయత్రి, స్వాతి ఉపాధ్యాయులు కార్వింగ్ ఏవిధంగా చేయాలో విద్యార్థులకు నేర్పారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ రాజేశ్వరి ప్రధానోపాధ్యాయని శైలజ తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న రవాణా శాఖ ఉన్నతాధికారులు

రేవతిసెంటరు(భాస్కరపురం) న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ ప్రాంతాలలో శనివారం విజయవాడకు చెందిన రవాణా శాఖ ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. అదే సమయంలో రేవతి సెంటరులో ఓ పాఠశాల బస్సు ఎక్కువ మంది విద్యార్థులతో ప్రయాణించడాన్ని అధికారులు గుర్తించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంవీఐ ఎం.హరినాథ్‌రెడ్డి, ఎస్.జగదీష్‌బాబు, సిబ్బంది వహీదుల్లా తదితరులు పాల్గొన్నారు.

'మత్స్యకారులపై అనుచిత వ్యాఖ్యలు గర్హనీయం'

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మత్స్యకారులపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమని పలువురు మత్స్యకార సంఘాల నాయకులు మండిపడ్డారు. శనివారం టౌన్‌హాలులో మత్స్యకార నాయకులు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ మోకా భాస్కరరావు మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం దీక్ష చేస్తున్న విశాఖ జిల్లాలోని మత్స్యకారులు ముఖ్యమంత్రితో తమ ఇబ్బందులు చెప్పుకొనేందుకు వెళ్లగా ఆయన పరుష పదజాలంతో వారిని దూషించడం తగదన్నారు. 80 శాతం గంగపుత్రుల ఓట్లతో గెలుపొందిన మంత్రి కొల్లు రవీంద్ర మత్స్యకారుల తరపున పోరాటం చేసి గౌరవం దక్కించుకోవాలన్నారు. మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గంగపుత్రులను ఎస్సీల్లో చేరుస్తానని హామీ ఇచ్చిన సీఎం ఆ వాగ్దానాన్ని నిలుపుకోకపోగా మత్స్యకారుల గ్రామాల్లో రహదారులు నిర్మించేది లేదంటూ భయభ్రాంతులకు గురిచేయడం సహేతుకం కాదన్నారు. సర్పంచి నడకుదిటి వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఒడుగు వెంకటేశ్వరరావు, ప్రసాద్, నాగులు, తమ్ము ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి పథకాలు

గొడుగుపేట,న్యూస్‌టుడే: బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం ఆయన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణుల్లో పేదరికాన్ని గుర్తించి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదని అన్నారు. సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి రామకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధికి సీఎం ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య), గొర్రెపాటి గోపీచంద్, మోపర్తి సుబ్రహ్మణ్యం, పీవీ ఫణికుమార్, అంబటిపూడి నాగలక్ష్మి పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర తదితరులు

గ్రామీణ వైద్యుల సంఘ కాలమానిని ఆవిష్కరణ

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘ కాలమానినిని శనివారం మంత్రి రవీంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ వైద్యులకోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. సంఘ నాయకులు ఆంజనేయులు, నందగోపాల్, సీహెచ్ ప్రసాద్, బండి అర్జునరావు, ఎమ్మెస్సార్ మూర్తి, బాషా, వెంకటేశ్వరరావు, సత్తార్, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం

రైతుబజారు కూరగాయల ధరలు (నిన్నటివి)

కిలో రూ.ల్లో... వంగ 12, బెండ 22, దొండ 22, టమాట 10, సొర 10, 08, దోస 18, బంగాళదుంప 13, పచ్చిమిర్చి 20, బీర 28, బీట్‌రూట్ 20, బీన్స్ 34, అలసందలు 24, చిలకడదుంప 22, క్యాబేజీ 13, అరటికాయ 5, 6, మునగ 10, 08, చామ 32, కాకర 22, కంద 26, కీరదోస 14, క్యాప్సికం 44, ఉల్లిపాయలు 41, క్యారెట్ 40, కొత్తిమీర 07, 04, గోరుచిక్కుడు 20.

చట్ట పరిధిలోనే జీవించాలి

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజీవ్



వరలక్ష్మి కళాశాల సదస్సులో మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజీవ్



భోగిరెడ్డిపల్లి సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి కృష్ణవేణి

గొడుగుపేట, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడే జీవనం సాగించాల్సి ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీఆర్ రాజీవ్ అన్నారు. పట్టణంలోని వరలక్ష్మి పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించారు. విద్యార్థి దశనుంచే ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకుంటే జీవితంలో ఎదురయ్యే సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. విద్యార్థులు కొన్ని సమయాల్లో మానసిక ఒత్తిడికి గురై సహనాన్ని కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. జీవితంలో కష్టాలు, సుఖాలు వస్తుంటాయి... పోతుంటాయని వాటిపట్ల అవగాహనతో మెలగాలని ఉద్బోధించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులతో చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. మార్కులు తక్కువగా వచ్చాయని, ఎవరో ఏదో అన్నారని జీవితాలను అర్ధంతరంగా ముగించుకోకూడదని చెప్పారు. న్యాయవాది చీలి ముసలయ్య మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత న్యాయ సహాయం

భోగిరెడ్డిపల్లిలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బి.కృష్ణవేణి ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్థులకు చట్టాల గురించి తెలియజేశారు. పేదలకు, మానసిక, శారీరక వికలాంగులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నందున వినియోగించుకోవాలని కోరారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రవేశపెట్టిన ఏడు పథకాల్లో భాగంగా సంస్థ ప్రజలకు ఉచిత న్యాయసేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. భూముల క్రయ, విక్రయాల సమయంలో ఆ ఆస్తులకు సంబంధించిన వారందరినీ సంప్రదించాలన్నారు. న్యాయవాది చీలి ముసలయ్య మాట్లాడుతూ ప్రామిసరీనోట్ల చట్టం గురించి వివరించారు. సర్పంచి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నేతలు

భాస్కరపురం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కృష్ణా జిల్లా(తూర్పు) బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. కొన్నేళ్ల క్రితం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని, దానిలోని నిధులను చంద్రన్న బీమాకు వినియోగిస్తున్నారని, ఇప్పటి వరకు తరలించిన నిధులను తిరిగి బోర్డులో జమచేయాలని డిమాండ్ చేశారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జన్మభూమిలో కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్‌కు అందజేశారు. గోపాలరావు, రమణారావు, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

పల్లెతాళ్లపాలెం (భాస్కరపురం) న్యూస్‌టుడే: బందరు మండల పరిధిలోని పల్లెతాళ్లపాలెంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వంకోల్పోయిన బాధితులకు పట్టణానికి చెందిన చలమలశెట్టి ఛారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. అగ్నిప్రమాదంలో నిరాశ్రయుడైన చక్కా కుటుంబరావు కుటుంబానికి ట్రస్ట్ సభ్యులు దుస్తులు,వంటసామగ్రి, నిత్యవసరాలు వితరణగా అందించారు. సర్పంచి వాలిశెట్టి రవిశంకర్,వార్డు సభ్యుడు చక్కా వెంకటకృష్ణారావు, ట్రస్ట్ సభ్యులు మోగంటిసుబ్బయ్య, పట్టాభిరామారావు, మేనేజరు చలమలశెట్టి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

అరిశేపల్లిలో అయ్యప్పకు పూజలు



పూజల్లో పాల్గొన్న దీక్షాపరులు

అరిశేపల్లి (గొడుగుపేట), న్యూస్‌టుడే: స్థానిక గాయత్రీదేవి గుడివద్ద శనివారం అయ్యప్ప దీక్షాపరుల ఇరుముడుల కార్యక్రమం సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామంతోపాటు దీక్షాపరుల బంధువులు, కుటుంబ సభ్యులతోపాటు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సుల్తానగరం సర్పంచి మట్టా వెంకటదాసు, అరిశేపల్లి ఉపసర్పంచి పులి బసవయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు కోటపోలు శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శొంఠి నాగరాజు, కాగిత విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధనకు భక్తుల నుంచి మంచి స్పందన లభించింది. గ్రామంతోపాటు ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళలది కీలక పాత్ర



ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న జయప్రద తదితరులు

గొడుగుపేట, న్యూస్‌టుడే: ఇంటితోపాటు సమాజంలో మహిళలది కీలకపాత్ర అని శ్రీవాణి మాసపత్రిక ఎడిటర్ కె.జయప్రద అన్నారు. పట్టణంలోని పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో ఇస్తున్న బ్యూటీపార్లర్ శిక్షణ ముగింపు సందర్భంగా శనివారం మహిళలకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. రచయిత్రి సీహెచ్ ప్రమీల ప్రసంగించారు. సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు తదితరులు ప్రసంగించారు.

‘భక్త సంఘం సేవలు ప్రశంసనీయం’

గొడుగుపేట, న్యూస్‌టుడే: వెంకటేశ్వర భక్త సంఘం సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన స్తోత్ర పఠన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుట్టాయిపేట వెంకటేశ్వర కల్యాణ మండపంలో శనివారం బహుమతులు పంపిణీ చేశారు. కొమరగిరి చంద్రశేఖర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కె.లక్ష్మీనరసింహాచార్యులు, కొల్లూరి రామ్మోహనరావు, వేమూరి పూర్ణచంద్రరావు, ఆంజనేయకుమార్, ముక్తేవి రామకృష్ణ, సోమయ్య తదితరులు ప్రసంగించారు. ఆయా ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పెక్కుసంఖ్యలో పాల్గొన్నారు.

కేక పుట్టించారు..



దేశం మనదే తేజం మనదే అంటూ విద్యార్థుల ప్రదర్శన

పోర్టురోడ్డు, భాస్కరపురం న్యూస్‌టుడే: విజ్ఞాన వినోదాల మేళవింపుతో నిర్వహిస్తున్న యువకెరటాలులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బృంద నృత్య ప్రదర్శనలు కేక పుట్టించాయి. ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన లాలాగూడా లంబడి పిల్లా అనే జానపద నృత్యం ఉర్రూతలూగించింది. బందరుకోట మున్సిపల్ విద్యార్థులు డోలుబాజే పాటకు నర్తించి అలరించారు. ప్రభుత్వ లేడియాంప్టిల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమిళ పాటకు చేసిన నృత్యం అలరించింది. పురపాలక సంఘ ఉన్నత పాఠశాల, దేశాయిపేట విద్యార్థులు భజరే నందగోపాల హరే పాటకు నృత్యం చేశారు. శిశువిద్యా మందిరం పాఠశాల చిన్నారులు గౌరమ్మ నీ మొగుడు ఎవరమ్మా అంటూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. నిర్మల, సెయింట్ ఫ్రాన్సిస్, జవహర్, చైతన్య తదితర పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సినీ గీతాలు అలరించాయి.

ఆకట్టుకున్న కవాతు.. కార్యక్రమంలో భాగంగా బ్రిగేడ్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన కవాతు విస్మయపరచింది. ఎంతో క్రమశిక్షణతో విద్యార్థులు కవాతు చేస్తుండగా ముఖ్య అతిథులంతా వారిని అనుసరించారు. ముందుగా కాలేఖాన్‌పేట పాఠశాల విద్యార్థులు కవాతు నిర్వహించగా తక్కిన పాఠశాలలన్నీ వారిని అనుసరించాయి. వీరంతా కలిసి స్పీకర్ కోడెల శివప్రసాదరావుకు గౌరవ వందనం సమర్పించారు. స్పీకర్ కోడెల, పలువురు మంత్రులు శాంతి కపోతాలను ఎగురవేశారు. పలు కళాశాలలు ఏర్పాటుచేసిన స్టాల్స్, ఐ లవ్ మచిలీపట్నం అని ఏర్పాటుచేసిన ఆకృతి ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

కాలమానిని ఆవిష్కరణ

గొడుగుపేట: యువకెరటాల పేరిట జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తలారి సోమశేఖర్, తెదేపా నాయకులు అక్కు మహంతిరాజా, బాలాజీ, ఆర్.వేణులు రూపొందించిన కాలమానిని మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్రలు ఆవిష్కరించారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివరావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

మొబైల్ సందేశం..
ప్రారంభోత్సవం

కృష్ణా జిల్లాలో తిరువూరు.. తెలంగాణలో హైదరాబాద్..

ఈ రెండింటికీ ఎక్కడా సంబంధం లేదు. దూరం వందల కిలోమీటర్లు.. అయినా భాగ్యనగరం నుంచి ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ తన మొబైల్ నుంచి సంక్షిప్త సందేశం పంపడం ద్వారా తిరువూరులో నూతనంగా నిర్మించిన కోర్టు హాలును ప్రారంభించారు.. ఇది రాష్ట్ర న్యాయవ్యవస్థ కొత్త పంథాలో నడిచేందుకు శ్రీకారం చుట్టింది. ఈ విధానం దిల్లీలో తొలుత ప్రారంభం కాగా రెండోదిగా, దక్షిణ భారత దేశంలో మొదటిదిగా తిరువూరు రికార్డు సృష్టించింది. దీని విజయవంతం వెనుక ఉన్నది తిరువూరు శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానమే. అందుకే సాక్షాత్తూ న్యాయమూర్తి అభినందనలు అందుకుని మురిసిపోతున్నారు.

తిరువూరు, న్యూస్‌టుడే

తిరువూరులోని న్యాయస్థానాల విస్తరణలో భాగంగా ఒకటవ తరగతి అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు హాలు నిర్మించారు. తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రమణియన్ ఇటీవల డిజిటల్ పద్ధతిలో హైదరాబాద్ హైకోర్టు నుంచే దీన్ని ప్రారంభించారు. ఊహించిన దానికంటే కార్యక్రమం విజయవంతం కావటంతో జిల్లా న్యాయమూర్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది జయప్రదంగా ముగియటం వెనుక రెండు నెలల కసరత్తు ఉంది. దిల్లీ అనంతరం దక్షిణ భారతదేశంలో మొదట తమిళనాడు రాష్ట్రంలోని ఒక కోర్టు హాలును ప్రారంభించాలని భావించగా కార్యరూపం దాల్చలేదు. జిల్లాలోని జగ్గయ్యపేట కోర్టు హాలును ప్రారంభించటానికి చేసిన సన్నాహాలు ఫలప్రదం కాకపోవటంతో చివరకు తిరువూరు బార్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. కోర్టు హాలును డిజిటల్ విధానంలో ప్రారంభోత్సవం చేయించటానికి వాహినీ కళాశాల యాజమాన్యాన్ని సంప్రదించగా సుముఖత వ్యక్తం చేశారు. దీంతో ఎక్కడో మారుమూలన ఉన్న తిరువూరు డిజిటల్ విధానంలో ఉమ్మడి రాష్ట్రాల్లోనే తొలి ప్రారంభోత్సవం ఘనతను సొంతం చేసుకుంది.



సంక్షిప్త సమాచారం పంపితే చాలు : హైదరాబాద్ నుంచి హైకోర్టు న్యాయమూర్తి తిరువూరు రావాలంటే దూరాభారం కావటం, ఒక రోజంతా వెచ్చించాల్సి ఉంది. పైగా పనిదినాల్లో ముఖ్యమైన కేసులు హైకోర్టులో విచారించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో షెడ్యూల్ ఖరారు కావాలంటే కొంత జాప్యం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పలు కార్యక్రమాలను వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభిస్తుండగా, వీటి ద్వారా ప్రారంభ ఉపన్యాసం చేయటానికి మాత్రమే అవకాశం ఉంది. ముఖ్యఅతిథి చేతుల మీదుగానే ప్రారంభోత్సవం చేయించాలని భావించిన జిల్లా న్యాయమూర్తుల ఆకాంక్షను శ్రీవాహినీ కళాశాల విద్యార్థులు తీర్చారు. చరవాణి సాయంతో పనిచేసే ఈ వ్యవస్థను సంక్షిప్త సందేశం పంపితే తెరుచుకునేలా అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పరికరాన్ని రూపొందించి వినియోగించారు. కార్యక్రమానికి ముందు రెండు రోజుల పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు, అదనపు న్యాయమూర్తి టి.వేణుగోపాలరావుల పర్యవేక్షణలో తీవ్ర కసరత్తు చేశారు. సంతృప్తికరంగా ఉండటంతో హైదరాబాద్ హైకోర్టు నుంచే కోర్టు హాలు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ప్రయోగం ఫలప్రదం కావటంతో జగ్గయ్యపేట కోర్టు హాలును ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నారు.

భవిష్యత్తంతా డిజిటలీకరణే : కక్షిదారులకు సత్వర న్యాయం అందించటం కోసం ఇప్పటికే కోర్టుల డిజిటలీకరణ జరుగుతోంది. అదే సందర్భంలో సాక్షులను వీడియో కాన్ఫరెన్సుల ద్వారా విచారిస్తున్నారు. సమయం వృథా కావటం, ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా ప్రారంభోత్సవాలు మారాయి. వీటన్నింటిని అధిగమించటానికి అవకాశం ఉండటంతో భవిష్యత్తులో అంతా డిజిటలీకరణ విధానంలో ప్రారంభోత్సవాలు జరగటానికి తిరువూరు నుంచే బీజం పడింది.


విద్యార్థులు రూపొందించిన కోర్టు హాలు తెర

విద్యార్థులే పరికరాన్ని రూపొందించారు



సహజంగా మోటారును ఆన్ చేయాలంటే దగ్గరకు వెళ్లి స్విచ్ నొక్కాలి. లేకపోతే రిమోట్ లాంటి పరికరాన్ని వినియోగించాలి. కళాశాల విద్యార్థులు రూపొందించిన ఈ వ్యవస్థలో ప్రపంచంలో ఎక్కడి నుంచి అయినా సంక్షిప్త సందేశంతో తెర తెరుచుకునేలా ప్రారంభోత్సవం చేయటానికి వీలుగా పరికరం రూపొందించారు. సంక్షిప్త సందేశం స్వీకరించటానికి వీలుగా ఈ పరికరంలో ఒక సిమ్‌ను ఏర్పాటు చేశారు. ఫలితంగా ముఖ్యఅతిథి ఎక్కడున్నా చరవాణి నుంచి సందేశం పంపితే చాలు దారం నెమ్మదిగా తెరను రెండు వైపులా ఒకే సమయంలో వెనక్కి తీసుకెళ్తుంది. ఇది మొత్తం ఎంత సమయంలో జరగాలి, ఎలాంటి దారం వినియోగించాలనే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నాం. **- ఎన్.హరికృష్ణ, ప్రొఫెసర్, శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల**

మధురానుభూతిని మిగిల్చింది



డిజిటల్ విధానంలో జరిగిన కోర్టు హాలు ప్రారంభోత్సవం విజయవంతం కావటం మధురానుభూతిని మిగిల్చింది. రెండు నెలలు అధ్యాపకుల పర్యవేక్షణలో చేసిన కసరత్తు ఫలప్రదమైంది. జగ్గయ్యపేట కోర్టు హాలు ప్రారంభోత్సవానికి డిజిటల్ వ్యవస్థను రూపకల్పన చేయమని సంప్రదించారు. తొలి కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. దక్షిణ భారత దేశంలోనే మొదటి డిజిటల్ వ్యవస్థకు రూపకల్పన చేసే అవకాశం కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నాం. **- భార్గవి, స్వీటి, విద్యార్థినులు**

ఇదే స్ఫూర్తితో కొంగొత్త ఆవిష్కరణలు



ప్రతిభను చాటుకునేందుకు అవకాశాలు అరుదుగా వస్తాయి. అలాంటివి అందిపుచ్చుకుంటేనే మనలోని నైపుణ్యం ఏమిటో తెలుస్తుంది. చక్కటి అవకాశాన్ని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మాకు ఇచ్చారు. రెండు నెలలుగా కసరత్తు చేశాం. కోర్టు హాలు తెర ప్రారంభోత్సవానికి వినియోగించిన పరికరం తయారు చేస్తున్న సమయంలో కొత్త ఆలోచనలకు బీజం పడింది. ఇదే స్ఫూర్తితో కొంగొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతున్నాం. **- హరికృష్ణ, అశోక్, విద్యార్థులు**

ముదినేపల్లికి చెందిన నారాయణరావు ఉద్యోగ రీత్యా ఉదయం నుంచి ఒత్తిడితో పనిచేసి ఇంటికి వచ్చి పడుకున్నాడు. హఠాత్తుగా గుండెల్లో నొప్పి అనిపించి బాధపడుతున్నాడు. భార్య సరోజకు ఏం చేయాలో తోచలేదు. ఇంతలో పక్కింటిలో ఉన్న నర్సింగ్ విద్యార్థిని నిర్మల వచ్చి గుండెనొప్పికి ప్రథమ చికిత్స అందించింది. వెంటనే ఎటువంటి ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అక్కడ సకాలంలో వైద్యం అందించటంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.

గుడివాడకు చెందిన రమేశ్ ద్విచక్ర వాహనంపై వెళుతూ అదుపుతప్పి జారి రహదారిపై పడ్డాడు. గాయాలై తీవ్ర రక్తస్రావమైంది సుమారు గంట పాటు ఆసుపత్రికి తీసుకువెళ్లేవరకు రక్తస్రావమవుతూనే ఉంది. సకాలంలో రక్తస్రావానికి ప్రథమచికిత్స అందకపోవడంతో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.



తొలి వైద్యం..
ప్రాణాలు పదిలం!

ముదినేపల్లి, న్యూస్‌టుడే


రహదారి ప్రమాదం జరిగినప్పుడు అందించేదే ప్రథమ చికిత్స కాదు. ఆపదలో ఉన్నవారికి సకాలంలో తక్షణమే ప్రథమ చికిత్స అందకపోతే ప్రాణాలు పోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. నిమిషాల వ్యవధిలో అందించే తొలి చికిత్స వారిని ప్రాణాపాయంనుంచి రక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు. రహదారి ప్రమాదాలు జరిగినప్పుడే కాకుండా గుండె నొప్పి వచ్చినా, కుక్క కరిచినా, పాము, విషపురుగులు కాటు వేసినా, ఆస్మా, ఫిట్స్ వంటి వ్యాధులు ఉన్నవారికి ప్రథమ చికిత్స ఎంతో మేలు చేస్తుంది. జిల్లాలో రాష్ట్ర రాజధాని ఏర్పడటంతో వివిధ జిల్లాల నుంచి నిత్యం ఇక్కడకు వాహనాల రాకపోకలు పెరిగాయి. రహదారి ప్రమాదాల సంఖ్య కూడా పెరుగుతోంది. గుండె జబ్బులు, ఆస్మా వంటి వ్యాధులకు గురై ప్రాణాపాయానికి గురవుతున్నవారు వందల సంఖ్యలో ఉంటున్నారు. జిల్లాలో ఈ ప్రథమచికిత్స అందక సగటున నెలకు 700 మంది వరకు మరణిస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. వీరందరికి సకాలంలో ప్రాథమిక చికిత్స అందాలంటే ప్రతి ఒక్కరికీ దీనిపై అవగాహన అవసరం. విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద కార్యకర్తలు, సామాజిక వేత్తలు, ఆటోడ్రైవర్లు, కార్మికులకు ప్రాథమిక చికిత్సపై అవగాహన ఉండాల్సిందే.

ఆయాసం ఉన్నవారికి..




ఆయాసం, ఆస్మా రోగులు, అకస్మాత్తుగా శ్వాస ఇబ్బందులకు గురైన వారిని పడుకోపెట్టరాదు. వారిని కూర్చోబెట్టి సమీపంలోని ఆసుపత్రికి తరలించాలి. శ్వాస తీసుకోవడంతో రోగి ఇబ్బందులు పడుతున్నాడా లేదనేది గమనించుకోవాలి. తానంతట తాను గాలి పీల్చుకోలేని సమయంలో కృత్రిమంగా శ్వాస అందించే ప్రక్రియ నిర్వహించాలి. ఏదైనా తినేటప్పుడు గొంతులో అడ్డుపడితే గాలి పీల్చడం ఇబ్బంది అవుతుంది. ఇటువంటి వారికి ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉంది. ఇలాంటప్పుడు ప్రథమ చికిత్స అందించాలి. ఆ వ్యక్తి వెనకాల నిల్చొని అతన్ని ముందుకు వంచాలి. ఒక చేత్తో, నాభిపై మెల్లగా పిడికిలితో ఒత్తాలి. పైకి ఎత్తుతూ అతని ఉదరభాగంలో వేగంగా ధృడంగా నొక్కాలి. ఈ విధంగా 5 నుంచి 6సార్లు చేయాలి. అప్పటికి ఫలితం లేకపోతే కృత్రిమంగా శ్వాస అందిస్తూ అంబులెన్స్ ద్వారా తక్షణ వైద్యసాయానికి ఆసుపత్రికి పంపాలి.

పాము కాటేస్తే..



పాము, విషపురుగులు కాటేస్తే వెంటనే కాటుకు గురైన వ్యక్తిని కింద పడుకోపెట్టాలి. కాటు ఉన్న భాగాన్ని పరిశీలించాలి. పంటికొనలతో గాయమైన రెండు సమాంతరంగా కాట్లు కనిపిస్తే అది విషపూరిత సర్పం కాదు. అయినా చికిత్స అవసరం. గాయం స్పష్టంగా ఉండి కాటుకుపైన నల్లరక్తం ఉంటే విషపూరితంగా భావించాలి. విషపూరిత రక్తం గుండె వైపునకు వెళ్లకుండా పైభాగంలో గుడ్డతో గట్టిగా కట్టుకట్టాలి. తర్వాత గాయం ఉన్న చోట పదునైన బ్లేడుతో ప్లస్, ఇంటూ మార్కులో ఒక సెంటీమీటరు భాగం కోయాలి. అప్పుడు ఆ ప్రాంతాన్ని సబ్బుతో, గోరువెచ్చని నీటితో శుభ్రపరచాలి. అనంతరం వస్త్రంలో ఐస్ ముక్కలు వేసి గాయంపై ఉంచాలి. ఇలా చేయడం వల్ల విషప్రభావం, నొప్పి తగ్గుతుంది. అనంతరం వైద్యుని వద్దకు తీసుకువెళ్లాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ నడిపించడం, పరుగెత్తించడం వంటివి చేయకూడదు.

గుండె నొప్పికి..



ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతిచెందుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. అందునా నిత్యజీవనంలో ఒత్తిడి అధికమవడంతో పెద్దవయసు వారే కాకుండా చిన్నవయసులోనూ గుండె పోటు బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. హఠాత్తుగా గుండెపోటుతో అచేతనంగా కుప్పకూలిన సందర్భాల్లో కార్డియో పల్మోనరీ రీససిటేషన్ (సీపీఆర్) ప్రక్రియ ద్వారా వారిని మామూలు స్థితికి తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. శరీరం చిరుచెమటలు పట్టడం, ఛాతిపై నొప్పి రావడం, ఎడమ చెయ్యి లాగినట్టు ఉండటం, గొంతు వద్ద నొక్కినట్లు ఉండటం వంటి లక్షణాలుంటే అవి గుండెపోటుకు చిహ్నాలుగా భావించాలి. ముందుగా బాధితుడిని గాలి తగిలే ప్రదేశంలో పడుకోబెట్టాలి. ఛాతి భాగంలో ఒత్తిడి కలిగిస్తూ రక్తప్రసరణ సజావుగా జరిగేలా చూడాలి. దీనివల్ల మెదడు, గుండెకు ప్రాణవాయువైన ఆక్సిజన్‌తో కూడిన రక్తం సరఫరా జరిగి ప్రాణాపాయం నుంచి గట్టెక్కే అవకాశముంది. ఛాతి మధ్యభాగంలో వేగంగా, బలంగా ఒత్తాలి. ఎడుమవైపు ఒక చెయ్యిపెట్టి రెండో చేత్తో దానిమీద బలంగా ఒత్తాలి. ఈ విధంగా సుమారు 30 సార్లు నొక్కుతూ ఉండాలి. బాధితుడు స్పృహ కోల్పోకుండా వారిని మేల్కొలపాలి. నిమిషానికి 100 సార్లు రెండంగుళాల మేరకు ఒత్తుతూ మధ్యలో 30 సార్లు పూర్తయిన తర్వాత నిమిషం సమయం ఆగి మళ్లీ ఒత్తాలి. ఈ సమయంలో బాధితుడు గాలి పీల్చుకుంటున్నాడో, లేదో గమనించాలి. తలను వెనక్కి వాల్చి గెడ్డాన్ని పైకెత్తి పెట్టడం వల్ల ముక్కు ద్వారా గాలి అందే మార్గం తెరుచుకుని శ్వాస పీల్చుకోవడం సులభమవుతుంది.

కుక్క కరిస్తే..



ఇటీవల కాలంలో కుక్కల నియంత్రణ పంచాయతీలకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో వాటి బారినపడే వారి సంఖ్య పెరుగుతోంది. కుక్క కరిస్తే వెంటనే గాయంపై సబ్బుతో కడగాలి. అనంతరం గాయంపై కుళాయి నీటిని ధారగా గాయంపై 10 నుంచి 15 నిమిషాలు పాటు వదలాలి. దీనివల్ల ర్యాబిస్ వ్యాధికారిక క్రిములు బయటకు వెళ్లిపోవడానికి అవకాశం ఉంటుంది. గాయంపై హైడ్రోజన్ పెరాక్సైడ్‌తో కడిగి శుభ్రమైన వస్త్రంతో కట్టుకట్టాలి. ధనుర్వాతం రాకుండా వెంటనే వైద్యుని సూచన మేరకు టీటీ ఇంజక్షను చేయించుకోవాలి. రోజు క్రమం తప్పకుండా గాయాన్ని కడిగి శుభ్రమైన వస్త్రంతో కట్టుకట్టాలి. కరిచిన కుక్కను 10 రోజుల పాటు గమనించాలి. పిచ్చికుక్క అయితే నోటి నుంచి చొంగ కారుస్తూ పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తూ అటూఇటూ పారిపోతుంది. అటువంటి లక్షణాలతో ఉన్న కుక్క అయితే క్రమం తప్పకుండా ర్యాబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి.

ప్రమాదాల్లో రక్తస్రావమైతే..



ప్రమాదసమయంలో శరీరంపై తీవ్ర గాయమై రక్తస్రావం అవుతుంటే శుభ్రమైన వస్త్రాన్ని నొక్కిపెట్టి ఆ తర్వాత మరొక వస్త్రంతో గట్టిగా కట్టుకట్టాలి. అదే రక్తస్రావం లేని గాయమైతే ధారగా వస్తున్న పంపునీటి కింద పెట్టాలి. అలా చేయటం వల్ల గాయానికి అంటుకున్న ఇసుక, మట్టి, గాజు వ్యర్థాలు తొలగి శుభ్రపడుతుంది. ఆ తర్వాత కట్టుకట్టాలి. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించాలి. గాయంపై స్పిరిట్ వంటివి పోయరాదు. దీనివల్ల మంట ఎక్కువై బాధితుడు విపరీతంగా కదిలిపోయి గాయం మరింత పెద్దదవుతుంది. వైద్యులు పరీక్షించే వరకూ గాయంపై ఎటువంటి పూతలు పూయకూడదు.

ప్రతి ఇంటిలో ఉండాల్సిన ప్రథమ చికిత్స పెట్టె

అవగాహనతోనే తప్పుతుంది ముప్పు

అగ్ని ప్రమాదాల్లో కాలితే..




అగ్ని ప్రమాదాలు, విద్యుదాఘాతాలు జరిగినా, వాహనాల సైలెన్సర్లు కాలి గాయాలైనా వారికి సకాలంలో ప్రథమ చికిత్స అందించాలి. కాలిన గాయంపై నీటిని పోయాలి. దీనివల్ల బొబ్బ ఏర్పడినా త్వరితగతిన మానేందుకు అవకాశం ఉంటుంది. ఎక్కువ శాతం కాలితే శరీరానికి ఎటువంటి రాపిడి లేకుండా తెల్లని వస్త్రంపై పడుకోబెట్టి మంచి నీరు ఇవ్వకుండా ఆసుపత్రికి తరలించాలి.

ఎముకలు విరిగినప్పుడు..



రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు ఎముకలు విరిగితే ఆ నొప్పిని తట్టుకోలేక విలవిల్లాడిపోతుంటారు. ఆ సమయంలో ఆసుపత్రికి తరలించే లక్ష్యంతో స్థానికులు వారిని ఇష్టానుసారం కదిలిస్తూ ఉంటారు. దీనివల్ల వారికి ఉపకారం కంటే అపకారమే ఎక్కువగా ఉంటుంది. ప్రమాద సమయంలో చెయ్యి లేదా కాలు విరిగిన సమయంలో ఆ భాగం శరీరంతో వేరుగా కదులుతూ ఉంటే అలా కదలకుండా చిన్న కండువాతో కదిలే భాగంపై అణిచి కట్టుకట్టాలి. శరీరంలో ఏమైనా గుచ్చుకున్నా, ఇరుక్కుపోయినా వాటిని బయటకు లాగే ప్రయత్నం చేయకూడదు. ఎముక విరిగి బయటకు వచ్చినా దానిని సరిచేసే యత్నం చేయకూడదు. శరీరంలో ఇరుక్కుపోయిన వస్తువు, బయటకు చొచ్చుకుని వచ్చినా ఎముక చుట్టూ గుడ్డ చుట్టి, తేలిగ్గా కట్టుకట్టి కదలకుండా ఆసుపత్రికి తీసుకువెళ్లాలి.

ప్రథమ చికిత్స పెట్టె..



ప్రతి ఇంటిలోనూ రక్షణ కవచం వంటి ప్రథమ చికిత్స పెట్టెను అందుబాటులో ఉంచుకోవాలి. విధి నిర్వహణలో, పిల్లలు ఆటలు ఆడేటప్పుడు గాయాలైతే తక్షణం ప్రథమచికిత్స చేయాలి. ప్రాథమిక చికిత్స పెట్టెలో కొన్ని రకాల స్టెరిలైజు పరికరాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలి. కాళ్లలో ముళ్లు, గాజు ముక్కలు గుచ్చుకున్నప్పుడు తీయడానికి ప్లక్కర్ అవసరం. దీంతో పాటు సేఫ్టీ పిన్నులు, థర్మామీటరు, కత్తెర, టేపు, డిస్టిల్డ్ వాటర్, దూది తదితర వాటిని ప్రథమచికిత్స పెట్టెలో ఉంచుకోవాలి. బాక్సులో ఉన్న ఔషధాలు, పరికరాలు గడువు తేదీలను తరచూ పరిశీలిస్తూ కాలం చెల్లిన వాటిని తొలగించాలి.

ప్రాణాలు కాపాడవచ్చు



ప్రమాద సమయాల్లో ప్రథమ చికిత్స అత్యంత అవసరం. సకాలంలో ప్రథమ చికిత్స లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రహదారి ప్రమాదం జరిగినా, ప్రయాణంలో గుండెపోటు వచ్చినా సరైన సమయంలో ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు.

- ఆర్.నరేశ్, వైద్యాధికారి, ముదినేపల్లి


తిరుపతమ్మ ఆలయానికి విద్యుద్దీపాలంకరణ


విడిది మండపంలో పూజలందుకుంటున్న విగ్రహాలు

పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేటతో పాటు నాలుగు గ్రామాల్లో భారీ జాతర

రేపట్నుంచి ప్రారంభం కానున్న ఉత్సవం

రమణీయం... రంగుల ఉత్సవం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

తిరుపతమ్మ అమ్మవారి రంగుల ఉత్సవానికి రంగం సిద్ధమైంది. రెండేళ్లకోసారి అత్యంత వైభవంగా నిర్వహించే ఉత్సవం గ్రామ దేవతల సంప్రదాయానికి మచ్చుతునకలా నిలుస్తోంది. ఈనెల ఎనిమిదో తేదీ (సోమవారం) నుంచి రంగుల ఉత్సవం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం.

మొత్తం 11 విగ్రహాలు : తిరుపతమ్మ అమ్మవారి రంగుల ఉత్సవం వచ్చిందంటే పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట పరిసర గ్రామాల ప్రజలకు పెద్ద పండగ. తిరుపతమ్మ, గోపయ్య స్వామి వార్లతో పాటు ఆలయంలో అమ్మవారికి పరివారంగా ఉన్న సహ దేవతలు ఉన్న ఊరు అంకమ్మ, వినుకొండ అంకమ్మ, చంద్రమ్మ, మల్లయ్య, పెద్దమ్మ అమ్మవారు, మద్దిరావమ్మ, గుర్రం విగ్రహాలతో పాటు తిరుపతమ్మ, గోపయ్య ఉత్సవ మూర్తులు మొత్తంగా 11 విగ్రహాలు జగ్గయ్యపేట తరలి వెళ్తాయి. జగ్గయ్యపేటలో 20 రోజుల పాటు విగ్రహాలకు రంగుల కార్యక్రమం జరగనుంది. అమ్మవారి పరివారంలో శక్తి స్వరూపిణి అంకమ్మ తల్లికి భక్తులు మొక్కులు చెల్లిస్తారు.

వెళ్లేటప్పుడు ఎడ్లబళ్లు.. వచ్చేటప్పుడు పల్లకీలు

పెనుగంచిప్రోలులోని రంగుల విడిది మండపం నుంచి విగ్రహాలను లాటరీలో ఎంపిక చేసిన రైతుల ఎడ్లబళ్లపై జగ్గయ్యపేట తీసుకెళ్తారు. బళ్లను విద్యుద్దీపాలతో అత్యంత శోభాయమానంగా అలంకరిస్తారు. ఒక్కో బండికి రైతులు సొంతంగా రూ.లక్ష వరకు వెచ్చిస్తారు. రాత్రి 10 గంటలకు విగ్రహాలను బళ్లపై ఉంచి భక్తజన సమూహం నడుమ వేడుకగా ముందుకు కదులుతాయి. మక్కపేట, చిల్లకల్లు గ్రామాల మీదుగా తెల్లవారేసరికి జగ్గయ్యపేటలోని రంగుబజార్‌కు చేరుకుంటాయి. తిరుగు ప్రయాణంలో విగ్రహాలను అందంగా తయారు చేసిన పల్లకీల్లో పెనుగంచిప్రోలు తీసుకొస్తారు. 8 పల్లకీలపై 11 విగ్రహాలను ఉంచి పెనుగంచిప్రోలు తీసుకొస్తారు. పెనుగంచిప్రోలుకు చెందిన ఐదు, అనిగండ్లపాడు, సుబ్బాయిగూడెం, ముండ్లపాడు గ్రామాలకు చెందిన మూడు పల్లకీల్లో విగ్రహాలను ఉంచుతారు. పల్లకీలను రజకులు భుజాలపై మోసుకుంటూ చిల్లకల్లు, భీమవరం, లింగగూడెం మీదుగా పెనుగంచిప్రోలులోని రంగుల విడిది మండపంలో దించుతారు. అక్కడ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవస్థానానికి చెందిన రథంపై ఉంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తారు.

ఉత్సవంలో ముఖ్యమైన ఘట్టాలు

8న: పెనుగంచిప్రోలులోని అమ్మవారి ఆలయం నుంచి విగ్రహాలు బయలుదేరుతాయి.
30న: జగ్గయ్యపేట నుంచి తిరుగు ప్రయాణం
31న: పెనుగంచిప్రోలు చేరనున్న విగ్రహాలు
ఫిబ్రవరి 1న: తిరుపతమ్మ, గోపయ్య స్వాముల కల్యాణం

భక్తుల సహకారంతోనే విజయవంతం



అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో భక్తులే కీలకం. సుమారు నెల రోజుల పాటు సాగే జాతరలో దేవస్థానం యంత్రాంగంతో పాటు, అన్ని శాఖల అధికారులు భాగస్వాములుగా ఉంటారు. గతంలో కంటే మరింత వైభవంగా ఉత్సవాన్ని నిర్వర్తించేందుకు దేవస్థానం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

- కర్ల వెంకటనారాయణ, ఆలయ ఛైర్మన్

పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం



అమ్మవారి రంగుల ఉత్సవం 31వ తేదీ వరకు జరుగుతుంది. వచ్చే నెల ఒకటో తేదీన నిర్వహించనున్న అమ్మవారి కల్యాణోత్సవంతో పెద్ద తిరునాళ్లు మొదలవుతాయి. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం. రూ. 40 లక్షల అంచనాలతో పనులు చేపట్టాం. భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం.

- ఎం.రఘునాథ్, ఆలయ ప్రధాన అధికారి


బాజే బాజే డోల్ బాజే పాటకు విద్యార్థినుల నృత్యం



ఉవ్వెత్తున యువకెరటాలు


ఆకట్టుకున్న బ్రిగేడ్ విద్యార్థుల కవాతు

యువతలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏటా నిర్వహిస్తున్న యువకెరటాల కార్యక్రమం శనివారం బందరు హిందూ కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది. వివిధ అంశాల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

-న్యూస్‌టుడే, కోనేరు సెంటరు

EENADU CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

కృష్ణా

ఆదివారం 7 జనవరి 2018


AGRIBUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, టైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

శ్రీనివాసా ఫ్లోర్‌మిల్: మినుములు, కందులు, శనగలు పొట్టు తీసి ఆడబడును. NTR సర్కిల్, పటమట, VJA. ✆ 93939 31929, 73064 41554.

AUTOMOTIVE

2015 మోడల్, 12 సీట్లు గల మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న ఐచర్ ఏసి బస్సు అమ్మకమునకు కలదు. సం॥: 93462 27282, 95733 38995.



VEHICLES FOR SALE

Capital Cars- Used Cars: Fortuner-14, Innova-13,14, S.Cross-15, Verna-13, 14, Etios-12,15, Rapid-14, Vento-11, 12, Brio-12, Micra-15, Eeco-13, Santro-8, 14, Wagonr-8, Lawra-8, Fabia-11, Alto-9,10, Honda City -7,13, Cruze-10, Fluence-11, Centiny Hospital Back Side, Layola Gardens, VJA ✆ 98663 34595, 93499 95999.

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradesh. Ct: 9912395648

TATA Indigo ECS 2011 & 2012 Model for Sale. ✆ 95531 16789, 93989 89197.

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

Swift VDI 2013 Dec Regd. Blazing Red Fully Loaded Show Room Maintained No Brokers Plz. Ph: 70320 50999, 98481 04861.

2012 Verna, White 65000 KM ★ 2010 Fortuner Silver are for Sale. Contact: ✆ 99632 05555.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabribanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000



ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండిషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.



చంటి కార్స్ - మా వద్ద అన్నిరకముల కార్లు అమ్మబడును & కొనబడును. బ్యాంక్/ప్రైవేట్ ఫైనాన్స్ సౌకర్యం కలదు. మెట్రో దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ. ✆ 98664 47090, 98665 57090.

2013 Renault Scala, 2015 Renault Fluence మంచి రన్నింగ్ కండీషన్‌తో అమ్మకమునకు కలవు సం॥: ✆ 94924 46969.


VEHICLES WANTED

TEN TYRES Rockbody 2014-17 Tippers-6 Leases కావలెను. 6 Units 2016-17 Model 5 Tippers Earth works కావలెను. 200 మెషిన్ కావలెను. ✆ 96427 71999.

లాంగ్ చాసిస్ (32 అడుగుల బాడీ) గల 10 టైర్ల లారీలు కావలెను. ✆ 99669 37369, 93921 21613.

DRIVING SCHOOLS

అమ్ములు స్మార్ట్ డ్రైవింగ్ స్కూల్. 2 +4 వీలర్ నేర్పించబడును. Swift Dezire A/C కార్లలో మీ ఇంటివద్దనే డ్రైవింగ్ నేర్పించబడును. ✆ 93939 37780, 98853 65786.



BUSINESS SERVICES

ఇబ్రహీంపట్నం హోటల్ పలగానిలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో పార్కింగ్ సెంటర్, 1st ఫ్లోర్‌లో ఫ్యామిలీ రెస్టారెంట్ విత్ ఫర్నిచర్‌తో లీజుకు ఇవ్వబడును. 8000 S.Ft ✆ 98481 14848.

WANTED DEALERS / AGENTS

WANTED DISTRIBUTORS
Alphabets
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS WITH AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969



Garuda Mart India is Looking District wise Districtbutors for LED TVS and e-Cycles Cont: 9108046836 www.garudamartindia.com

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

BUSINESS OFFER

షేర్ మార్కెట్: నాలెడ్జ్ షేర్స్ ఫ్యూచర్స్ ఆప్షన్స్ కరెన్సీ కమొడిటీస్ 10 రోజులలో ట్రైనింగ్ ఇవ్వబడును. Fundamental & Technical Analysis Material ఇవ్వబడును. ఫీజు: 1500/- Opportunity for New Franchisees. సం॥ శ్రీమన్నారాయణ కన్సల్టెన్సీ ✆ 9440190971.

గొప్ప బిజినెస్ ఆఫర్: వాయ్ బాబు వాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & డీలర్స్ కొరకు సం॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Free Distribution & Dealership Opportunity to Setup Showroom for High Speed Electric 2 & 3Wheeler Vehicles with Caiman Auto Ltd. Avail. 50% Credit on Stock Limited Offer, ✆ 7799992221, 9515171816

Are You a B.Com/ M.Com/ MBA Graduate, Want to Earn 50,000+ PM by starting an Accounts Institute in your Area. ✆ 7095888895.

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

Bosch కంపెనీ కొరకు కృష్ణాజిల్లా ఏరియాల వారీగా ఫ్రాంఛైజీస్ కొరకు సంప్రదించగలరు. ✆ 94405 36040, 92914 48899.

శ్రీ అన్నయ్ క్యాండిల్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్స్ కప్పుల తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సర డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. పిక్చర్ జీతం+ మేకింగ్ చార్జెస్ ఇవ్వబడును. సం॥: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

రూ. 6000/- లతో టూర్ బుక్ చేసుకొని ఫార్చ్యూ/పుల్ ట్రిప్ 2 బుకింగ్స్ చేయడం ద్వారా ఆదాయాన్ని బహుమతులను పొందిన మరియు ఉచిత విమాన టికెట్లను పొందండి. 7731022365/9290121453.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీని సప్లై చేయబడును. సం॥: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువుల తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇనిస్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంఛైజీ లైసెన్స్ సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.

కాంట్రాక్టర్లకు శుభవార్త తార్ అమ్మబడును. BULK మరియు Drums శ్రీసిద్ధివినాయక రూరల్‌గోడౌన్ వేజెండ్ల తెనాలి గుంటూరు రోడ్. ✆ 98484 98629, 99516 03997.

ప్రాంఛైజీ అవకాశం. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, లోన్లు వంటి సేవలు అందించే కన్సల్టెన్సీ సంస్థకి జిల్లా వ్యాప్తంగా ఫ్రాంచైజ్/ఏజెంట్స్ కావలెను. పెట్టుబడి మీ పరిధిలోనే. నవీన్. ✆ 98855 39115.

7 సం॥ల నుండి మంచి రన్నింగ్ కండీషన్‌లో మంచి సెంటర్‌లో గల చెరుకురసం (Kool Kane) షాపులు అమ్మబడును. (అర్జంట్ వెళ్ళుచున్నందున) ✆ 92467 80922.

మా కంపెనీనందు నిరుద్యోగులకు, వ్యాపారస్తులకు, రిటైర్డ్ ఎంప్లాయీస్‌కు పార్ట్/ ఫుల్ టైమ్ అవకాశం కలదు. Qul: ఇంటర్/ డిగ్రీ. ✆ 94901 95323.

FOR SALE

జి.కొండూరులో మంచి రన్నింగ్‌లో ఉన్న స్వామి థియేటర్ (సినిమా హాలు) 4840 చ.గ.లు అమ్మకానికి కలదు. ✆ 98497 21897, 95537 77999.

విజయవాడలో మంచి రన్నింగ్‌లో ఉన్న బ్యూటీపార్లర్ మరియు టైలరింగ్ షాపు అమ్మబడును. ✆ 93935 03669, 99856 42806.

PACKERS & MOVERS

మీరు ఇల్లు మారాలంటే అమ్ములు ప్యాకర్స్ & మూవర్స్ ప్యాకింగ్/ లోడింగ్/ అన్‌లోడింగ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఏ ప్రాంతానికైనా సరే సం॥ ✆ 96662 49249, 90520 16555.

Model Packers & Movers House hold articles packing loding unloding all over India. ✆ 9248090555, 9848474087.

Happy Packers & Movers Household articles packing loading, unloding transportation allover India. ✆ 9912697918, 9963255888.

CAPITAL PACKERS & MOVERS. The Professional in Household Goods Shifting Local/ All over India. Cell: 98487 51668, 94924 83851, 73866 77158.

Sri Balaji Packers & Movers ★★★ House Hold Articles Packing & Shifting All Over India Cont: ✆ 98481 96622, 6696622.

Zeepackers786@gmail.com Express Service ★ Door 2 Door Hyd. 040-24027786, 0866 2547786 VZA. Minivans Trucks, Daily ✆ 94930 57786.

SVBC (TTD) — ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా — ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బెస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని — ఉదయం: 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO — ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

Star Movies — ఉదయం: 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

Sony PIX — ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

రాగి సాగులో మెలకువలు

రైతులు వాణిజ్య పంటలతో పాటు ఆహార పంటైన రాగిని కూడ సాగు చేసుకుంటే లాభాలు ఆర్జించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు సూచించారు.

★ రాగి పంటను రబీలో నీటి పారుదల క్రింద పండించవచ్చు. రాగిని ఇసుక నేలల్లో, బరువు నేలల్లో కూడా పండించవచ్చు. నీరు నిల్వ ఉండే భూములు పనికి రావు. రబీకి డిసెంబరులో విత్తుకోవచ్చు. 2.5 కిలోల విత్తనంతో ఐదు సెంట్లలో పెంచిన నారు ఎకరా పొలంలో నాటడానికి సరిపోతుంది. వెదజల్లే పద్ధతిలో ఎకరాకు నాలుగు కిలోల విత్తనం కావాలి.



అనువైన రకాలు: రత్నగిరి (పిఆర్ -1044), గోదావరి, చంపావతి (విఆర్ -708), భారతి (విఆర్-762), హిమ (విఆర్‌డబ్ల్యు-936) రకాలు అనువైనవి.

నాట్లు: 85-90 రోజుల స్వల్పకాలిక రకాలను సాగు చేసినప్పుడు 21 రోజుల నారు, 105-125 రోజుల దీర్ఘ కాలిక రకాలను సాగు చేసినప్పుడు 30 రోజుల నారు నాటుకోవాలి.

విత్తనం వెదజల్లే పద్ధతి: మెత్తగా తయారైన భూమిలో విత్తనాన్ని సమానంగా చల్లి బల్లతో గాని, చెట్టు కొమ్మతో గాని చదును చేయాలి. లేకపోతే విత్తనానికి తగినంత తేమ లభించక మొలకశాతం తగ్గుతుంది.

ఎరువులు: ఎకరానికి సరిపోయే ఐదు సెంట్ల నారుమడిలో 640 గ్రాముల నత్రజని, 640 గ్రాముల భాస్వరం, 480 గ్రాముల పొటాష్ నిచ్చే ఎరువులు వేస్తే మంచిది. ప్రధాన పొలంలో ఎకరాకు నాలుగు టన్నుల పశువుల ఎరువు, 12 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్ ఆఖరి దుక్కిలో వేయాలి. నాటిన 30 రోజులకు మరో 12 కిలోల నత్రజనిని పైపాటుగా వేసుకుంటే మంచి దిగుబడి వస్తుంది.

కలుపు నివారణ, అంతరకృషి: విత్తిన రెండు వారాల్లోపు ఒత్తుగా ఉన్న మొక్కలను తీసివేయాలి. నారు నాటుకు ముందు లేదా విత్తనం వెదజల్లే ముందు ఫ్లూక్లోరాలిన్ 45 శాతం లేదా పెండిమిథాలిన్ 30 శాతం ఎకరాకు లీటరు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి కలుపును నివారించవచ్చు. నాటిన 25, 30 రోజులకు వెడల్పాకు కలుపు మొక్కల నిర్మూలనకు ఎకరాకు 400 గ్రా. 2,4 -డి సోడియం సాల్ట్ (80 శాతం) పొడి ముందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, పొదిలి

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం
బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం
సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు
బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము
బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి –4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి
సి) గోగు డి) జనుము

9. ఆస్పర్జిల్లస్‌ప్లేవస్ అనే శిలీంధ్రం వేరుశనగ గింజలను ఆశిస్తే ఏ విషపదార్థమును ఉత్పత్తిచేస్తుంది?
ఎ) కాళహస్తి మెలోడి బి) అఫ్లోటాక్సిన్ సి) ఆస్పర్జిల్లస్ డి) ఫిల్లోడి

సమాధానాలు: 1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి 9) బి

–కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

THE EENADU WAY CLASSIFIEDS

PLOT FOR SALE

నిడమానూరు to పోరంకి రోడ్డులో 200, 400, 600 & 1000 చ॥గ॥లు/ కామినేని హాస్పిటల్ రోడ్డులో 200, 300, 400 & 1000 చ॥గ॥ల ప్లాట్లు అమ్మకం. ✆ 98495 05854.

గన్నవరం శ్రీనగర్‌లో పడమర ఫేస్ 44x66 కొలతలు 323 చ॥గ॥ స్థలము ITI కాలేజ్ ప్రక్కన తూర్పు ఫేస్ 65x104 కొలతలతో 750 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. సం॥ 73868 29341.

ఇబ్రహీంపట్నంకి 9 KMలో కొటికలపూడిలో ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు అమ్మబడును. అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డుకి అతి దగ్గరలో. ✆ 99483 44723.

నిడమానూరు బెస్ట్‌ప్రైస్ వెనుక 234 గ॥ తూర్పు ఫేస్ 55 L. గోశాల టెక్నో స్కూల్ బైపాస్ దగ్గర 180 గ॥ 16L. ఆకునూరులో 200 గ॥ 10L. ✆ 92907 63488.

తాడిగడప 100 అ॥ రోడ్డులో కామినేని వెనుక 200, 300, 400 చ॥గ॥లు మరియు పెనమలూరు సాలిపేట రోడ్డులో 200 గ॥ 30 లక్షలకే. ✆ 70130 99693.

కంకిపాడు దగ్గర కుందేరు గ్రామంలో ఇళ్ళు ఆనుకుని ఉన్న 91 సెంట్లు స్థలం అమ్మబడును. సెంటు 1 లక్ష 50 వేలు. ✆ 85007 74769.

రాజధాని అమరావతికి 6KM హైవేకి 1KM దూరంలో గొల్లపూడి నందు ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు 209 చ॥గ॥ 26 లక్షలు. ✆ 94948 81699.

Amaravathi CRDA Approved Gated Layout Near Mangalagiri Adj to Software Companyes 150 Acrs 60% Bank Loan spot Reg sizes 183-1000 SqYds ✆ 7799334555.

267 Sq.Yds E/F Plot for Sale at Vijayawada Payakapuram MIG Cont: 9581459359

Kanchikacharla, 100 Feet Road, Dr's Colony, 784 Sq.Yards CRDA Plot, 3 Roads Corner, 100 Mtrs to ORR, Nr, Rly Zone. ✆ 95507 63551.

200 Sq Yds. Open Plot for Sale 100 Ft Road South Face Opp. Kamineni Hospital, Vijayawada. ✆ 86396 36138.

2904 YDS For Sale in Kanuru, 3 Km From Benz. Cir. on NH- 65 VJA - Bandar Rd. Email enk@tnpnewyork.com

350 sq yards Residental plot for sale at Gulabi Thota, Vijayawada. ✆ 89858 22714.

తాడేపల్లిగూడెంలో విజయటాకీసు కమర్షియల్ స్థలం సుమారు 2000 చ॥గ॥ E/F 100' రోడ్డు ఫేసింగ్‌తో అమ్మకమునకు కలదు. 9885438399.

విజయవాడ నిడమానూరు భారతీ ఎయిర్‌టెల్‌కు దగ్గరలో 158 చ॥గ॥లు పు॥ఫే ఆకర్షణీయమైన రేటుతో నిర్మాణమునకు సిద్ధంగా ఉన్న ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 93966 35688.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

152 గజాల తూర్పు దక్షిణం కార్నర్ స్థలం పెదపులిపాక గ్రామం "ఆలపాటి వెంకటేశ్వరరావు" గారి వెంచర్‌లో అమ్మకానికి కలదు. ✆ 98480 76675, 99481 99847.

బందరురోడ్డు అతిదగ్గర ఆకునూరులో తూర్పుఫేస్ 240 చ.గ. స్థలం అమ్మకమునకు కలదు. సం॥ప్ర॥ ✆ 99484 24499, 99484 25599.

గుంటూరు విజయవాడ హైవేకి దగ్గరలో సాఫ్ట్‌వేర్ జోన్‌కి ఆనుకొని CRDA అప్రూవల్‌తో SRM, VIT 220 అ॥ల రోడ్‌కి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ 70% బ్యాంక్‌లోన్‌తో స్పా.రి॥ 96422 90414.

యనమలకుదురు, తాడిగడపడొంక రోడ్‌లో ఇళ్ళ ప్రక్కన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన 100 చ.గ.ల ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 93914 74999.

నూతన రాజధాని అమరావతిలో తాడికొండ గ్రామంలో CRDA Approved Plots కలవు. CPNo. 09/2016/GNT. లోన్ సౌకర్యం కలదు. 9652525050

అంబాపురం, పాతపాడునందు 50 సెంట్ల పొలము అమ్మకమునకు కలదు. విడివిడిగా కూడా అమ్మకం. ✆ 98929 77772.

కంచికచర్ల శివక్షేత్రం దగ్గర పంచాయతీ అప్రూవ్డ్ ప్లాట్లు - 3300/- MIC కాలేజ్ దగ్గర CRDA ప్లాట్లు గ॥ 7700/- ఔటర్‌రింగ్ రోడ్డుకు 500 మీ॥ ✆ 96766 53069.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

ఉయ్యూరు యాకమూరులో తోట్లవల్లూరు రోడ్ ప్రశాంత వాతావరణం నందు, ఇళ్ళ మధ్య ఉన్న 13 సెంట్ల నివాస స్థలం అమ్మబడును. Contact: 98666 20912.

సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అభివృద్ధి చెందుతున్న మంగళగిరి దగ్గర CRDA LPNO: 3/2017 తో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లలో ప్లాట్స్ & విల్లాస్ 60% లోన్‌తో స్పా.రి కలవు. ✆ 99082 27609.

కానూరు కెనడీ వెనుక 530 గ॥ N/E LO/ J.ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ 400 గ॥ స్థలం స్పాట్ రిజిస్ట్రేషన్ నో బ్రోకర్ ✆ 85238 99999, 62814 41039.

NH-5 వారధి దాటిన తరువాత విజయవాడ క్లబ్ రోడ్డులో అడ్వన్‌చర్ ముందు 40 అ॥ రోడ్డుతో (110X85) తూర్పు ఫేస్ 1000 చ॥గ॥లు అమ్మకం. ✆ 99898 66125.

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీమిత్ర గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. ✆ 7999080956/ 9666912111

విజయవాడ బందర్‌రోడ్డు, కంకిపాడు నందు CRDA ప్లాట్స్ ఇల్లుకట్టుకొనుటకు అనుకూలంగా బ్యాంక్‌లోన్ సౌకర్యంతో కలవు. ✆ 98481 83304.

PLOTS FOR SALE
విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, ఐటి పార్క్, రాజధాని అవుటర్ రింగ్‌రోడ్ దగ్గరలో NH5 నుండి 200 మీటర్ల దూరంలో స్వర్ణభారత్ ట్రస్ట్ ఎదురుగా డెవలప్‌మెంట్ చేసిన CRDA Layout ప్లాట్స్ అమ్మకమునకు. స్పాట్ రిజిష్టర్ చేయగలము.
✆ 99122 59799

హైదరాబాద్‌లోని కోహెడ, పెద్దంబర్‌పేట్, పసుమాముల, కుంట్లూర్, నాదల్‌గూల్, తుర్కయాంజల్, మీర్‌పేట్, ఘట్‌కేసర్, మియాపూర్, పటాన్‌చెర్వు పరిసరాలలో ప్లాట్లు అమ్మదలచిన ✆ 95530 04786

మంగళగిరి నుండి రాజధాని వైపు గేటెడ్ కమ్యూనిటి వెంచర్‌లో ప్లాట్లు, విల్లాలు, LEPL వారి సౌజన్యంతో శ్రీసిటీ ఫేజ్ -1,2,3, లోన్ సౌకర్యం. శ్రీసాయిప్రగతి ఇన్‌ఫ్రా & డెవలపర్స్ రఫీ. ✆ 99661 49858.

విజయవాడ కీసర టోల్‌గేట్ దగ్గర గ॥ 1900/- ★ ఇబ్రహీంపట్నం - ఫెర్రీ దగ్గర CRDA గ॥ 9000/- ఇన్‌స్టాల్‌మెంట్‌లో ★ మంగళగిరి టెక్నోటవర్స్ వెనుక CRDA గ॥ 10,000/- రూ॥ ✆ 95333 45555.

కృష్ణాజిల్లాలోని మండల కేంద్రమయిన నాగాయలంక గ్రామములో 22 సెంట్ల ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 89771 38281, 80193 61986.

తేలప్రోలు సరోజినిదేవి ఇంజినీరింగ్ కాలేజి ప్రక్కన పద్మశ్రీ వెంచర్‌లో 278 చ.గ. N/E కార్నర్ ప్లాట్ అన్ని సదుపాయాలతో అమ్మకం ✆ 90304 89489.

గన్నవరం ఎయిర్‌పోర్ట్ వెనుక శుభగృహ వెంచర్‌లో N/E కార్నర్ 400 చ.గ. ప్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకం. ✆ 90304 89489.

1000 S.Ft అపార్ట్‌మెంట్ 40-45 లక్షలు పలుకుతున్న కుంచనపల్లిలో 100 గజ॥ స్థలం కేవలం 16 లక్షలకే 1000 గజాలు మాత్రమే త్వరపడండి. ✆ 77994 39999.

7 లక్షలు కలది 6.10 లక్షలు మాత్రమే. అమరావతి కొత్త రైల్వే లైన్‌కు 2 KM, ఔటర్‌కి 100 మీ, ఐకాన్ బ్రిడ్జికి 2 KMలో సొంత ఇంటి స్థలం. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

పరిటాల, కంచికచర్ల, నందిగామలలో హైవే ఫేసింగ్‌తో ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్‌తో CREDAI ప్రాపర్టీషో, స్టాల్ నెం.38, A1 కన్వెన్షన్ సెంటర్ ✆ 63000 92131, 63000 80561, లైఫ్ స్టైల్ హౌసింగ్, విజయవాడ.

రాజధానిలో కంచికచర్ల దగ్గర అధిక రాబడి వచ్చు శ్రీగంధం ప్లాంటేషన్స్‌తో ఓపెన్ ప్లాట్స్ కలవు. తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందండి. ✆ 81255 52572.

మంగళగిరి - హాయ్‌ల్యాండ్ & ఎలక్ట్రానిక్స్ సిటీకి 1 KM, NRI & Int. స్టేడియంకు 5 KM, రాజధానికి 2 KMలలో 70% లోన్‌తో CRDA Plots. ✆ 93948 92988, 88856 63889

జనచైతన్య హైదరాబాద్ వెంచర్స్ మరియు శ్రీమిత్ర, కోహెడ, హిమాయత్‌నగర్, అంబర్‌పేటలో ఓపెన్ ప్లాట్స్ కొనబడును. Contact: 98491-23347

నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు సీడ్ యాక్సిస్ రోడ్‌కి ఆనుకొని CRDA (L.P.No.26/2016) ప్లాట్లు కలవు. ✆ 88975 44844, 91008 79165.

AP రాజధాని అమరావతి అవుటర్ రింగుకి దగ్గరగా మధ్యతరగతి వారికి అందుబాటు ధరకే మెయిన్‌రోడ్ ఫేస్ వెంచర్‌లో ప్లాట్లు చ॥గ॥ 3,000/-లకే ✆ 93929 75859.

VJA బందరు రోడ్డు కానూరు పోరంకి నుండి కంకిపాడు వరకు జనచైతన్య, లింగమనేని రాఘవ ఎస్టేట్స్ మొ॥ వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన సంప్ర: ✆ 98485 87376

A.P రాజధాని అమరావతిలో నిడమర్రు, కంతేరు రోడ్డు ఆనుకుని ల్యాండ్ పూలింగ్ ప్రక్కన ఇన్నర్‌రింగ్, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రక్కన CRDA అప్రూవ్డ్ ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో రిజిస్ట్రేషన్‌కు సిద్ధంగా కలవు. ✆ 97037 37111.

బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 7,900/- మీ సొంతం. సంప్ర: 96403 08635.

నూతన రాజధానికి దగ్గరలో... NH-9, బి.టి. రోడ్డు ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్. చ.గ. రూ. 1,900/-, 2,900/-, 4,500/-, 6,500/-. సంప్ర: 99493 73454.

గన్నవరం-బస్టాండ్ Out గేట్ ఎదురుగా - G.N.T. రోడ్డుకు ఆనుకొని 3 సెంట్లు ప్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 94401 46812.

నూతన రాజధానికి అతి దగ్గరలో తాడికొండ అడ్డరోడ్డు, CRDA అప్రూవల్ ఓపెన్ ప్లాట్లు అతి సామాన్యుడికి అందుబాటు ధరకు కలవు. ఆశక్తి గలవారు సంప్ర: 99662 64351.

అమరావతి to గుంటూరు మధ్యలో సన్‌సిటి వెంచర్ డెవలప్ అయిన ప్లాట్లు అమ్మబడును. రాజధానికి 7 KM. తక్కువ రేట్లు కలవు. గ. 5,500/- ✆ 96667 13212.

విజయవాడ - గుంటూరు మధ్యలో కాజా టోల్‌గేట్ ప్రక్కన రామకృష్ణ వెనుజా వెంచర్‌లో 183 గ. ప్లాటు అమ్మబడును. 30 అంతస్థుల ప్రక్కన. ✆ 80741 96869.

AP రాజధానికి దగ్గరలో 500 గ. అమ్మబడును. గుంటూరు - అమరావతి హైవే ప్రక్కన ఇళ్ళు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు. తుళ్ళూరుకి దగ్గర. ✆ 94915 86009.

గన్నవరం సిద్ధార్థ మెడికల్ కాలేజి వెనుక, KVR ఎస్టేట్స్‌లో W/F గల 500 చ॥గ॥ (పూర్తిగా కాంపౌండ్ వాల్‌తో) మొత్తముగాని/ విడివిడిగా అమ్మకం. ✆ 80192 27722.

ఉయ్యూరు బందర్ రోడ్డుకి, 50 గజాల దూరంలో, 32x55 కొలతలు గల N/F 200 గజాల బిట్‌లు (3) అమ్మకం. ✆ 90001 97094.

250అ॥ల క్యాపిటల్ ఇన్నర్ రింగ్‌రోడ్‌కు దగ్గరగా CRDA అనుమతితో 150ఎ॥ల మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఓపెన్‌ప్లాట్స్ & విల్లాస్ లోన్ కలదు. స్పా॥రి॥ 97014 86924

గుడివాడ బైపాస్ రోడ్డులో వేదా అపార్టుమెంట్స్ ప్రక్కన వెంచర్‌లో సాయిబాబా గుడిరోడ్డులో తూ/ద రోడ్లుగల 264 గజాల స్థలం అమ్మకమునకు గలదు. Ph: 99663 60356

VJA బందర్‌రోడ్డు గోసాలలో N, E/F 459 గ॥, గంగూరులో W/F 106 గ॥, IT పార్క్ కేసరపల్లిలో E/F 200 గ॥, పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద 104, 97 గ॥ ప్లాట్స్‌సేల్. ✆ 95427 56666.

ఇప్పుడు ఇన్వెస్ట్‌చేయండి 2 సం॥లలో రెండింతలు పొందండి. ఖాళీ ప్లాట్లు, అపార్ట్‌మెంట్ ప్లాట్స్ అందరికి అందుబాటు ధరలలో. 70% లోన్ సౌకర్యం. రాజధాని కేపిటల్‌సిటి CRDA పరిధిలో LP No. లతో స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 94901 13332.

రాజధాని అమరావతికి 5 KM. ఔటర్‌రింగ్ రోడ్డుకి 1/2 KM. గజం కేవలం 4,500/- & 70 అ॥ రోడ్డుఫేస్ N.E కార్నర్ ప్లాటు గజం కేవలం 5,000/- ✆ 95156 51462.

నవులూరు రైల్వే క్రాసింగ్ గేట్ సమీపాన మంగళగిరిలో రైల్వే స్టేషన్, బస్‌స్టాప్ మరియు మెయిన్ బజార్‌కు 500 మీ. దూరాన 461 చ.గ. ప్రధాన భూమి వెంటనే అమ్మబడును. నివాసం, ప్లాట్లు, అతిథి గృహం & కార్యాలయాలకు అనుకూలం. సంప్ర: 9866757487

గొల్లపూడి SSకాలనీ 267 గ॥, సాయి శంకర్ 200, బొగ్గదొడ్డి 200 గ॥, R.K. 200, సాయిపురం 200, జనచైతన్య Sp-2. 200 గ॥, అమ్మాలన్నా, కొనాలన్నా.. ✆ 99080 75269.

గొల్లపూడి ఎట్కిన్సన్‌స్కూలు రోడ్డులో SP1 దగ్గరలో మోహన్‌రావు ప్లాట్స్ నందు అమ్మకం. గజము 1800, 200 గజములు (30x60) ✆ 96427 77711.

PLOT FOR SALE
నియర్ Old పంచాయతీ ఆఫీసు, సత్రంపాడు, ఏలూరు.
600 చ॥గ॥ నార్త్ ఫేస్
40 అ॥ల రోడ్డు
అమ్మకానికి కలదు.
SIVA
✆ 95422 35777

చిన్నకాకాని హాయ్‌ల్యాండ్ దగ్గర 200 చ॥గ॥ ఖాళీ స్థలం అమ్మకం కలదు. ✆ 96666 42376.

235 చ॥గ॥ Plot అమ్మకమునకు కలదు. రామయ్యమెస్ దగ్గర, గవర్నరుపేట, విజయవాడ. ✆ 81420 28962.

రాజధాని అమరావతికి, కీసర టోల్‌గేట్, ORR రింగ్ రోడ్డుకు దగ్గర్లో పెండ్యాలలో W/F 150 చ॥గ॥ (30x45 కొ॥) గల ప్లాటు అమ్మబడును. ✆ 92999 96691.

తాడిగడప 100 అ॥ రోడ్‌లో కామినేని హాస్పిటల్ దగ్గర, సాయిబాబా గుడి వెనుక, నార్త్‌ఫేస్, 200 చ॥గ॥ ఉడా లే అవుట్ ప్లాట్ అమ్మకమునకు కలదు ✆ 82472 96118

ఫ్లాష్...ఫ్లాష్... కంకిపాడు అతి దగ్గరలో ఇళ్ళకు దగ్గరగా 120, 130, 140, 155, 165 చ॥గ॥ CRDA ప్లాట్స్ 75% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు ✆ 80997 07055.

కంకిపాడు హైవేకి 1 KM రాఘవ ఎస్టేట్స్ వారి గాయత్రి విహార్ హౌసింగ్ కాలనీ ఎదురుగా 3 తారురోడ్లు గల 11000 చ॥గ॥ మొత్తంగా లేక విడివిడిగా అమ్మకం ✆ 90003 17566.

మంగళగిరి మండలం నవులూరు గ్రామం విజయనగర్ కాలనీ R.So: 798-1 తూర్పు ఫేసింగ్ 253 చ॥గ॥ అమ్మకమునకు కలదు Ph: ✆ 86392 06402

జూపూడి జనచైతన్య -1 పంచాయతీ అప్రూవ్డ్ 24 అ॥ రోడ్డు W/F (ప్లాట్ నెం- 263) 240 చ॥గ॥లు అమ్మబడును. రేటు చ॥గ॥ 8000/- ✆ 93462 22493.

కానూరు నవత ఎదురు వినాయకనగర్‌లో ఉడా లే అవుట్ 40 అ॥ రోడ్డుతో W/F -45x58 కొ॥తో 290 చ॥గ॥లు అమ్మబడును. గజం: 43,000. సంప్ర: ✆ 77024 18499.

గొల్లపూడి, రాయనపాడు, ఇబ్రహీంపట్నం ఏరియాలలో జనచైతన్య మరియు ఇతర వెంచర్లలో మీ ప్లాట్లు అమ్మాలనుకుంటున్నారా? మీ ప్లాటుకు సరైన ధర రావాలంటే సంప్ర: ✆ 92488 88158

కృష్ణాజిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కంచికచర్ల ఔటర్‌రింగ్ రోడ్డుకు అతి దగ్గర్లో ప్లాట్లు అమ్మకం గజం @ 2200/- ✆ 79937 24262.

పోరంకి BJR నగర్‌లో 22x48 W/F తారురోడ్డు ఫేసింగ్‌తో షాపులు మరియు ఇంటికి అనుకూలమైన ఇందిరమ్మ స్థలం ✆ 93939 31567, 98481 05581

VJA పాయకాపురం వుడా కాలనీలో LIG No 338 165 గ॥ W/S కార్నర్ ప్లాటు అమ్మబడును. ✆ 99594 84336.

పోరంకి సెంటర్ దగ్గరలో తూర్పుఫేస్ ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. కొలతలు 55x35 సెంటు 18 లక్షలు. ✆ 96181 59101.

పోరంకి రాఘవ ఎస్టేట్స్ వారి మాధవాపురంలో కార్నర్ ప్లాట్లు 200, 400,800 చ॥గ॥లు చ॥గ॥ 16000/– గిరిజాపురం కాలనీలో 220 చ॥గ॥ అమ్మకం చ॥గ॥ 19000/- ✆ 90003 33366.

పోరంకి సాలిపేట 80 అ॥ రోడ్డులో సాయి అనురాగ్-II పడమర, ఉత్తరం కార్నర్ 367 చ॥గ॥ స్థలము అమ్మకం. ✆ 94409 96755.

స్థలాలు ★ పొలాలు ★ 2, 3B/R ఫ్లాట్స్ ★ నిడమానూరు ★ కానూరు ★ పోరంకి ★ గోసాల ★ కంకిపాడు ★ ఉయ్యూరు ★ గుడివాడ ★ హనుమాన్‌జంక్షన్ ★ గన్నవరం ★ మంగళగిరి ★ అయోధ్యనగర్ లోటస్. ✆ 93928 18189.

COMMERCIAL SPACE FOR SALE

గవర్నర్‌పేట ఆలీబేగ్ వీధిలో 235 గ॥ S.N పురం శివాలయం వీధిలో 250 గ॥ 330 గ॥ లోటస్ ల్యాండ్ మార్క్ 315 గ॥ 2 & 3 B/R ఫ్లాట్స్ అమ్మకం ✆ 94401 70825

SHOP FOR SALE

VJA బందరురోడ్ టిక్కిల్‌రోడ్ హోటల్ DV మేనర్ ఎదురుగా కొత్తగా కట్టిన 10x24 షాపులు అమ్మకం. వివరాలకు షాపుదగ్గరకు వచ్చి స్వయంగా సంప్రదించండి. ✆ 77939 31078, 98481 14549.

గాంధీనగర్ రిజిస్ట్రార్ ఆఫీసు ఎదురు బొడ్డపాటి కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 130 చ.అ.ల కమర్షియల్ షాపు అమ్మకమునకు కలదు. ✆ 95737 71111.

కేదారేశ్వరపేట, ఫ్రూట్ మార్కెట్‌లో విడివిడిగా 2 షట్టర్స్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 98663 65959.

LEASE

తాడిగడప - ఎనికేపాడు, 100 అ. రోడ్డుకు దగ్గరలో తూర్పు - ఉత్తరం రోడ్ల కార్నర్ 380 చ.గ. ప్లాట్, ★ గన్నవరం, రాయ్‌నగర్, SBI రోడ్డులో 14 సెంట్లలో ఇల్లు+ ఖాళీస్థలం & సుందరయ్య విద్యానగర్‌లో హైవేకు 2వ ప్లాట్ 300 చ.గ. అద్దెకు. ✆ 80080 22799.

1700 Sq.Ft Office Space/ 3 Bed Room House For Rent, 2nd Floor, Opp Siddhartha Academy, Mogalrajapuram, Vijayawada-10 Contact: 0866-2470789.

FOR LEASE
ఏలూరురోడ్, పెదఅవుటపల్లి ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర హైవే మీద, 4 కి.మీ N/E కార్నర్ 3 ఎకరాలు సాఫ్ట్‌వేర్ కంపెనీలకు లీజుకు ఇవ్వబడును.
✆ 99890 10101

10,000 SFt in 1500 Sq.Yards. Industrial Shed with 75HP Power for Lease in Anakapalli Industrial Estate. Cont: 9848194201, 9394101815.

LEASE / RENT

Gayathrinagar Main Road 3,200 Sq.Ft. Commercial Space IIIrd Floor Ready to Occupy. Best Suited for Dental/ Beauty Parlours. ✆ 96661 60609.

బందర్‌రోడ్‌కు దగ్గరగా 1600 గ॥ స్థలంలో ఆఫీసులకు, కాలేజీలకు, స్కూల్స్ కొరకు కావలసిన విధముగా బిల్డింగ్ కట్టించి లాంగ్ లీజుకు ఇవ్వబడును. ✆ 95334 30709.


WANTED

డెవలప్‌మెంట్ సైట్స్ కావలెను. ✆ 91609 06566

లోటస్ ల్యాండ్ మార్క్‌లో ఇంటినిర్మాణం కోసం 200 గజాల లోపు స్థలం తక్షణ రిజిస్ట్రేషన్‌కు కావలెను. సంప్రదించండి. 8247456368

AGRICULTURAL LANDS

వత్సవాయి-పోలంపల్లి రోడ్డు ప్రక్కన 4.10 ఎకరాలు. ధర: ఎకరం 17 లక్షలు. ఫోన్ : 9010293658/ 9908311686



At Bharatinagar (54-14/1-10) 3BHK 1500 Sq.ft Flat Available On Rent. Contact: 9000656533

3 Bhk Super Deluxe Flat G+2 House 1st Floor Near Chinmaya Dhana Mandiram Ramavarappadu. ✆ 9440988881

Lords Palace, 3 B/R, 2 Car Parking OPP: NAC, Gurunanak Colony. 4 AC's, 4 Bathrooms & will all Facilities. ✆ 94936 08867, 93989 86886.

VJA SN Puram 3B/R Flat Lift, Car Parking, Bank Employees Prefered Contact ✆ 99082 43003

VJA అమ్మ కళ్యాణ మండపం దగ్గర జయప్రకాష్‌నగర్ నందు 2 B/R ఫ్లాట్ లిఫ్ట్, A/C ఫుల్లీ ఫర్నిష్డ్, 100% వాస్తుతో బ్యాచిలర్స్‌కి మాత్రమే అద్దెకు. ✆ 96039 52319.

కేసరపల్లి, శ్రీనివాసనగర్ కాలనీ FCI గోడౌన్స్ దగ్గర 2 B/R ఇండిపెండెంట్ హౌస్ కారు పార్కింగ్ గేటెడ్ కమ్యూనిటీ ✆ 70931 38614, 94908 78463.

VJA, అయ్యప్పనగర్, VSR రోడ్డు, 1st లైనులో 3 BHK ఓపెన్ కిచెన్, కారు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం. అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. ✆ 77996 27277, 2554449.

విజయవాడ కంచుకోటవీధి (మేరీస్టెల్లా కాలేజ్ ఎదురుగా) 3BHK డూప్లెక్స్ అపార్ట్‌మెంట్ కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. ✆ 98487 91555.

ప్రసాదంపాడు హౌస్ నెం: 7-5/3 శ్రావణి నిలయం శ్రీరమేష్ నిలయం రోడ్ ఫోర్డ్ షోరూమ్, OPP: ఇండివిడ్యువల్ హౌస్ 2 B/R అద్దెకు కలదు. 1800 S.Ft అద్దె 12000 Rs. ✆ 89191 98704.

గొల్లపూడి ఆంధ్ర హాస్పిటల్, ZPH స్కూల్ ఎదురు బస్టాప్ దగ్గర ఆకాష్ రెసిడెన్సీ GF-1, 2 B/R కార్‌పార్క్‌తో అద్దెకు. అద్దె: 9500/- ✆ 98852 72957.

చిన్నఅవుటపల్లి సిద్ధార్థ మెడికల్ కాలేజి ఎదురు, SLV అంజనీ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ 3 BHK ఫ్లాట్స్ (C-403, B-212) అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆ 94912 10788.

బెంజిసర్కిల్ SBI ఆఫీసర్స్ కాలనీలో ఫస్ట్‌ఫ్లోర్‌లో ఈస్ట్ ఫేస్ గల 3 B/R ఫ్లాట్ కార్‌పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆ 94406 53664.

వెటర్నరీ కాలనీ, 4వ లైన్‌లో ఇండిపెండెంట్ హౌస్‌లో 1st ఫ్లోర్ 2000 S.Ft, 3 B/R ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ కార్‌పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 98480 34358.

మారుతీనగర్ మసీదు వీధి, పటేల్ రోడ్డు D.No.31-3-5 నందు Ist ఫ్లోర్‌లో 2B/R పోర్షను అన్ని సదుపాయాలతో అద్దెకు (ఎంప్లాయిస్ మాత్రమే). ✆ 96666 89029.

వినాయక్‌థియేటర్ ఎదురు, భారతీనగర్, ఆయుష్ హాస్పిటల్ వెనుక రామచంద్రనగర్‌లో 2 B/R సూపర్ డీలక్స్ అపార్ట్‌మెంట్స్ అద్దెకు కలవు. ✆ 94919 61322. నో బ్రోకర్స్.

VJA, గాంధీనగర్, కపర్థి థియేటర్ ఎదురు, 2 B/R, 1st & 2nd ఫ్లోర్ అద్దెకు కలదు. అద్దె: 11,000/- & 10,000/-. ✆ 89772 77288.

2 B/R 1st Floor D.No-297. Left Side V Lane, Veerakakani St, Srinivasa Nagar Bank Colony, Ring Road. ✆ 89784 58577.

Oneroom with attached toilet near Krishnaveni School, Poranki. Contact 8008016379

Currency nagar 3BHK, 2Fl, No Lift Well furnished & car Parking for Govt Employs/ Christians. Rs. 12,000 PM, 09868521069.

3 B/R House Modular Kitchen, Front Off. Room, Car Parking. Office cum Residence. ITI Road, Behind Bharatgas Godown, VJA. ✆ 94909 58379, 2479048.

3BHK On First Floor. Of An Individual House, At Benzcircle, ★ Rent For Family. ✆ 85004 88305.

VJA, Benzcircle, Near Trendset Mall Sainagar 1st Floor 1500 S.Ft, 2nd Floor Single Room is available for Offices. ✆ 94406 06685.

3B/R Fully Furnished a Car Parking, 3rd Flr, 3rd Road, Santha Soudha Appts. RTC Colony, Patamata for Rent. ✆ 98481 20049.

విజయవాడకు సమీపం తాడేపల్లిలో డోలస్ నగర్ మన దాబా వెనుక 2BHK ఫ్లాట్ 6 కార్ పార్కింగ్‌తో అద్దెకు కలవు. ఆఫీసులకు అనువైనవి. ✆ 94915 56706.

రామవరప్పాడు, కొట్టెవారివీధిలో 2 BHK డీలక్స్ ఇండిపెండెంట్ హౌస్ పూజ గది, కారు పార్కింగ్ అన్ని సౌకర్యములతో ఉద్యోగస్థులకు అద్దెకు. ✆ 94910 91679.

Pavan Rental Agency నగరంలో 2, 3 B/R ఇళ్ళు, ఫ్లాట్లు, ఆఫీసులు, గోడౌన్లు, బ్యాచిలర్ రూమ్స్ అద్దెకు కావాలన్నా, ఇవ్వాలన్నా. ✆ 93935 77680, 94401 40587.

గాంధీనగర్, రైల్వేస్టేషన్ రోడ్‌లో లేపాక్షి ఎదురు సందు కోటావారి వీధిలో గ్రౌండ్‌ఫ్లోర్ ఆఫీసులకు, ఫస్ట్‌ఫ్లోర్ రెసిడెన్స్‌కు అద్దెకు కలదు. సంప్ర ✆ 93466 73555.

VJA తాడిగడప క్వాలిటి ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరి దగ్గర, లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్స్ (L.V.G)లో (G+1) ఇండిపెండెంట్ హౌస్ (న్యూ) నెం: 40 అద్దెకు. ✆ 88859 38953

MORE CLASSIFIEDS ON PAGE 17

సినిమాలు

కైకలూరులో
విజయలక్ష్మి: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
మాగంటి: ఒక్క క్షణం
ముదినేపల్లిలో **పూర్ణిమ:** హలో

కైకలూరు

యూత్ కాంగ్రెస్‌లో పలువురికి పదవులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలంలోని పలువురికి జిల్లా యూత్ కాంగ్రెస్‌లో స్థానం కల్పించినట్లు ఆ పార్టీ కైకలూరు పీసీసీ సభ్యులు మన్నేపల్లి ఆదాం తెలిపారు. ఉనికిలి గ్రామానికి చెందిన దాసరి తారకనాగ తరుణ్‌కుమార్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, తక్కెళ్లపాడుకు చెందిన ముత్యాల జీవన్‌కుమార్‌ను జిల్లా యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. జిల్లా పీసీసీ అధ్యక్షుడు ఎ.కృష్ణ మురళీ ఎంపికైనవారికి నియామక పత్రాలను అందించినట్లు తెలిపారు. 2019లో రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి చేసేందుకు పాటుపడతామన్నారు.

కొల్లేరు ప్రజల సమస్యలను పరిష్కరిస్తా: కామినేని

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు ప్రజల సమస్యలను పరిష్కరించి వారి రుణం తీర్చుకుంటానని రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పెనుమాకలంక, నందిగామలంక, ఇంగిలిపాక లంకల్లో శనివారం జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లేరు ఆపరేషన్ తర్వాత ప్రజల బతుకు చిత్రం పూర్తిగా మారిపోయిందన్నారు. ఉపాధి కరవై, పిల్లల్ని చదివించుకోలేక, పెళ్లిళ్లు చేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కొల్లేరు ప్రాంతంలో చేపల పరిశ్రమకు కారణమైన వారే సరస్సు నాశనానికి కారణమయ్యారన్నారు. ఇప్పటికే కొల్లేరు సమస్యను కేంద్రప్రభుత్వం, మంత్రుల దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. కొల్లేరులోని 133 సొసైటీలు, జిరాయితీ భూములను ఇప్పిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సిద్ధాంతం, పెనుమాకలంక రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. నందిగామలంక, పెనుమాకలంక ఉమ్మడి చెరువు అచ్చమ్మతల్లిని విడగొట్టి ఏ గ్రామానికి చెందిన భూమి ఆ గ్రామం అనుభవించాలన్నారు. అనంతరం నందిగామలంకలో రూ.20 లక్షలతో అభివృద్ధి చేసిన రోడ్లను ప్రారంభించారు. తర్వాత ఇంగిలిపాకలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు రూ.48 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు 3.50 లక్షలు కేటాయిస్తున్నట్లు వివరించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ సాక జెసింత, ప్రత్యేక అధికారి నాగలింగాచారి, తహసీల్దారు మధుసూదనరావు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, నాయకులు పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, చింతపల్లి అంకినీడు, ముదునూరి సీతారామరాజు, చాపరాల దుర్గాప్రసాద్, చదలవాడ శేషగిరిరావు, పాలచర్ల శ్రీనివాస్ చౌదరి, మార్కెట్ యార్డు అధ్యక్షుడు సామర్ల శివకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



పెనుమాకలంకలో మాట్లాడుతున్న మంత్రి కామినేని

120 లింకులు దాటినవారికి పొజిషన్ పత్రాలు

భాస్కరరావుపేట(కలిదిండి): ఏళ్ల తరబడి లంకవాసులు ఎదురుచూస్తున్న ప్రకటన మంత్రి కామినేని శ్రీనివాస్ నోట నుంచి శనివారం భాస్కరరావుపేటలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో వెలువడింది. పీడబ్ల్యూడీ మార్జిన్‌లో నివాసం ఉంటున్నవారు శాశ్వత ఇళ్ల స్థలాలకు, గృహాల మంజూరుకు, కనీసం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి నోచుకోకుండా నరకయాతన పడుతున్నారు. దీనిపై గతంలో ఎందరో ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు లంక వాసులు మొర పెట్టుకున్నా.. ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. గతంలో ఇదే విషయం మంత్రి కామినేని దృష్టికి కూడా వచ్చింది. జన్మభూమి వేదికపై తెదేపా మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు ఇదే అంశాన్ని మరోసారి పదేపదే ప్రస్తావిస్తూ.. మంత్రికి విన్నవించుకోవడంతో మంత్రి కామినేని తహసీల్దారు వెన్నెల శ్రీనుతో మాట్లాడారు. ఎన్నిరోజుల్లో ఈ సమస్య పరిష్కారం అవుతుందని అడగా, తహసీల్దారు 15 రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. దీంతో మంత్రి కామినేని సభావేదికపై నుంచి ప్రకటన చేశారు. 'మీరు ఎన్నో ఏళ్లుగా స్థలాలకు, గృహాలకు, మరుగుదొడ్డికి ఎన్నో అవస్థలు పడ్డారు. ఇకపై ఆ ఇబ్బందులు మీకు ఉండవు. 120 లింకులు దాటి ఉన్నవారందరికి పొజిషన్ ధ్రువీకరణ పత్రాలు 15 రోజుల్లో అందజేస్తాం. మీరు కోరుకున్నవన్నీ మీకు అందిస్తాం' అంటూ హర్షధ్వానాల మధ్య గళమెత్తి చెప్పారు.

కాకరవాడ (ముదినేపల్లి): జన్మభూమి సభలు ఏర్పాటు వల్ల పేదలకు లబ్ధి చేకూర్చటమే లక్ష్యమని మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కాకరవాడ, చేవూరు, సింగరాయపాలెంలో శనివారం ఐదో విడత జన్మభూమి- మావూరు గ్రామసభలు నిర్వహించారు. కాకరవాడలో నిర్వహించిన జన్మభూమిలో మంత్రి కామినేని పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గానికి నీటిని విడుదల చేయటానికి మంత్రి దేవినేని ఉమా అంగీకారం తెలిపారని, ఆ నీరు చౌర్యం జరగకుండా అధికారులు పూర్తిసాయిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, నాయకులు కొత్తూరి విఠల్, సర్పంచి మారగాని నాగేశ్వరరావు, ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకల్యాణి, ప్రత్యేకాధికారి యాకూబ్ బాషా, చళ్లగుళ్ల శోభనాద్రిచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

★ మండలంలోని గుర్వాయిపాలెం, పెదలంక గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు నున్న రమాదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి, ఉప ఎంపీపీ చన్నంశెట్టి శ్రావణి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రవీంద్ర, భాజపా మండల అధ్యక్షుడు శ్రీరామమూర్తి, నంబూరి నాగబాబు, మంతెన సుబ్బరాజు, సర్పంచులు అరసపల్లి రమణ, నిక్కు పూర్ణచంద్రరాజు, నడకుదిటి నాగమణి, ఎంపీటీసీ సభ్యులు, నీటిసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

నేడు మంత్రికి పౌర సన్మానం

కైకలూరు: కైకలూరు ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే, వైద్యఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌కు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో పౌరసన్మానం ఏర్పాటు చేసినట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు గాంధీబొమ్మ సెంటర్లోని శ్రీశ్యామలాంబ అమ్మవారి మండపం వద్ద ఈ సన్మానం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కైకలూరు ప్రాంత ప్రజలకు అవసరమైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు, 20 పడకల ఆసుపత్రికి 50 పడకలకు పెంచి, రూ.8 కోట్లతో ఆసుపత్రికి నూతన భవన నిర్మాణం, వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో మంత్రికి సన్మానం చేస్తున్నామన్నారు.

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి



సింగరాయపాలెంలో మాట్లాడుతున్న మంత్రి యనమల

సింగరాయపాలెం (ముదినేపల్లి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ అన్నింటా అగ్రపథంలో నడుపుతున్నారని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. సింగరాయపాలెంలో శనివారం నిర్వహించిన జన్మభూమి -మా ఊరు గ్రామసభలో ఆయన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఇందులో మాట్లాడుతూ శతశాతం మరుగుదొడ్లు నిర్మించుకుని రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారమే జన్మభూమి సదస్సు ఉద్దేశమని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందేలా ఈ గ్రామసభలు ఉపయోగపడాలన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జన్మభూమి సదస్సులను గ్రామాల్లో ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. రైతులు మినుముకు, అపరాలకు నీరు లేకపోవటంతో ఎండిపోతున్నాయని, సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి నీరు విడుదలయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత రైతులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఇందులో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకల్యాణి నాయకులు చళ్లగుళ్ల శోభనాద్రిచౌదరి, బొప్పన సుందరరామయ్య, లింగంనేని భానుప్రసాద్, పోసిన పాండురంగారావు, దావు నాగరాజు, పంతగాని సురేశ్, బోయిన రామరాజు, సర్పంచి పంతగాని దీప్తి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి



కానుకొల్లులో పల్లెనిద్ర చేస్తున్న వైకాపా నాయకులు

మండవల్లి, న్యూస్‌టుడే: వైకాపా నాయకుడు వైఎస్ జగన్‌తోనే రాష్ట్రంలోని అన్నివర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని కానుకొల్లులో శనివారం పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ప్రజలను తెదేపా ప్రభుత్వం పూర్తిగా మోసం చేస్తుందన్నారు. సామాన్య ప్రజలు అప్పులు చేసుకుని జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల ద్వారా ముందు నుంచి రూపాయి పెట్టి అధిక ధరలు, పన్నులు, జీఎస్టీ పేరుతో ప్రజలను నిలువునా దోచుకుతింటున్నారని ఆరోపించారు. జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. నాయకులు చేబోయిన వీర్రాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ సత్యనారాయణ, నిమ్మగడ్డ బిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో చెంబుకు శవయాత్ర



ఆత్మగౌరవ దీక్షలో భాగంగా చెంబుకు శవయాత్ర చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కైకలూరు, న్యూస్‌టుడే: దురాచారం.. అనారోగ్యకరమైన చెంబుతో బహిరంగ మలవిసర్జన అలవాటును పాతిపెట్టి మరుగుదొడ్డిని ఉపయోగించాలని మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి జయమంగళ వెంకటరమణ తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం నుంచి కైకలూరులో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ భూముల్లో ఉండేవారికి కూడా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేయాలన్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సయ్యపురాజు గుర్రాజు, పెన్మత్స త్రినాథరాజు, వీరాబత్తిన సుధ, ఉస్మాన్, పి.రాధాకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు తెంటు వెంకటరమణ, ఈవో లక్ష్మీనారాయణ, ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిగురుకోట (ముదినేపల్లి): ఆత్మగౌరవ దీక్ష ఆరుబయటకు తీసుకు వెళుతున్న చెంబుకు అంతిమ యాత్రగా మార్చాలని చిగురుకోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రజనీకుమారి తెలిపారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఇందులో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆసరాగా బీమా

చిగురుకోట (ముదినేపల్లి), న్యూస్‌టుడే: ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబాలకు చంద్రన్న బీమా ఆసరాగా నిలుస్తుందని, వీటిని సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీ పోసిన కుమారి అన్నారు. చిగురుకోటలో ఇటీవల మృతిచెందిన కోరే మహంకాళరావు కుటుంబాన్ని నాయకులు శనివారం సాయంత్రం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏ ప్రభుత్వం చేయని విధంగా తెదేపా ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన చంద్రన్న బీమా ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఈ ఘనత కేవలం చంద్రబాబు నాయుడికే దక్కిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకల్యాణి, నాయకులు చలసాని జగన్మోహన్‌రావు, కందేపి పద్మ, వెంకటేశ్వరరావు, పోసిన పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.



సాయాన్ని అందిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు

రైతుబజార్‌లో కూరగాయల ధరలు (నిన్నటివి)

కైకలూరు (కిలో రూ.ల్లో) టమాట 12, వంకాయ 14, బెండ 22, పచ్చిమిర్చి 21, బీర 28, కాకర 20, క్యాలీఫ్లవర్ 12/10, క్యాబేజి 14, క్యారెట్ 40, దొండ 20, బంగాళదుంప 14, ఉల్లిపాయ 40, పొట్ల 10/8, దోస 18, సొర 10/8, గోరు చిక్కుడు 20, మునగ 8/7, చేమదుంప 32, ముల్లంగి 5, అరటి 6/5, కంద 24, కీరదోస 14, బీన్స్ 24, క్యాప్సికం 42, చిక్కుడు 284, నిమ్మకాయలు డజను 14/12, ఆకుకూరకట్ట 2, కొత్తిమీర 6/3, పుదీన 4/2, చిలకడ దుంప 20, అల్లం కిలో రూ.34, బీట్‌రూట్ 20, వెల్లుల్లి 46. ★ ఏమైనా సమస్యలుంటే రైతుబజార్ ఇన్చార్జి ఎస్టేట్ అధికారి అమీర్ 98666 54148కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.

కైకలూరు

సుబ్బారాయుడిని దర్శించుకున్న మంత్రి ఉమా

సింగరాయపాలెం (ముదినేపల్లి), న్యూస్‌టుడే: సింగరాయపాలెం- చేవూరు పాలెం సెంటరులో వేంచేసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని శని వారం సాయంత్రం మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దర్శించుకున్నారు. ఆయ నను ఆలయ ఛైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, పాలకవర్గం సభ్యులు ఆలయ మర్యా దలతో ఆహ్వానించారు. ఆయన స్వామివారి పుట్టలో పాలుపోసి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఇందులో జడ్పీటీసీ భూపతి నాగకల్యాణి, సర్పంచి పంత గాని దీప్తి, అల్లూరు సోమేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ రెడ్డి రాధిక, తదిత రులు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో మంత్రి ఉమా

ఆటపాటల విద్యకే ఆనందలహరి

శ్యామలాంబపురంలో ఆనందలహరి తరగతి గది

శ్యామలాంబపురం (కైకలూరు), న్యూస్‌టుడే: ఆట, పాటలతో కూడి విద్య విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని శ్యామలాంబపురంలో శనివారం ఆనందలహరి అభ్యసన తరగతి గదిని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వడ్డీకాసులు తరగతి గది ప్రాముఖ్యతను వివరించారు. కృత్యాలు చేయడం ద్వారా విద్యార్థులు విద్యను అభ్యసిస్తారన్నారు. మండలా నికి రెండు పాఠశాలలను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిందని చెప్పారు. కైకలూరు మండలంలో శ్యామలాంబపురం, ఆలపాడు గ్రామాల్లో ఇటువంటి తరగతి గదులను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రభుత్వం తరగతి గదిలోని బోధనకు ఉపయోగపడే అన్ని రకాల ఉపకరణాలు అందించిందన్నారు. సర్పంచి సాంబశివ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎన్వీఆర్ ఆనందబాబు, ఎంఈవో డి. రామారావు, ఎంపీడీవో ఆర్. దివాకర్, తహసీల్దార్ శ్రీనునాయక్, తెదేపా నాయకురాలు బంకపల్లి సీతమ్మ, సీఆర్పీ మంగయ్య, ఉపాధ్యాయురాలు నాంచా రమ్మ గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గదిని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి

సీపీఎస్ విధానాన్ని తొలగించాలంటూ వినతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగుల పాలిట గొడ్డలిపెట్టుగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ముదినేపల్లి శాఖ ఆధ్వ ర్యంలో శనివారం నిర్వహిం చిన జన్మభూమి -మా ఊరు గ్రామసభల్లో వినతి పత్రాలు అందించారు. ఇందులో మండలశాఖ అధ్య క్షుడు వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విధానం వల్ల ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం ఎటు వంటి ఆర్థిక భద్రత ఉండ దన్నారు. గడిచిన 13 ఏళ్లలో ఈ సీపీఎస్ విధానం కింద సుమారు 280 మంది మరణిస్తే వారి కుటుంబాలకు ఎటు వంటి ఆర్థిక ప్రయోజనం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విష యాన్ని జన్మభూమి ద్వారా ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దారు ఎం. సూర్యారావుకు వినతిపత్రం అందించారు.



వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

యువత సేవాదృక్పథంతో మెలిగితే విప్లవాత్మక మార్పులు


కలిదిండి, న్యూస్‌టుడే: యువత చదువు, ఉద్యోగం అంటూ ఒకే ధ్యాసతో కాకుండా సామాజిక బాధ్యత కలిగిఉండి, సేవాభా వంతో మెలిగితే సమాజంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుం టాయని సర్పంచి షేక్ నాజీమా తెలిపారు. కలిదిండిలోని మార్కెట్ యార్డులో శనివారం నిర్వహించిన యువ ఫౌండేషన్ సంస్థ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని సర్పంచి మాట్లాడారు. సేవాభావంతో యువకులు ఒక్కతాటిపైకి వచ్చి సంస్థగా ఏర్ప డటం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు సూరం పవన్, ఉపాధ్యక్షుడు ఎస్ సాయిరాం మాట్లాడుతూ తమ పాకెట్ మనీని ఇతర అవసరాలకు వినియోగించకుండా, వాటిని ఆపదలో ఉన్నవారికి ఇచ్చేందుకు నిర్ణయించుకున్నామని చెప్పారు. ప్రతినెలా ఈ విధంగా కొంత సొమ్మును ఆదాచేసి, ప్రాధాన్య క్రమంలో సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఫౌండేషన్ సభ్యులు కె.అఖిల్, సీహెచ్ సాయిపవన్ తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

దేవపూడి (ముదినేపల్లి), న్యూస్‌టుడే: మండలంలో గొలుసు దుకా ణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ కైకలూరు సర్కిల్ సీఐ ఎన్‌వీ.రమేశ్ హెచ్చరించారు. మండలంలోని దేవపూడి, పలు గ్రామాల్లో శనివారం సీఐ రమేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది అనధికార మద్యం అమ్మకందారులపై విస్తృత దాడులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అనధికారంగా మద్యం విక్రయించకుండా గతంలో మండల పరిధిలో 65 మందిని తహసీల్దారు ఎదుట హాజరుప రిచి బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. అయినా దేవపూ డిలో మద్యం విక్రయిస్తున్న దాసరి సుందరసింగ్‌ను అదుపులోకి తీసుకుని అతని నుంచి ఏడు మద్యం సీసాలను పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. బెల్టు దుకాణాల నిర్వహిస్తే వెంటనే 94409 02448 లేదా 77022 00113 నంబర్లుకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

ఆకట్టుకున్న ప్రభుత్వ పాఠశాల చిన్నారి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: చేవూరులో శని వారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి గ్రామసభలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఒకటో తరగతి విద్యార్థిని లక్ష్మిప్రసన్న ప్రభుత్వ పాఠశాలగా ప్రదర్శించిన తీరు అందరిని విశేషంగా ఆకట్టుకుంది. తాను ప్రభుత్వ పాఠశా లనని, ప్రైవేటు పాఠశాలలకన్నా మిన్నగా విద్య నందిస్తానంటూ.. పాఠశాలలోని మౌలిక వస తులు, సౌకర్యాల గురించి తెలిపేలా ప్లకార్డులతో అందరిని ఆలోచింపజేసింది.



పాఠశాల బోర్డుతో చిన్నారి

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట



కైకలూరు రూరల్ పోలీసు స్టేషన్ వద్ద ప్రేమజంట

కైకలూరు, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లాకు చెందిన యువకుడు, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన యువతీ సరిహద్దులు చెరిపి ఒక్కటయ్యారు. కైకలూరు మండలం దొడ్డిపట్లకు చెందిన కొనాల సురేష్, పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన కటికతల మరియమ్మలు శనివారం కలిదిండిలోని ఓ క్రైస్తవ చర్చిలో స్నేహితుల సమక్ష్యంలో వివాహం చేసుకున్నారు. మూడేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరి ప్రేమను పెద్దలు అంగీకరించలేదు. దీంతో ఇంటి నుంచి పారిపోయి కలిదిండిలో వివాహం చేసుకుని కైకలూరు రూరల్ పోలీసులను ఆశ్రమించారు. ఎస్సై సతీష్‌కుమార్ ఇరువురి పెద్దలను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. ఇద్దరు మేజర్లు కాబట్టి వీరి ప్రేమ వివాహానికి అభ్యంతరం చెప్పవద్దని పెద్దలకు సూచించారు.

విద్యుత్తు తీగల సమస్యను పరిష్కరించండి



ఏఈకి సమస్యను వివరిస్తున్న ఉపాధ్యాయులు, లావేటి

మండవల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పెనుమాకలంక ప్రాథమికోన్నత పాఠశాలలో పక్కనే వేలాడుతున్న విద్యుత్తు తీగల సమస్యను వెంటనే పరిష్కరించాలని భాజపా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు లావేటి వీరశివాజీ, ఉపాధ్యాయులు విద్యుత్తు శాఖ ఏఈ రాంప్రసాద్‌ను కోరారు. గ్రామానికి విద్యుత్తు సరఫరా చేసే తీగలను 1980లో వేశారని తెలిపారు. ఆ తర్వాత ఏర్పాటైన పాఠశాలకు గ్రామంలో ఎక్కడా స్థలం లేకపోవడంతో మంచినీటి చెరువుగట్టు వద్ద జాగా ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలోని కొన్ని తరగతి గదులు రెండో అంతస్తులో ఉన్నాయని, వీటికి కిటికీలు తెరిస్తే తీగలు చేతికి అందేలా ఉన్నాయని వివరించారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వివరించారు. దీనిపై ఏఈ రాంప్రసాద్ స్పందిస్తూ వెంటనే తీగలను ఒక పక్కకు ఉండేలా చేసి ప్రమాదస్థాయిని తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడి మానకుండా ఉండాలని..

పాఠశాలలోని ఎస్టీ విద్యార్థులకు ఉపకరణాలు



బ్యాంకులు, ఇతర వస్తువులతో విద్యార్థులు

కైకలూరు, న్యూస్‌టుడే : బడి మానకుండా ఉంటే ఎంతో కొంత చదువు కచ్చితంగా వస్తుందని గ్రామ ప్రముఖులు వరద మల్లికార్జునరావు పేర్కొన్నారు. స్థానిక ఓరియంటల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఎస్టీ కాలనీకి చెందిన విద్యార్థులకు ఆయన రాజనాల సాయి రాజ్‌మౌళి, వెంకట శేషగిరిలతో కలిసి బ్యాంగులు, పెన్నులు, తలనూనె, పౌడర్, సబ్బులు, ఇతర వస్తువులను అందజేశారు. తల్లిదండ్రులతో కలిసి వీధుల వెంట కాగితాలు వేరవద్దని, క్రమం తప్పకుండా బడికి రావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి, సర్వేశ్వరమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అదరగొట్టిన రంగవల్లులు



రంగవల్లులను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పెనుమాకలంకలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో మహిళలు అదరగొట్టారు. పెద్దఎత్తున మహిళలు కత్తెర చావిడి నుంచి ప్రధాన రహదారి వరకు భారీ ఎత్తున ముగ్గులను వేశారు. రంగురంగుల ముగ్గులతో నేలంతా నింపేశారు. వీటిని పరిశీలించిన ప్రత్యేక అధికారి నాగలింగాచారి మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలను గౌరవించుకోవడం అందరి బాధ్యతన్నారు. తెలుగువారి పెద్ద పండగలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఇందులో తహసీల్దారు మధుసూదనరావు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, ఎంపీపీ జెసింత, ఎస్ఐ చంటిబాబు, చదలవాడ శేషగిరిరావు, బలే కృష్ణంరాజు పాల్గొన్నారు.

ధర్నా విజయవంతానికి పిలుపు



మాట్లాడుతున్న హరికృష్ణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పింఛను సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న పాత తాలుకా కేంద్రాల్లో చేపట్టిన ధర్నాకు పెద్దఎత్తున తరలిరావాలని ఏపీటీఎఫ్ మండలాధ్యక్షుడు ఎ.హరికృష్ణ కోరారు. ముదినేపల్లిలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన పింఛను విధానం రద్దు కోరకు రాష్ట్ర పింఛను సమితి పిలుపు మేరకు ఈ నెల 9న పాతతాలుకా కేంద్రాల్లో అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. గత మూడేళ్లుగా ఉపాధ్యాయులు సీపీఎస్ రద్దు కోసం పోరాటం చేశారన్నారు. ప్రస్తుతం అన్ని సంఘాలు కలిసి ఉమ్మడిగా చేపట్టిన కార్యక్రమాల్లో సీపీఎస్ రద్దు అయ్యే వరకు కొనసాగించాలని కోరారు. ఏపీటీఎఫ్ నాయకులు బేతాళ రాజేంద్రప్రసాద్, బి.జాన్సన్‌బాబు, ఆర్.శ్రీహరి, ఆర్.శ్రీనివాసరావు, సీహెచ్.చక్రధర్, వీఎస్.ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు

కోడూరు, న్యూస్‌టుడే: రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. కోడూరులోని కేడీసీసీ బ్యాంకు శాఖను రూ.10లక్షలతో ఆధునికీకరించిన భవనాన్ని, ఏటీఎంను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ సహకార బ్యాంకుల ద్వారా రైతుల శ్రేయస్సుకు రాయితీ ఎరువులు, ఎల్టీ రుణాలను అందిస్తూ రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుస్తున్నామన్నారు. ఏటీఎం కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, ఎంపీపీ మాచర్ల భీమయ్య, జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు, కోడూరు సర్పంచి దాసరి విమల, గోగినేని సోమశేఖరరావు, కేడీసీసీ బ్యాంకు మేనేజరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 01:30, సా.06:30, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ.09:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ ఛీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC (TTD): **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

Zee తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

Star Maa: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

Gemini: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO: ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, సాయంత్రం: 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, రాత్రి: 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్పూక్స్: ది గ్రేటర్ గుడ్.

Star Movies: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

Sony PIX: ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

పెడన

పాఠశాలలో మొక్కలు నాటిన భాజపా శ్రేణులు

పెదతుమ్మిడి (బంటుమిల్లి): స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో భాజపా నాయకులు మొక్కలు నాటారు. పెడన నియోజకవర్గ భాజపా కన్వీనర్ వాకా వాసుదేవరావు, జిల్లా నాయకులు పుప్పాల రామాంజనేయులు, ఇల్లూరి నాగబాబు, మురాల వెంటేశ్వరరావు, బండిరెడ్డి ఆంజనేయులు, సహాయత ట్రస్టు ప్రతినిధి వెలివెల చినబాబు, ప్రదానోపాధ్యాయుడు వరుణకుమార్, పాఠశాల కమిటీ ఛైర్మన్ శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత ఆధ్వర్యంలో గ్యార్మీషరీఫ్ వేడుకలు

పెడన: స్థానిక గూడూరు రోడ్డులోని బైలెం సాహెబ్ మహల్లాలో ఎంహెచ్‌ఎస్ఎఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గ్యార్మీషరీఫ్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆధ్యాత్మిక సభలో స్థానిక జామియా మసీదు ఇమాం మహఫూజ్ గార్మీ పర్వదిన విశిష్టతలను తెలియజేశారు. ముస్లిం యువత స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అన్నసమారాధనలో ముస్లింలతోపాటు ఇతర మతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

- మంత్రులు యనమల, దేవినేని

ఇంతేరు, చినపాండ్రాక (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: అధికార యంత్రాంగాన్ని మొత్తం ప్రజల వద్దకే పంపి ప్రజాసమస్యలు పరిష్కరించే వేదికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. చినపాండ్రాక పంచాయతీలోని జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద సర్పంచి షేక్ ఇస్సార్ అహ్మద్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. యనమల మాట్లాడుతూ అన్ని సమస్యలు ఒకేసారి తీరవని, విడతలవారీగా మొత్తం సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారికి కోట్ల రూపాయల నిధులతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తెదేపా ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ గ్రామాల్లో ఆక్రమణలు తొలగించి, ఇంటి స్థలాలు లేని వారికి అందించడానికి తెదేపా కృషి చేస్తోందన్నారు. ఇల్లు లేని అర్హులందరికీ పట్టాలు ఇస్తామన్నారు. ఒంగోలు నుంచి దిగమర్రు వరకు 216 జాతీయ రహదారి విస్తరణ పనులకు రూ. 2500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నంలో పోర్టు అభివృద్ధితో తీరప్రాంత కష్టాలు తీరబోతున్నాయన్నారు.

అనంతరం వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో రూ. 35 లక్షల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ముందు చూపుతో చేపట్టిన పట్టిసీమ ప్రాజెక్టును పూర్తిచేసి కృష్ణా డెల్టాలో పంటలు పండించడంలో కీలకపాత్ర దేవినేనిదేనన్నారు. లబ్ధిదార్లకు ఆటోలు, ట్రాక్టర్లు పంపిణీ చేశారు. గర్భిణీలకు సీమంతాలు చేశారు. మురళీ కోలాటం ఆకట్టుకొంది. సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు అలరించాయి. గ్రామస్థుల నుంచి 90 అర్జీలు అందాయని మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తెలిపారు. సీపీఎస్ విధానం రద్దు కోరుతూ ఉపాధ్యాయులు మండల ప్రత్యేక అధికారికి అర్జీ అందజేశారు. ఉదయం ఇంతేరు పంచాయతీలోని రక్షిత తుఫాను కేంద్రం వద్ద జన్మభూమి గ్రామసభలో ప్రజల నుంచి 5 అర్జీలు అందాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, కాగిత కృష్ణప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ గుడిశేవ మహాలక్ష్మి, ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసీరావు, వైస్ఎంపీపీ తమ్ము మురళీకృష్ణ, ఎంఈవో ఎస్వీ. ఎస్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పడవల రామకృష్ణ, బొమ్మిడి ఆదిలక్ష్మి, సీఐ బి. బి. రవికుమార్, ఎస్సై ఎం. తులసీరామకృష్ణ, తహసీల్దారు విజయ్‌భరత్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో సుభాషిణి, ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



చినపాండ్రాక సభలో మాట్లాడుతున్న మంత్రి యనమల. చిత్రంలో మంత్రి దేవినేని ఉమా తదితరులు

అంత్యోదయ మిషన్‌లో ఏపీకి అగ్రస్థానం

పెడన, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ అంత్యోదయ మిషన్ ఇటీవల ఎంపిక చేసిన ఆదర్శ పంచాయతీల్లో ఏపీ 33వ స్థానంతో అగ్రస్థానంలో ఉందని ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎన్. హరినాధబాబు అన్నారు. పెడన మండలం చోడవరం, నేలకొండపల్లి, పెనుమల్లి పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచులు గజ్జల రాజీవ్‌కుమార్, వూచా అంకకుమారి, గరికపాటి వీరవెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తూ మండలంలో రూ. 7.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. ఉప్పలకలవగుంట సామూహిక నీటి పథకాన్ని రూ. 5 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తున్నామని చెప్పారు. ప్రత్యేకాధికారి ఎ. రఘునంద, తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ, పంచాయతీరాజ్ ఏఈ బచ్చుల వెంకట ప్రసాద్, ఏవో జోగేంద్రప్రసాద్, ఎక్సైజ్ ఎస్సై లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ పంచాయతీ పురస్కారం పొందిన పెనుమల్లి సర్పంచి గరికపాటి వీరవెంకట్రావును అధికారులు ఘనంగా సత్కరించారు.



పెడనలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఛైర్మన్, కమిషనరు

పట్టణంలో... పెడన పురపాలికలోని 12, 13, 14వ వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో ప్రజలు పలు సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరాలకు స్పందన లభించింది. పట్టణంలో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్ విజ్ఞప్తి చేశారు. కమిషనర్ టి. నాగేశ్వరరావు, తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కౌన్సిలర్లు పిచ్చుక శ్యామల సునీత, వాసా కల్యాణి, బెజవాడ నాగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవీ సుబ్బారావు, మున్సిపల్ ఆర్ఐ చినవెంకటేశ్వరరావు, చేనేత, జౌళిశాఖ అధికారి చింతయ్య పాల్గొన్నారు.

పెందుర్రులో చెరువు నీటి సమస్య

పెందుర్రు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీవాడ చెరువులో నీరు ఉండక ఇబ్బంది పడుతున్నామని గ్రామంలో నిర్వహించిన జన్మభూమి సభలో పలువురు అధికారులను నిలదీశారు. ఈ సంద్భంగా కొద్దిసేపు వాగ్వావాదం చోటుచేసుకుంది. కొందరు రైతులు చెరువు నీటిని పంట సాగుకు వినియేగించడంవల్ల సమస్య వస్తోందని పలువురు పేర్కొన్నారు. కాలువల ద్వారా సాగునీరు అందకపోవటం వల్ల చెరువు నీటిని వినియోగించుకుంటున్నామని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది చెరువును తవ్వుతామని, నీటి సమస్య పరిష్కారమవుతుందని సర్పంచి ప్రత్తి శ్రీనివాసరావు అన్నారు. గ్రామంలో ఇంటి పన్నులు, కుళయి పన్నుల బకాయిలు చెల్లించి ఉంటే గ్రామంలో మరింత అభవృద్ధి జరిగి ఉండేదని సర్పంచి అన్నారు. శిస్తు బకాయిలను వెంటనే చెల్లించాలని, వాటిని రాబట్టేందుకు అవసరమైతే జప్తు చేస్తామని తహసీల్దారు శేఖర్ హెచ్చరించారు. ప్రత్యేక అధికారిణి నాగమణి, ఎంపీటీసీ సభ్యుడు బండారు నాగచంద్ర తదితరులు పాల్గొన్నారు. కంచడం జన్మభూమి సభలో సర్పంచి గంధం సత్యనారాయణ పాల్గొన్నారు. ఎంపీడీవో కళావతి కార్యక్రమాన్ని నిర్వహించారు.



పెందుర్రు గ్రామ సభలో చెరువు నీటి సమస్యపై ప్రశ్నిస్తున్న ప్రజలు

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ముక్కొల్లు (గూడూరు), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు అన్నారు. ముక్కొల్లు, గురిజేపల్లి, జక్కంచర్ల గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ముక్కొల్లులో రూ. 9 కోట్లతో సామూహిక రక్షిత నీటి పథకం నిర్మించి మండలంలోని 18 గ్రామాలకు శుద్ధజలం అందిస్తున్నామన్నారు. ఎంపీడీవో పి. పద్మ అధ్యక్షతన జరిగిన సభల్లో జడ్పీటీసీ మాజీ సభ్యుడు అంబటి కాంతారావు, ఆయా గ్రామాల సర్పంచులు సమ్మెట ఈశ్వరరావు, దోనేపూడి రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యులు సమ్మెట లక్ష్మీతులసి, మరియదాసు, మండల ప్రత్యేక అధికారి పీఎస్సార్ ప్రసాదు పాల్గొన్నారు.

అవగాహన కల్పించేలా.. ఆరోగ్యం పెంపొందించేలా

న్యూస్‌టుడే, గూడూరు: నియోజకవర్గంలోని ప్రతి మండలంలో రోజుకు మూడు గ్రామాల చొప్పున జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శిబిరాలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు శనివారం ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన అవగాహన కల్పించే విధంగా ఉంది. పలు రకాల పండ్లు, చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలు ప్రదర్శనలో ఉంచారు. ఉచిత ఆరోగ్య శిబిరంలో వైద్యులతోపాటు పలువురు సిబ్బంది పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామసభల్లో ఉచిత వైద్య శిబిరాలతోపాటు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న పథకాల గురించి వివరిస్తున్నారు. పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి రైతులకు మందులు అందజేస్తున్నారు. సునందిని, క్షీరసాగరం, పశుగ్రాస క్షేత్రాలు తదితర పథకాల గురించి వివరిస్తున్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అందించే పథకాల వివరాల ప్రదర్శన, గర్భిణులకు సామూహిక సీమంతాలు తదితర కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల అధికారులే ప్రజలవద్దకు వస్తున్నందున అందరూ వినియోగించుకోవాలని వారు కోరుతున్నారు.



అంగన్‌వాడీ కార్యకర్తల పౌష్టికాహార ప్రదర్శన

గోగిలేరు వంతెన నిర్మాణానికి పరిశీలన

ఒర్లగొందితిప్ప (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: నిడమర్రు పంచాయతీ ఒర్లగొందితిప్పలోని గోగిలేరు వంతెనను శనివారం ఆర్డీవో జె. ఉదయభాస్కరరావు పరిశీలించారు. గతంలో 'గాడి తప్పితే గోగిలేరే?' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన తరువాత నవంబరులో నిర్వహించిన ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు రూ. 78 లక్షలతో వంతెన నిర్మించడానికి శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వంతెన నిర్మాణానికి సంబంధించిన పలుఅంశాలను ఆర్డీవో పరిశీలించారు. డ్రైనేజీ అధికారులు, తహసీల్దారు విజయభరత్‌రెడ్డి, సర్పంచి బస్వాని బంగార్రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో ఒత్తిడి లేని విద్య

పెడన, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు పరిపూర్ణత సాధిస్తారని మచిలీపట్నం బెల్ కంపెనీ అదనపు జనరల్ మేనేజర్ రవిప్రసాద్ అన్నారు. శనివారం పెడనలోని శ్రీబొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం సిలబస్‌తోపాటు సామాజిక రంగాల్లో కూడా అవగాహన కల్పించి జీవిత విలువను తెలియజేస్తారని చెప్పారు. గత ఇంటర్ ప్రథమ ఫలితాల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, లెక్కలు సబ్జెక్టుల్లో నూరు శాతం మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కళాశాల స్థలదాత వంశీకుడు బొడ్డు సుబ్బారాయుడు, ప్రిన్సిపల్ గుడిశేవ దుర్గారమేష్, అభివృద్ధి కమిటీ కార్యదర్శి మట్టా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ చూపిన విద్యార్థినిని సత్కరిస్తు న్న దృశ్యం

నేలకొండపల్లిలో అగ్నిప్రమాదం

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం నేలకొండపల్లిలో శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒక తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతికాగా బాధిత యజమాని సమ్మెట మధుసూదనరావు కుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రయులైంది. విద్యుత్తు అల్పవలయం కారణంగా మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు. అదే సమయంలో ఈ ఇంటి పక్కనే జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతోంది. గ్రామసభలో ఉన్న అధికారులు హుటాహుటిన వెళ్లి ప్రమాదం మరింత పెరగకుండా చర్యలు చేపట్టారు. మచిలీపట్నం నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

పెడన

పేకాట శిబిరంపై దాడి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక బస్‌స్టాండ్ వద్ద గల ఇంట్లో పేకాట శిబిరంపై బంటుమిల్లి పోలీసులు దాడి చేశారు. గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ దాడిలో సుజ్ఞానం మహేష్, కొప్పత్తి కృష్ణ, దేవిరెడ్డి నారాయణరావు, పర్ణం హనుమంతరావుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రూ. 23,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు



లక్ష్మీపురంలో ముగ్గులు వేస్తున్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు



ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మహిళా ప్రతినిధులు

లక్ష్మీపురం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: లక్ష్మీపురం జడ్పీఉన్నత పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయని విజయకుమారి, ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక విజయ్‌గణేష్ ఆలయం వద్ద శనివారం సాయంత్రం మోటారు కార్మికులు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగోలి పోటీల్లో కాగిత భవాని, ఏక రంగు పోటీల్లో కొప్పత్తి విశాల ప్రథమ బహుమతులు సాధించారు. మోటారు కార్మికుల సంఘ ప్రతినిధులు సీహెచ్. గంగానాగేశ్వరరావు, ఎం. వెంకటేశ్వరరావు, పి. శ్రీను, ఎస్. నాగరాజు, ఊర నాగమణి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.

రంగోలి పోటీలు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక కొమ్మారెడ్డి పాఠశాలలో రంగోలి పోటీలు నిర్వహించారు. 56 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థినులు గుబ్బల యువశ్రీదుర్గ, టి. జయశ్రీ, కొల్లాటి రేణుకాభవాని బహుమతులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ కిషోర్ తెలిపారు. ఉపాధ్యాయులు ఎస్. నాగరూప, పి. వీరకుమారి, ఇ. అన్నపూర్ణ పోటీలు నిర్వహించారు.



కొమ్మారెడ్డి పాఠశాల్లో రంగోలి పోటీల్లో విద్యార్థులు

చట్టాలపై అవగాహన అవసరం



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హర్ష కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

అర్తమూరు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: చట్టాలపై అవగాహన పెంచుకుంటే అనేక సమస్యలు పరిష్కారమవుతాయని మచిలీపట్నం హర్ష కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పేర్కొన్నారు. శనివారం వీరు అర్తమూరులో ఇంటింటికీ తిరిగి పలు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. న్యాయవాది బొల్లా రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఉలిసి వీర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భూపతి రమేష్, అధ్యాపకుడు వంకా నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న సర్పంచి, ఉపాధ్యాయులు, విద్యార్థులు



చెంబు ఊరేగింపులో ఛైర్మన్ ఆనందప్రసాద్, కమిషనర్ నాగేశ్వరరావు తదితరులు

పరిశుభ్రతతోనే ఆరోగ్య భద్రత

చిట్టిగూడూరు (గూడూరు), న్యూస్‌టుడే: పరిశుభ్రతతోనే ఆరోగ్యభద్రత సాధ్యమని పార్లమెంటు మాజీ సభ్యుడు కేపీ రెడ్డియ్య అన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగించాలని కోరుతూ శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్పంచి వీర్ల కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఇల్లు, ప్రతి వీధి పరిశుభ్రతతో ఉన్నప్పుడే గ్రామాల్లోని వార్డులు, తద్వారా ఆకర్షణీయ గ్రామాలు రూపుదిద్దుకుంటాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్, నిర్మాణ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వక్తలు శ్రీనివాస్, శంకర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ తరువాత ఉన్న విద్యావకాశాల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సాల్మన్‌రాజు, అధ్యాపకులు సుదాకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెడన, న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శనివారం పురపాలికలో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. స్థానిక బ్రహ్మపురం వీరభద్రస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన ఈయాత్ర బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సాగింది. అనంతరం అక్కడే చెంబును పూడ్చివేశారు. మున్సిపల్ ఛైర్మన్ ఆనందప్రసాద్ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనను ఇప్పటికే పెడనలో నిషేధించామన్నారు. అయితే జూనియర్ కళాశాల ప్రాంతంలో బహిరంగ విసర్జనకు వెళ్తుండటం విచారకరమని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న లక్ష్యంతోనే చెంబుకు శవయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ టి. నాగేశ్వరరావు, కౌన్సిలర్లు యర్రా నాగరాజు, బూసం దుర్గాంబ, ఉమ్మిటి అక్కనాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ముఖ్య అతిథులు



చెంబును సమాధి చేస్తున్న కార్మికులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లిలో శనివారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా బహిర్భూమికి ఉపయోగించే చెంబును సమాధి చేశారు. పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో చెంబుతో ఊరేగింపు నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో నిర్వహించినం కార్యక్రమంలో ఎంఈవో ప్రసాద్, బంటుమిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ రామచంద్రరావు, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం పెంపొందించుకోవాలి

పోలవరం (గూడూరు): విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని మచిలీపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. పట్టణంలోని లేడియాంప్తిల్ కళాశాల జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో గ్రామంతోపాటు ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో చేపట్టిన సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం ఉచిత హోమియో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో డా. ముంతా దేవేంద్రకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ అధికారి లంకిశెట్టి హరనాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

ముంజులూరు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం రాత్రి ముంజులూరు వద్ద బంటుమిల్లి ఎస్ఐ దుర్గామహేశ్వరరావు అడ్డుకున్నారు. వాటిని తహసీల్దారు శేఖర్‌కు అప్పగించారు. ఉన్నాతాధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని శేఖర్ తెలిపారు.

పరిమితికి మించి ప్రయాణికులుంటే కేసులు

పెడన, న్యూస్‌టుడే: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు ఉంటే కేసులు నమోదు చేస్తామని ఎస్సై బి. అభిమన్యు హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూలు పిల్లలతో వెళుతున్న ఆటోల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉండే ఆటోను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ దిశగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు కూడా నోటీసులు జారీ చేశామని చెప్పారు. పెడన ప్రాంతంలో ఆటో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని పూర్తిగా నియంత్రించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్సై-2 కేవీ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఉదారత

పెడన, న్యూస్‌టుడే: నేలకొంపడల్లిలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రజాప్రతినిధులు, అధికారులు రూ. 16 వేల ఆర్థికసాయం అందజేశారు. జన్మభూమి గ్రామసభ పక్కనే ఈ ప్రమాదం జరగటంతో తక్షణం స్పందించిన పెడన మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుడిశేవ రామారావు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శలపాటి ప్రసాద్‌తోపాటు నేలకొండపల్లి సర్పంచి వూచా అంకకుమారి, మండలస్థాయి అధికారులు వెంటనే అక్కడికక్కడే తమలో తాము వసూలు చేసిన మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అధికారుల ఉదారతను గ్రామస్థులు ప్రశంసించారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న అధికారులు

సినిమాలు

తిరువూరు: న్యూప్యాలెస్ - ఇది మా ప్రేమకథ
శ్రీవెంకట్రామా- ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీవెంకటేశ్వర- హలో **శ్రీకృష్ణ**- అమెజాన్ అడ్వెంచర్

విస్సన్నపేట:
వెంకటేశ్వర : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీనివాస : ఒక్కక్షణం

తిరువూరు

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్‌తేదీ	డెలివరీ తేదీ	వెయిటింగ్
రఘు ఇండేన్ (తిరువూరు) గ్యాస్ ఏజెన్సీ, 08673 252208	06	08	463
వాసవి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (విస్సన్నపేట) ఫోన్ నెం.: 08673 272977	06	10	42

అభివృద్ధి పథకాలు అందరికీ అందాలి



నరసాపురంలో చంద్రన్న కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి, అధికారులు, చిత్రంలో సుధారాణి

నరసాపురం(విస్సన్నపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందించేలా అధికారులు చొరవ తీసుకోవాలని శాసనసభ్యుడు కె.రక్షణనిధి కోరారు. నరసాపురంలో శనివారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తాజా జన్మభూమిలో ప్రజల సమస్యలను తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించే అధికారం అధికారులకు ఇచ్చిందన్నారు. అధికారులు చొరవ తీసుకుని, అర్హులైన వారందరికీ న్యాయం చేయాలన్నారు. ఈ జన్మభూమిలో దరఖాస్తు చేసినవారు మరో జన్మభూమిలో తన సమస్య పరిష్కారం కాలేదనే ఆవేదన వ్యక్తం చేయకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సభల నిర్వహణలో రాష్ట్రంలోనే విస్సన్నపేట మండలం ముందుండటంపై అధికారుల బృందానికి అభినందనలు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన సభలో గ్రామసర్పంచి గొడవర్తి బేబి, ఎంపీటీసీ సభ్యుడు కాట్రాతి సర్వేశ్వరరావు, తహసీల్దారు డి.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో జి.రాణి, ఎమ్మీవో ఎ.వెంకటరత్నం, గ్రామీణాభివృద్ధి అధికారి ఎన్.శంకర్రావు, తెదేపా మండల అధ్యక్షుడు నెక్కళపు శ్రీనివాసరావు, జిల్లా తెదేపా నేతలు రాయల సుబ్బారావు, నాదెళ్ల నాగమణి పాల్గొన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థినుల జడకోలాటం ఆకట్టుకుంది. అనంతరం పేదలకు సంక్షేమ పథకాల ఫలాలను అందజేశారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు చేరుస్తాం...

ప్రతి ఇంటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేర్చే దిశగా ప్రభుత్వం పలు ప్రణాళికలు చేపడుతోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి అన్నారు. గ్రామసభలో ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి, పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మార్చేందుకు ముఖ్యమంత్రి పలు చర్యలు చేపడుతున్నారన్నారు.

నరసాపురం(విస్సన్నపేట): అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా భావించిన గ్రామసభ ఆరంభం నుంచి ఉత్కంఠపూరితంగా సాగింది. ప్రొటోకాల్ అమలు కాకుంటే జన్మభూమిని అడ్డుకుంటామని ఒకవైపు వైకాపా తెలుపగా, వారిని అడ్డుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మరోవైపు తెదేపా నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో గ్రామసభను అధికారులు ప్రారంభించారు. ప్రజలతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన తెదేపా, వైకాపా నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. తిరువూరు సీఐ ఎన్‌వీవీ.సత్యనారాయణ, ఎస్సై తులసీధర్‌లు విస్సన్నపేటతో పాటు ఇతర ప్రాంతాల నుంచి అదనపు సిబ్బందిని తీసుకొచ్చి, బందోబస్తు ఏర్పాట్లు చేశారు. కొద్దిసేపటికి శాసనసభ్యుడు రక్షణనిధి, మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులతో సమావేశానికి హాజరు కాగా, వారితోపాటు మరికొందరు వైకాపా నేతలు చేరుకున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్యే, మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు వేదికపైకి ఆహ్వానించారు. ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం ముందుగా గ్రామసర్పంచి, ఎంపీటీసీ సభ్యుడు, మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యేకి ప్రసంగించే అవకాశం కల్పించారు. మధ్యలో వివిధ శాఖల అధికారులు గ్రామంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించేలా సభను కొనసాగించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సాగుతుండగా, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి సమావేశానికి హాజరయ్యారు. సాంస్కృతిక ప్రదర్శనల తర్వాత సంక్షేమ పథకాలు పంపిణీ చేసిన ప్రత్యేకాధికారి అనంతరం సభకు భోజన విరామం ప్రకటించారు. తనకు ప్రసంగించే అవకాశం ఇవ్వాలని సుధారాణి కోరగా విరామానంతరం అవకాశం కల్పిస్తామని సున్నితంగా చెప్పి, సభను తాత్కాలికంగా నిలిపివేశారు. సభా ప్రాంగణంలోనే తెదేపా, వైకాపాకు చెందిన నేతలు వేర్వేరుగా భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. సభకు హాజరైన ప్రజలు, ప్రభుత్వ సిబ్బంది కొందరు ఒకవైపు, మరికొందరు మరోవైపు వెళ్లి భోజనాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే తిరువూరు వెళ్లిపోగా, వైకాపా నేతలు సభాస్థలికి రాలేదు. విరామానంతరం సభను ప్రారంభించిన అధికారులు మిగిలిన శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ ఇస్తూ సుధారాణికి ప్రసంగించే అవకాశం కల్పించారు. ఇటు ఎమ్మెల్యే, ఇతర వైకాపా నేతల ప్రసంగాల సమయంలో తెదేపా నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించగా, తెదేపా నేతల ప్రసంగాల సమయంలో వైకాపా నాయకులు సభకు దూరంగా ఉండటంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడలేదు. దీంతో ఇరువర్గాలూ సంతృప్తిని వ్యక్తం చేస్తూ సభ నుంచి వెళ్లటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



తిరువూరు 9వ వార్డు సభలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి



రేపూడిలో రైతురథం ప్రారంభిస్తున్న నేతలు, అధికారులు

రేపూడి,(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడపడమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారని ఎంపీపీ వాసం మునియ్య అన్నారు. మండలంలోని రేపూడిలో శనివారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి కటారి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు ఆర్.గోపరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, గడ్డి కృష్ణారెడ్డి, నాయకులు జి.రాంప్రసాద్‌రెడ్డి, కె.ఆనంద్‌స్వరూప్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బి.కిట్టు, మండల ప్రత్యేకాధికారి కిషన్‌సింగ్, ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారరావు, కార్యదర్శి శివరంగారావు పాల్గొన్నారు.



గురుకుల విద్యార్థినుల జడ కోలాటం

కుమ్మరికుంట్ల(ఎ.కొండూరు): సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి జి.చంద్రూనాయక్, ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి, వెలుగు ఏపీఎం రాంబాబు, ఎంఈవో రాజశేఖర్, డిస్కం ఏఈ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

పాతతిరువూరు(తిరువూరు) : ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. స్థానిక 10, 11 వార్డుల్లో శనివారం జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి, ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, కౌన్సిలర్లు హేమలత, బల్లిపర రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తమ పాలకవర్గం హయాంలో పట్టణంలో నిర్దిష్టమైన ప్రణాళికతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి తెలిపారు. పట్టణ పరిధిలోని 9వ వార్డులో శనివారం గ్రామసభ నిర్వహించారు. వైస్ ఛైర్మన్ ఎస్వీ నరసింహారావు, కౌన్సిలర్లు చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, యండ్రాతి మాధవి, నాళ్లా లక్ష్మి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు, నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, కమిషనర్ రఘుకుమార్ పాల్గొన్నారు.

ఎరుకోపాడు(తిరువూరు): ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో వెంకటరమణ కోరారు. ఎరుకోపాడులో శనివారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచి జనార్దనరావు, సూపరింటెండెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రంగవల్లుల పోటీలు



తిరువూరు సుగాలీ కాలనీలో ముగ్గులు వేస్తున్న మహిళలు

లక్ష్మీపురం, మునుకుళ్ల(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం, మునుకుళ్ల, వామకుంట్ల, వావిలాల, పాతతిరువూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో శనివారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. దీనిలో 6 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికలు పోటాపోటీగా వేసిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వరుసగా మొదటి మూడుస్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. స్థానిక శ్రీచైతన్య, గీతమ్స్ ఉన్నత పాఠశాల, సుగాలీ కాలనీలో విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు.

సామూహిక సీమంతాలు

చింతలపాడు, ఎరుకోపాడు(తిరువూరు) : మండలంలోని చింతలపాడు, ఎరుకోపాడులో శనివారం జరిగిన జన్మభూమి సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. గ్రామం పరిధిలోని గర్భిణులను కార్యక్రమానికి ఆహ్వానించి దాతలు సమకూర్చిన చీరసారెలను పసుపు, కుంకుమలతో అందజేశారు. అనంతరం అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కృష్ణకుమారి అంగన్‌వాడీ, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పాతతిరువూరు పాఠశాలలో..

ఏపీఎన్జీవో కాలమానిని ఆవిష్కరణ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఏపీఎన్జీవో సంఘం తనవంతు కృషి చేస్తోందని సంఘం అధ్యక్షుడు కె.రవికుమార్ అన్నారు. స్థానిక ఎన్జీవో సంఘం భవనంలో ఇతర నేతలతో కలసి శనివారం కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పింఛను విధానం రద్దుపై సంఘం అన్ని సంఘాల నేతలతో కలసి పింఛను సాధన సమితిని ఏర్పాటుచేసి, ఆందోళన ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.అక్కారావు, హరిగోపాల్, వీర్ల కిశోర్‌బాబు, శ్రీరామ్మూర్తి, స్వప్న, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎన్జీవో సంఘ నాయకులు

11న మండలస్థాయి ముగ్గుల పోటీలు

పెదకొమిర(గంపలగూడెం) : మండలంలోని పెదకొమిర శివారు తోటమూలలోని విశిష్ట జూనియర్ కళాశాల ఆవరణలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 11న మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ వై.శ్రీనివాసరావు తెలిపారు. ప్రవేశ పత్రాల ద్వారా ముగ్గులు ఎంపిక చేసి, వారిని పోటీలో పాల్గొనేందుకు అనుమతిస్తామన్నారు. తమ ప్రవేశ పత్రాలపై నమూనా ముగ్గులు వేసి 8వ తేదీలోపు పూర్తి వివరాలతో కళాశాలలో అందజేయాలని చెప్పారు.

తిరువూరు



నేడు వాసవీ క్లబ్ కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక రుక్మిణీకృష్ణ కల్యాణ మండపంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు వాసవీక్లబ్, వనితా సమైక్య, యువసేన, కపుల్స్, సీనియర్ సిటిజన్స్ క్లబ్‌ల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు కొత్తూరు వెంకటసత్యరమేశ్‌బాబు తెలిపారు.

చంద్రన్న బాటతో రహదారులకు మహర్దశ

జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ



సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ అనూరాధ

దుందిరాలపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి గతేడాది నుంచి అమలు చేసిన చంద్రన్న బాట పథకం ద్వారా గ్రామాల్లోని అంతర్గత రహదారులకు మహర్దశ పట్టిందని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. ఒకపుడు గ్రామాల్లో రోడ్లు వానొస్తే జారుడు బల్లలుగా ఉండేవని, ఇపుడు గ్రామ పంచాయతీలు చొరవ చూపి తమ వంతు భాగస్వామ్య నిధులు చెల్లించడం ద్వారా ఉపాధి హామీ పథకం నిధులతో సిమెంట్ రోడ్లు నిర్మించుకుంటున్నాయని చెప్పారు. మండలంలోని దుందిరాలపాడులో గ్రామ పంచాయతీ, ఉపాధి హామీ పథకం నుంచి విడుదలైన రూ.42.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును శనివారం ఆమె ప్రారంభించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్.స్వామిదాసు, జడ్పీటీసీ సభ్యుడు డి.వెంకటకృష్ణారావు, సర్పంచి ఎం.సునీత, ఎంపీటీసీ సభ్యులు జి.బాబూరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సీహెచ్.రాజేశ్వరరావు, ఎన్నెస్పీ పీసీ అధ్యక్షుడు వై.పుల్లయ్య చౌదరి, జేబీ కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు, మానికొండ రామకృష్ణ, తన్నీరు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా వరి నాట్లు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటి వరకు వెయ్యి ఎకరాలకుపైగా రబీ వరి నాట్లు వేశారు. ఈ ఏడాది సాగు నీటి వనరులపై రైతుల్లో సందిగ్ధత నెలకొంది. గతంలో సాగర్ జలాలపై ఆధారపడి రబీ వరి 3 వేల ఎకరాలకు పైగా సాగు చేసేవారు. ఈ సంవత్సరం సాగర్ జలాలు రబీ వరికి అందించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో బోర్లు, బావులు వనరులున్న రైతులు దాళ్వా నాట్లు వేస్తున్నారు.

సాగు నీటి వనరులు ప్రతిబంధకంగా ఉండటంతో ఈ ఏడాది రెండు వేల ఎకరాల వరకు రబీ వరి సాగు చేస్తారని అంచనా ఉంది. ఖరీఫ్ వరి నూర్పిడులు పూర్తి కావస్తుండగా పలు గ్రామాల్లో రబీకి నారుమడులు సిద్ధం చేశారు. ప్రస్తుతం బోర్ల కింద నాట్లు ప్రారంభించారు. మండల పరిధిలోని గోసవీడు, అమ్మిరెడ్డిగూడెం, కనుమూరు, అనుముల్లంక, గుళ్లపూడి, కొత్తపల్లి, వినగడప, పెనుగొలను గ్రామాల పరిధిలో బోర్ల కింద నాట్లు వేస్తున్నారు. ఇక మాగాణి భూముల్లో సాగు నీటి కొరతతో రబీ వరి సాగు చేయని రైతులు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ప్రధానంగా మొక్కజొన్న, పెసర, మినుము, నువ్వు పంటలు యాజమాన్య పద్ధతులు పాటించి సాగు చేస్తే రబీ వరి ఆదాయానికి ఏమాత్రం తగ్గకుండా నికరాదాయం పొందవచ్చని ఏవో హరీష్‌కుమార్ తెలిపారు.


రబీ వరి నాట్లు వేస్తున్న కూలీలు

నియోజకవర్గంలో నేడు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మారేమండ(విస్సన్నపేట): స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 9గంటల నుంచి జన్మభూమి మాఊరు గ్రామసభ జరుగుతుందని ఎంపీడీవో జి.రాణి తెలిపారు.

గంపలగూడెం: మండలంలోని పెనుగొలను, గాదెవారిగూడెంలో ఆదివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తారు.

✧ గంపలగూడెం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం భాజపా ఓబీసీ మోర్చా సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు క్రాంతికుమార్ తెలిపారు.

✧ ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ఆదివారం ముగ్గుల పోటీలు, మరుగుదొడ్ల వద్ద స్వీయ చిత్రాలు దిగడం, విజేతలకు బహుమతులు అందజేస్తారు.

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు 14, 15, 18వ వార్డులు, మండలంలోని ఎరుకోపాడు, చింతలపాడులో ఆదివారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరుగుతాయి.

★ తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం పురపాలిక ఆధ్వర్యంలో ఆనంద ఆదివారం నిర్వహిస్తారు.

వృద్ధులు, వికలాంగులకు అన్నదానం

తిరువూరు : లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్, అంతర్జాతీయ అధ్యక్షుడు నరేశ్‌అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా తిరువూరు క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వృద్ధులు, వికలాంగులకు అన్నదానం చేశారు. క్లబ్ సభ్యుడు సంకా రాజారావు వితరణతో సెయింట్ ఆన్స్ పాఠశాల ఆవరణలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గంగిరెడ్డి రాధాకృష్ణ, సంకురాత్రి జనార్దనరావు, రాజేశ్‌ఖన్నా, రాజారావు, రాంబాబు, హుస్సేన్, కంచర్ల ముత్యప్రసాద్, రామసీత, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తయారీ, విక్రయ కేంద్రాలపై దాడులు

తిరువూరు, న్యూస్‌టుడే: ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు శనివారం గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లో నాటుసారా తయారీ, విక్రయ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎ.కొండూరు మండలం రేపూడితండా, గొల్లమందల తండాల్లో దాడులు చేయగా భూక్యా లాలూ, భూక్యా సోని నాటుసారా విక్రయిస్తూ దొరికారు. వీరి నుంచి బెల్లం 195 కిలోలు, పటిక రెండు కిలోలు, 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. గంపలగూడెం మండలం రాజులపాలెంలో తయారీ కేంద్రంపై దాడులు చేసి రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షణలో 1700 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశారు. మామిడితోట యజమాని ఎర్రం రాజు, తయారీదారుడు కృష్ణయ్యపై కేసు నమోదు చేశారు. నలుగుర్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చుతున్నట్లు సీఐ బి.నాగహనుమాన్ తెలిపారు. వీరి రేషన్ కార్డు ద్వారా నిత్యావసరాలు, ఇంటి విద్యుత్తు సరఫరా నిలిపివేయాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దాడుల్లో సీఐ శ్రీనివాసబాబు, ఎస్సై నర్సింగరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఆటల పోటీలు

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల 10వ వార్షికోత్సవం సందర్భంగా కళాశాల క్రీడా మైదానంలోమూడు రోజులుగా జరుగుతున్న అంతర డిగ్రీ కళాశాలల స్థాయి ఆటల పోటీలు శనివారంతో ముగిశాయి. చివరిరోజు విజయం సాధించటమే లక్ష్యంగా బాలికలు హోరాహోరీగా తలపడ్డారు. ఫైనల్స్‌కు చేరుకున్న జట్లు ప్రథమ స్థానం కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమించాయి. ముఖ్యంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తుదిపోరును తిలకించేందుకు తోటి విద్యార్థినులతో పాటు ప్రజలు ఆసక్తి చూపించారు. బాలబాలికలకు వేర్వేరుగా జరిగిన కబడ్డీ పోటీలను వీక్షించేందుకు వచ్చిన విద్యార్థులు బ్రహ్మరథం పట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన మ్యాచ్‌లను తిలకిస్తూ గడిపారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, షటిల్ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు విజయదరహాసంతో అభివాదం చేస్తూ మైదానంలో పరుగులు తీశారు.

విజేతల వివరాలు ఇవే: బాలుర విభాగంలో క్రికెట్‌లో ప్రతిభ కళాశాల జట్టు (తిరువూరు), ఎస్వీఆర్ (మైలవరం), వాలీబాల్‌లో శారద కళాశాల (నూజివీడు), వికాస్ (నూజివీడు), షటిల్‌లో శ్రీశ్రీ (విస్సన్నపేట), సిద్ధార్థ (విస్సన్నపేట), కబడ్డీలో శారద (నూజివీడు), ప్రభుత్వ కళాశాల (తిరువూరు), ఖోఖోలో ప్రతిభ (తిరువూరు), అక్షర డిగ్రీ కళాశాల (తిరువూరు), బాలికల విభాగంలో ఖోఖోలో శ్రీశ్రీ (విస్సన్నపేట), అక్షర (తిరువూరు), షటిల్‌లో అక్షర (తిరువూరు), ప్రతిభ (తిరువూరు), కబడ్డీలో అక్షర (తిరువూరు), ప్రతిభ (తిరువూరు) వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.


ఖోఖో ఆడుతున్న బాలురు


కబడ్డీలో తలపడుతున్న విద్యార్థినులు

తిరువూరు, న్యూస్‌టుడే: విద్యాసంస్థలు ర్యాంకుల సాధననే పరమావధిగా తీసుకోకుండా క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇస్తూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి సూచించారు. స్థానిక శ్రీవాహినీ కళాశాల పదో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అంతర డిగ్రీ కళాశాలల ఆటల పోటీలు ముగింపు సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, మల్లేల సర్పంచి కలకొండ రవికుమార్, కళాశాల ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

గ్రామాల్లో చెంబులకు శవయాత్రలు


పెదకొమిరలో..

పెదకొమిర(గంపలగూడెం): మండలంలోని పెదకొమిరలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం విద్యార్థులు చెంబులకు శవయాత్ర నిర్వహించారు. చెంబు చచ్చింది-ఆత్మగౌరవం బతికింది అంటూ నినాదాలు చేశారు. ఆత్మగౌరవ దీక్ష చేతి బ్యాండ్లు ధరించి, పాడెపై అలంకరించిన ఇత్తడి చెంబులు ఉంచి ఊరేగించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కె.రత్నమేరీ ప్రతిష్ఠ, పంచాయతీ కార్యదర్శి వి.రవికుమార్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బి.మోహన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గంపలగూడెంలో ఈవోపీఆర్డీ సీహెచ్.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి చందా ప్రసాద్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. మేడూరు, సొబ్బాల, గుళ్లపూడి, కొణిజెర్ల తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమాలు నిర్వహించారు.

ఆత్మగౌరవాన్ని బతికిద్దాం

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట పంచాయతీ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం చెంబుకు అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచి పల్లిపాం లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలంతా తమ నివాసాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని, వినియోగించుకోవాలని కోరారు. ఈవిషయమై గ్రామస్థుల్లో అవగాహన కల్పించే దిశగా ఈ యాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం.సరోజిని, సిబ్బంది పాల్గొన్నారు.

ఎ.కొండూరు: చెంబు పట్టుకొని ఆరు బయటకు వెళ్లే సంస్కృతికి స్వస్తి పలుకుదాం...ఆత్మగౌరవాన్ని బతికిదాం... అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం మండల కేంద్రమైన ఎ.కొండూరులో మరుగుదొడ్డి వినియోగంపై అవగాహన కల్పించి, చెంబుకు శవయాత్ర నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది చెంబును పూలతో అలంకరించి, నెత్తిమీద పెట్టుకొని గ్రామంలో ప్రదర్శన చేసి ఊరు చివరకు తీసుకెళ్లి పూడ్చారు. అనంతరం చెంబు చచ్చింది...ఆత్మగౌరవం బతికింది అంటూ నినాదాలు చేసుకుంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి వి.డేవిడ్‌రాజు, కార్యదర్శి సుభాష్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.


విస్సన్నపేటలో శవయాత్ర నిర్వహిస్తున్న పంచాయతీ అధికారులు, సిబ్బంది


ఎ.కొండూరులో..